బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
ఎన్నోదానికి కథలు. సీరియల్సు విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే బాలరంజని తప్పక చదవండి.

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 91 ఉదయం * — హైదరాబాదు సోమవారం 2-7-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు

ఇంజనీరుకావాలనుకుంటు... కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వంవే గుర్తిం... లిజింగ్ లిమిటెడ్ సివిల్, మెకానికల్ మరియు ఎలెక్ట్రానిక్స్ 5107కోర్సు సీటు కావలసిన వారు ఈ క్రింది అడ్రసు వా... పేట, హైదరాబాద్ కనీస విద్యార్హత 10వ తరగతి పాసై పుం... లిమిటెడ్ సభ్యులకు పరీక్ష వ్రాయుననరము లేదు.
వివరములకు: జి.కె. రాజు, బి.ఎస్.సి. నోటీసు
ప్రెసిడెంట్, రవీంద్ర ఐ.టి.ఐ., ... 5(ఎదు) సంవత్సర పైడివర్రు, వ.గో.జిల్లా ఫోన్సు: 2671 ... శ్రీ ఎం.రామ... వారికి చెల్లించవట్టి ... ఏపిల 1956 చట్టం ... ప్రకారం మరియు ... కారం కంపెనీవారు ... వారిని కంపె... వది ... సభ్యులకు ఇందు...

శ్రీనగర్‌లో దహనకాండ

శ్రీనగర్, జూలై 1: నేషనల్ ... కాన్వరెన్సు కార్యకర్తను ఉరి సమీపంలో తీవ్రవాదులు కాల్చి చంపారు. ఇక్కడ కార్వాలీ మొహల్లాలో 15 ఇళ్లను తగులబెట్టారు. 25 అగ్ని మాపకయంత్రాలు 2 గంటలు పోరాడి మంటలనార్పాయి.

ఇదిలాలా వుండగా భద్రతాదళాలు బదుగురు తీవ్రవాదులను అరెస్టుచేశాయి. 7 గంటలసేపు కర్ఫ్యూ నడిపించారు.

పూంచ్ జిల్లా మెహార్ ప్రాంతంలో సంభవించిన రెండు మందుపాతర పేలుళ్లలో ఒకరు చనిపోగా, యిద్దరు సైనికులు గాయపడ్డారు.

ఇన్సాట్-1డి కి రంగం సిద్ధం

బెంగుళూరు, జూలై 1: భారత ఉపగ్రహం "ఇన్సాట్-1డి" తన విధులను నిర్వహించడానికి సనిచేయడానికి రంగం సిద్ధం చేయబడింది.

కర్ణాటకలోని హాసన్ వద్దవున్న మాస్టర్ కంట్రోల్ సెటిలైట్ కేంద్రంలో అంతరిక్ష శాస్త్రజ్ఞులు ఉపగ్రహంలోని వివిధ పరికరాలను పరీక్షించడంలో నిమగ్నమై వున్నారు. ఈ పరీక్షలు విజయవంతంగా పూర్తిగానే "ఇన్సాట్-1డి" పనిచేయడానికి సిద్ధంగా వుందని ప్రకటిస్తారు. అన్నీ సజావుగా జరిగిపోతే ఒక వారం రోజుల్లో ఉపగ్రహం వాణిజ్యపరంగా వినియోగానికి సిద్ధంగా వుంటుందని అంతరిక్షశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పనిచేయడం ప్రారంభించగానే ఇన్సాట్-1డి నిర్వహిస్తున్న పనులను ఇన్సాట్-1డి కొనసాగిస్తుంది. ఇన్సాట్-1డి పనిచేయడంతో విదేశీద్రవ్యం ఎంతో ఆదా అవుతుంది. ఇప్పుడు 'అరబ్‌శాట్' సేవలను ... ఉపయోగించుకుంటున్నాము. ... ఇన్సాట్-1డి 4000 ... పైచిలుకు సర్క్యూట్లకు, దేశవ్యాప్తంగా టి.వి, ఆకాశవాణి కార్యక్రమాలకు వినియోగపడుతుంది.

గ్రామసీమల్లో 'పెలుగుదివ్వె' నర్సింహులు

(8వ పేజీలో)

మిట్టమధ్యాహ్నం

	సెం.గ్రే.
హైదరాబాదు	32.9

వారం-వర్జ్యం

సోమవారం

పరమోదవామ సం. ఆషాఢ మాసం, శు. దశమి: రా: 3-37, స్వాతి: రా. 3-11; వర్జ్యం: 6-35 మొదలు 8.23 వరకు.

ఒక్కక్షణం

సమరసింహారెడ్డి వివరణ

అప్పాపురంపై అన్నీ అవాస్తవాలే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 1:

గుంటూరు జిల్లా అప్పాపురం గ్రామంలో పోలీసు కాల్పులు తదితర సమస్యలను గత నెల 4వ తేదీన అఖిలపక్ష సమావేశంలో పరిష్కరించినప్పటికీ ప్రతిపక్షాలు రావాలని ఈ సమస్యను రాజకీయం చేస్తున్నారని రెవిన్యూశాఖామంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి ఆరోపించారు.

ఈ రోజు సచివాలయంలో ఆయన పత్రికావిలేఖరులతో మాట్లాడుతూగుంటూరు జిల్లాలో తుఫాన్ సహాయక చర్యల సంబంధంగా జరిగిన అవకతవకలు, పోలీసు కాల్పులకు సంబంధించి అఖిలపక్షంతో చర్చలు జరిపి ప్రభుత్వం ఒక అంగీకారానికి రావడం జరిగిందని చెప్పారు.

ప్రతిపక్షాలు ప్రస్తావించిన సమస్యలు పరిష్కారం అయినందున మాజీమంత్రి శ్రీ దూళిపాళ్ల వీరయ్య చౌదరి నిరాహారదీక్షను విరమించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈనెల16నుంచి తుఫాన్ ప్రాంతాలలో రాజీవ్ పర్యటన

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ ఈ నెల 16 నుంచి 18వ తేదీవరకు రాష్ట్రంలో తుఫాన్ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన చెప్పారు.

ఈ నెల 16వ తేదీన శ్రీహరికోట నుంచి శ్రీ రాజీవ్‌గాంధీ విశాఖపట్నం వస్తారని, విశాఖ, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలను మూడు రోజుల పాటు పర్యటించి 18వ తేదీన హైదరాబాద్ వచ్చి అదేరోజు సాయంత్రం ఢిల్లీ వెళతారని మంత్రి శ్రీ సమరసింహారెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో తుఫాను ప్రాంతాలలో సహాయకార్యక్రమాలకోసం దూరదర్శన్‌లో ప్రసారమైన రామాయణం, మహాభారతం సీరియళ్లలో నాలుగు కేంద్రాలలో "క్రికెట్ మ్యాచ్‌లు", "స్టార్ నైట్‌లు" నిర్వహిస్తున్నామని, ఎప్పుడు నిర్వహించేది తేదీలను ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలిపారు.

శ్రీ ముఖర్జీ తుఫాను బాధితులకు వ్యక్తిగతంగా 10 వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి ఇచ్చారని ఆయన తెలిపారు.

'దేశం', బి.జె.పి డిమాండ్

అప్పాపురం కాల్పులపై న్యాయవిచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 1:

గుంటూరుజిల్లా అప్పాపురం గ్రామంలో గత నెల 18వ తేదీన పోలీసు కాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించిన సంఘటనపై హైకోర్టు న్యాయమూర్తి చేత న్యాయవిచారణ జరిపించాలని మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, సహాయక కార్యక్రమాల సందర్భంగా పోలీసులు అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ దూళిపాళ్ల వీరయ్య చౌదరి గతనెల 22వ తేదీ నుంచి జరుపుతున్న ఆ నిరవధిక నిరాహారదీక్షకు ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితి విషమించక ముందే చర్యలు తీసుకోవాలని లేకపోతే రాబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని తెలుగుదేశం, బి.జె.పి. పార్టీలు హెచ్చరించాయి.

ఈ రోజు హిమాయత్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బి.జె.పి. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ ఎల్.బి. దుక్కు, కె. వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. మాధవరెడ్డి, కార్యదర్శులు శ్రీయుతులు కె. వెంకటరావు, రూపాంజల్ రామచంద్రయ్య, ఉమారెడ్డి వెంకటేశ్వర్లు ప్రభృతులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా అప్పాపురం గ్రామంలో పోలీసు కాల్పుల సంఘటనపై ప్రభుత్వం ఇక ఏమాత్రం జాప్యం చేయకుండా హైకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఈ సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని గుంటూరుజిల్లా కాకుమానులో నిరవధిక నిరాహారదీక్ష జరుపుతున్న శ్రీ వీరయ్యచౌదరి దీక్ష 10వ రోజుకు చేరుకున్నదని ఈ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనివున్నదని వారు తెలిపారు.

అఖిలపక్ష కమిటీ నిన్న ఈ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించిందని గుంటూరు జిల్లా కలెక్టరును కూడా కలిసి పరిస్థితిని వివరించినప్పటికీ ఫలితం లేకపోయిందని వారు తెలిపారు.

ఈ సంఘటనను పురస్కరించుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే నిరసనలు, ప్రదర్శనలు నిర్వహిస్తామని ఈనెల 3వ తేదీన గుంటూరు జిల్లా బంద్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు.

కాంగ్రెస్‌పార్టీ వారు వాస్తవాలను కప్పిపుచ్చడానికి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఒక పథకం ప్రకారం ప్రజలలో వైషమ్యాలను సృష్టిస్తున్నారని వారు అన్నారు.

'దేశం'లో అసమ్మతి ఆజ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 1:

పార్టీ పట్టిష్టతకు కృషి చేయమని తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్టీరామారావు ఒకవైపు చెబుతున్నప్పటికీ ఇంకోవైపు పార్టీలో తీవ్రంగా అసమ్మతి సవరాలు పేస్తున్నాయి. పార్టీ అధినాయకత్వం తీరుతెన్నుల పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సుమారు తొమ్మిదిమంది శాసనసభ్యులు శ్రీ ఎన్టీఆర్‌కు ఒక లేఖ రాయటానికి సంకల్పించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఈ తొమ్మిదిమందిలో ఒకరైన కొవ్వూరు ఎమ్మెల్యే శ్రీ కృష్ణబాబు నిన్నటి శ్రీ ఎన్టీఆర్‌కు ఒకలేఖ రాసి ఇవాళ పత్రికలకు విడుదల చేశారు.

మిగతా ఎనిమిదిమందిలో డాక్టర్ వేణుగోపాలాచారి, చిక్కాల రామచంద్రరావు ప్రభృతులు వున్నారని తెలుస్తోంది. ఇది ఇలావుండగా అసమ్మతితిగురైన "తమ్ములు" ఏ బుజ్జగింపే ప్రయత్నం శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డి, గాలి ముద్దుకృష్ణమనాయుడు చేస్తున్నట్లు తెలిసింది. అయితే శ్రీ కృష్ణబాబు శ్రీ ఎన్టీఆర్‌కు రాసిన లేఖను పత్రికలకు విడుదల చేయటంవల్ల పార్టీ అధినాయకత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

రాజీనామాకుసిద్ధం?

ఇది ఇలా వుండగా శ్రీ కృష్ణబాబు తె.దే. పార్టీకి, శాసనసభ్యత్వానికి రాజీనామాచేయటానికి కూడా సిద్ధమయినట్లు ఆయన సన్నిహితవర్గాలు పేర్కొంటున్నాయి.

పారిశ్రామికవిధానంపై

ఫ్రంట్ ప్రభుతకు శేఖర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 1:

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తన ప్రమాదకరమైన పారిశ్రామికవిధానాన్ని సవరించుకోకపోతే దానివల్ల సంభవించే కష్టనష్టాలను వివరించడానికి తాను ప్రజలవద్దకు వెడతానని జనతాదళ్ సీనియర్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ హెచ్చరించారు.

ఈ పారిశ్రామిక విధానంవల్ల బహుళజాతిసంస్థల సహకారంపై అదుపులేకుండా పోతుందని ఇలాటి విధానాలను అమలు చేసి ప్రభుత్వం 'ఆత్మహత్య' చేసుకోరాదని ఆయన విలేకరుల సమావేశంలో విమర్శించారు. నూతన పారిశ్రామిక విధానంపై ఆయన చేసిన విమర్శలకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మధుదండావతే సమాధానం పంపారు. అయితే దానిలోని విషయాలను చెప్పడానికి శ్రీ శేఖర్ నిరాకరించారు. "ఆర్థికమంత్రి నుండి నేను ఒక లేఖను అందుకున్నాను. దానిలో కొన్ని పంక్తులు మాత్రమే వున్నాయి" అని శ్రీ శేఖర్ అన్నారు.

పెరా పరిధిలోనికిరాని కంపెనీలన్నీ భారతీయసంస్థలుగానే గుర్తించాలని, అవి బహుళజాతి సంస్థలుకావని ప్రభుత్వం చేస్తున్న వాదం "దేశాన్ని కష్టాలకడలిలో నెట్టేస్తుంద"ని ఆయన విమర్శించారు. "ప్రభుత్వవాదాన్నే అంగీకరిస్తే భారత దేశంలోనే బాటా, ఫిలిప్స్, కార్లెట్-పామోలివ్, గ్లాక్సో--వంటి సంస్థలన్నీ విదేశీ కంపెనీలూ కావు, బహుళజాతి సంస్థలూకావు" అని ఆయన వ్యాఖ్యానించారు. నూతన పారిశ్రామిక విధానంలో విదేశీ ఈక్విటీ పెట్టుబడి 40 శాతం అనుమతిస్తూ, అలాటి సంస్థలను భారతీయ సంస్థలుగానే పరిగణిస్తున్నారని శ్రీ శేఖర్ విమర్శించారు.

అత్యున్నతసాంకేతిక రంగాల్లో మినహా మరే రంగంలోనూ బహుళజాతిసంస్థల ప్రవేశాన్ని అనుమతించరాదని ఆయన అన్నారు. "భారతదేశానికి వచ్చే విదేశీ నిపుణులుకానీ, పెట్టుబడికానీ వారి స్వార్థప్రయోజనాలకోసమే. బహుళజాతి సంస్థలు వ్యాపారం చేస్తున్నాయి. సంఘసేవ చేయడం లేదు" అని శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. సరళీకరణ విధానాలేవైనా భారతప్రజలను దారిద్ర్యం, ఆకలి, వ్యాధులనుండి విముక్తం చేయాలికానీ బహుళజాతి సంస్థల అదుపులేని కార్యకలాపాలకు దారితీయరాదని ఆయన అన్నారు. భారతదేశంలో 40 శాతం, అంతకన్నా తక్కువ శాతం విదేశీపెట్టుబడులువున్న 37 కంపెనీలపేర్లు ఆయన చదివి వినిపించారు. వాటి మాతృసంస్థలు బహుళజాతిసంస్థలుగా పరిగణిస్తున్న భారతదేశం దానిని గుర్తించడంలేదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

"విదేశీ సహాయం, సులభఋణసహాయాల పేరిలో పెంబడిబడే మాయ, ఎండమావులకన్నా భారతీయ సామాజిక, ఆర్థిక పురోగతికి స్వావలంబన పూర్వకమైన ఆర్థికవ్యవస్థను రూపొందించుకోవడం అవసరం" అని ఆయన అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థలో "స్వావలంబన, స్వదేశీ, సొమర్థ్యం అనేవే వినాదాలు కావాలి" అని శ్రీ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

మధ్యతరగతి వర్గంకూడా పేదల సంక్షేమానికి తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆయన అన్నారు. "బాధ్యతారాహిత్యం పెరిగిపోతున్న మధ్య తరగతివల్ల దేశం సముజ్జత చూపదు" అని శ్రీ శేఖర్ చెప్పారు.

విదేశీసహకారానికి సరళతరమైన అనుమతులు యివ్వడాన్ని గురించి ప్రస్తావిస్తూ ఎన్‌క్రీములు, బొమ్మలు, కత్తెరలు, డామ్‌లు వంటివాటి తయారీలో విదేశీ సహకారానికి అనుమతులు యిస్తున్నారని ఆయన వివరించారు.

అనేక బహుళజాతిసంస్థలు దిగుమతులు ఎక్కువగా చేసుకుంటూ అతి తక్కువ స్థాయిలో ఎగుమతులు చేస్తున్నాయని ఆయన అంకెలతోసహా సోదాహరణంగా వివరించారు. "ఒక టెలికమ్యూనికేషన్ సంస్థ తన ఎగుమతుల బాధ్యతను తీర్చుకోవడానికి ఒక దిగుమతి చేసింది" అని శ్రీ చంద్రశేఖర్ ఆరోపించారు.

వ్యవసాయాధారిత పరిశ్రమల్లో విదేశీసాంకేతిక పరిజ్ఞానాన్ని అడ్డులేకుండా ప్రవేశపెడితే సహకార వ్యవస్థ నాశనమైపోయి గ్రామీణరంగానికి దెబ్బతగులుతుందని శ్రీ చంద్రశేఖర్ హెచ్చరించారు. బెంగుళూరులో జనతాదళ్ చేసిన విధాన ప్రకటనలో పెప్సీకోలా ప్రవేశానికి అభ్యంతరం తెలిపిన సంగతిని ఆయన గుర్తుచేశారు.

శౌరిపై చర్యకులిమాయేడిమాండ్

న్యూఢిల్లీ, జూలై 1:

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూల్చివేసి, దానిస్థానంలో జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పడానికి తాను సి.పి.ఎం. నాయకుడు శ్రీ సుర్జిత్‌తో కలసి కుట్రపన్నానని ఆరోపిస్తూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వ్యాసం ప్రాసిన ఆ పత్రికా సంపాదకుడు శ్రీ అరుణ్‌శౌరిపై తగిన చర్య తీసుకోవాలని ప్రముఖ సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే ప్రెస్ కౌన్సిల్‌కు చేసిన ఫిర్యాదులో కోరారు.

బి.జె.పి.ని మినహాయించి సి.పి.ఎం, జనతాదళ్, కాంగ్రెస్(ఐ)లతోకూడిన జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పడానికి తాను శ్రీ సుర్జిత్‌తో కలసి కుట్రపన్నానట్లు శ్రీ శౌరి వంతకంతో ప్రచురితమైన వ్యాసంలో ఆరోపించారని శ్రీ లిమాయే పేర్కొన్నారు. శ్రీ శౌరి అవాస్తవాలను ప్రచురించారని, ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి సమస్త జారీ చేసి ఆయనను పిలిపించాలని, ఆయనను క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి తనను అనుమతించాలని శ్రీ లిమాయే కోరారు.

ప్రెస్‌కౌన్సిల్‌కు తను పంపిన ఫిర్యాదు నకళ్లను శ్రీ లిమాయే ఆదివారంనాడు విడుదల చేశారు.

శ్రీ సుర్జిత్‌ను తాను కలుసుకొని ఎన్నో నెలలు గడిచిపోయాయని, శ్రీ చంద్రశేఖర్ తన జన్మదినసందర్భంగా మే 1వ తన ఇంటికి వచ్చినప్పుడే కలిశానని శ్రీ లిమాయే వివరించారు.

వారిద్దరూ తనకు స్నేహితులే అయినా కీలకవిషయాలలో తమ మధ్య విబేధాలు వున్నాయని ఆయన అన్నారు. 1948లో సోషలిస్టులమైన తాము కాంగ్రెస్ నుండి విడిపోయిన తరువాత కాంగ్రెస్ వ్యతిరేకపంథానే అనుసరించామని, 1982 ... కారణాలవల్ల క్రియాశీల రాజకీయాలకు దూరంగా వున్నానని శ్రీ లిమాయే తెలిపారు.

"ఒక పార్టీని కలుపుకొనికానీ, మినహాయించికానీ జాతీయప్రభుత్వానికి నేను సుముఖుడినికాను. ఒక పెద్దపార్టీ భాగస్వామ్యం లేకపోతే అది జాతీయప్రభుత్వమే కాదాలదు" అని ఆయన అన్నారు. "రాజకీయాల్లో అనుభవశూన్యమైన వ్యక్తికిగూడా ఈ విషయం తెలుసు" అని ఆయన వ్యాఖ్యానించారు.

జాతీయప్రభుత్వ భావన అసంభవ కల్పనగానే తాను ఎప్పుడూ భావించానని, లోక్‌సభ ఎన్నికలు ముగిసగానే బి.జె.పి. నాయకుడు శ్రీ వాజ్‌పేయ్ సంక్షిప్తంగా జాతీయప్రభుత్వ ఆలోచనను ప్రకటించారని శ్రీ లిమాయే అన్నారు.

"విస్తృతప్రాతిపదికపై కాంగ్రెస్(ఐ) వ్యతిరేక ప్రభుత్వాన్ని నెలకొల్పాలనేది నా ప్రతిపాదన. దీనికి శ్రీ వి.పి. సింగ్ నాయకత్వం వహించాలని నా ఆలోచన. అంతేకానీ కాంగ్రెస్(ఐ)తో కూటమి ప్రభుత్వం కాదు" అని శ్రీ లిమాయే చెప్పారు.

"కాంగ్రెస్(ఐ)కి వ్యతిరేకంగా విస్తృతప్రాతిపదికపై వుండే ప్రభుత్వానికి, కాంగ్రెస్‌తో కలిసి బి.జె.పి.ని మినహాయించి ఏర్పాటుచేసే జాతీయప్రభుత్వానికి మధ్య తేడా ఏ అక్షరాన్యుడికైనా అర్థం అవుతుంది" అని శ్రీ లిమాయే వ్యాఖ్యానించారు.

తన భావాలను దాచుకోవడం తన తెన్నుడూ అలవాటులేదని ఆయన అన్నారు. శ్రీ శౌరి వ్యాసంలో అవాస్తవాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ఆ వ్యాసంలో తనను అప్రతిష్టపాలు చేసే దురుద్దేశ్యం లేకుంటే దానిని పోస్తాన్పద విషయంగా కొట్టిపారేసే వుండేవాడినని ఆయన అన్నారు.

వామపక్షాలు, బి.జె.పి. కలసి కాంగ్రెస్(ఐ)ని మినహాయించి విస్తృత ప్రాతిపదిక కల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మానిస్తూ నవంబర్ మండి తాను వ్రాసిన వ్యాసాలమండి కొన్ని భాగాలను ఆయన ఉదహరించారు.

"బి.జె.పి.ని మినహాయించి జాతీయప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని నేను ప్రతిపాదన చేసినట్లు శ్రీ శౌరి నాకు అంటగట్టిన విషయం ఆయన ఊహజనితమనే సంగతి ఈ వ్యాసభాగాలవల్ల విస్పష్టంగా బుజువు అవుతుంది" అని శ్రీ లిమాయే స్పష్టం చేశారు.

జనతాదళ్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్, సి.పి.ఎంల గురించి తానేమీ చెప్పనవసరంలేదని అంటూ "వారిగురించి మాట్లాడుకునే సమర్థత వారికి వుంది" అని శ్రీ లిమాయే అన్నారు.

ప్రెస్‌కౌన్సిల్ కుఫిర్యాదు

అయోధ్యరామాలయనిర్మాణం

వామపక్షాలప్రతివ్యూహం

లక్నో, జూలై 1:

అయోధ్యలో అక్టోబర్ 30వ రామాలయ నిర్మాణాన్ని ప్రారంభించాలని విశ్వహిందూపరిషత్ (వి.హెచ్.పి.) తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడానికి నాలుగు ప్రధానవామపక్షపార్టీలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించుకున్నాయి.

ఈ సమస్యపై నిర్వహించిన ఉద్రిక్త తను తొలగించడానికి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని వారు సలహానిచ్చారు.

ఈ కార్యక్రమాలు ఉత్తరప్రదేశ్‌కు మాత్రమే పరిమితమని సి.పి.ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్‌గుప్త ఆదివారం విలేకరుల సమావేశంలో తెలియచేశారు. ఏమైనప్పటికీ గత నాలుగు, అయిదు నెలలుగా జరుగుతున్న పరిణామాలు జాతిని కలవరపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ వి.పి. సింగ్, హోంశాఖమంత్రి శ్రీ ముఫ్తీమహ్మద్‌సయీద్‌లు తమ మనసులోవున్న విషయాన్ని బయటపెట్టటంలేదని ఆయన పేర్కొన్నారు.

వామపక్షపార్టీల ఆందోళన కార్యక్రమాలలో భాగంగా జూలై 15న మతతత్వ వ్యతిరేక సదస్సు నిర్వహిస్తామని, ఈ సమావేశానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్‌తోపాటు వివిధ రాజకీయపార్టీల అగ్రనాయకులు కూడా పాల్గొనగలరని శ్రీ గుప్తా తెలియచేశారు.

సెప్టెంబర్7వ మధురలో, 13వ వారణాసిలో, 19వ సైజిబాద్‌లో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ మూడు నగరాలలోని దేవాలయాలను విముక్తిచేయాలని వి.హెచ్.పి. కోరుతున్నందున ఈ ప్రదేశాలలో ప్రదర్శనలు నిర్వహించాలని భావించినట్లు ఆయన చెప్పారు.

తమ పార్టీకి చెందిన ఇంతమంది కార్యకర్తలను పీపుల్స్‌వార్ హత్యచేస్తే, ఇది అంతర్గత పోరుగా అధికారంకోసం కొట్లాటగా ప్రభుత్వంలోపాటు మేధావులు, ప్రజాస్వామికవాదులుకూడా చిత్రీకరించటం సరియైనదికాదని ఆయన అన్నారు.

ఈ విషయంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మౌనం వహించటం తప్పుడు ధోరణులను, దారుణాలను ప్రోత్సహించడమే అవుతుందని జరుగుతున్న సంఘటనల విజాతీయతను పరిశీలించి, బాధ్యులెవరో బయటపెట్టాలని ఆయన పౌరహక్కుల సంఘాలను, మేధావులను కోరారు.

పశ్చిమబెంగాల్ గ్రూపు కూడా తమపై అసత్యారోపణలకు పూనుకుంటూ తమ పార్టీకి చెందిన పదిమందిని హత్యచేసిన ఈ గ్రూపు తమ దారుణాలను దాచుకోవటానికి ఇటువంటి అబద్ధాలకు ఒడిగడుతున్నదని ఆయన విమర్శించారు.

శ్రీ అంతిరెడ్డిని టాస్క్‌ఫోర్స్ పోలీసులతో ప్రభుత్వం దారుణంగా హత్యచేసి ఆ హత్యకు తమను బాధ్యులుగా ప్రచారం చేయడం ప్రభుత్వ క్రూరత్వానికి నిదర్శనమే అవుతుందని, ఆచరణలో ప్రభుత్వానికి ఉపయోగపడదనే ప్రజాశత్రువులకు ఉపయోగపడే ఇటువంటి సందర్భాలను మానుకోవాలని గ్రహించి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆయన కోరారు. తదితరుల ఎన్‌కౌంటర్ హత్యలో తమ భాగస్వామ్యం ఉన్నదని ఒక పద్ధతిప్రకారం కొనసాగించడం వారి రాజకీయ, ఆచరణ దివాలాకోరుతనాన్ని సూచిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

విప్లవకారుల మధ్య వైషమ్యపూరిత వాతావరణం

(మిగతా 7వ పేజీలో)

సారారేట్ల ... (తత్కుప్రకారం) ... లిమిటెడ్) ముద్రగడ ... ఆర్.రెడ్డి, ... డైరెక్టర్.

అది 'దేశం' ఆలోచ-90

కాకినాడ, జూలై 1: ...

సారారేట్ల పెంపుదల విషయం... తెలుగుదేశం ప్రభుత్వమే పరిశీలించి అది తాము చేసిన కొత్త ప్రతిపాదని రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి ముద్రగడపద్మనాభం పెల్లడించారు.

ఈ వ్యవహారంలో రాజకీయప్రయోజనాల సాధనకు తెలుగుదేశంపార్టీ కపటపు వ్యూహాలు అనుసరిస్తుందని ఆయన ఆదివారంనాడు విలేకరులతో మాట్లాడుతూ విమర్శించారు. సారాయి ధరల పెంపుదల ద్వారా ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి రూపాయలు లంచం తీసుకున్నారంటూ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ప్రస్తుత పెంపుదల తాత్కాలికమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ప్రతిపాదించిన సంఘం యీ పెంపుదలను అమలుచేసే విషయం ... స్తోందని ఆయన తెలిపారు.

సారాయిరేట్ల పెంపుదల తనపై వచ్చిన ఆరోపణలపై పరిశీలనకు ముఖ్యమంత్రి సంబంధిత పైళ్లను ... చూపుతానని కూడా అన్నారు.

సైనికబల...

మాతన సైనికబలాలు ... మినహాయించి రోడ్రిగ్స్ ... బాధ్యతలు స్వీకరించారు.

"విప్లవవాదులారా ఏకంకండి!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 1:

విప్లవకారులంతా ప్రజాసమస్యలపై పోరాడటానికి, 'ఐక్యసంఘటన' నిర్మాణానికి కృషి చేయాలని పి.పి.ఐ.(ఎం.ఎల్) రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ కె.రాజన్న అన్నారు. తెలంగాణాజిల్లాలలో ఒక ఆటవీ ప్రాంతంలో శనివారం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ కె.రాజన్న మాట్లాడారు.

ఐక్యసంఘటన నిర్మాణం ద్వారా నిత్యం జరుగుతున్న మర్షణలను చాలాకాలంగా పెంచాడుతున్న చీలికవాదాన్ని నివారించి ఓడించగలుగుతామని ఆయన చెప్పారు.

ఇప్పుడు జరుగుతున్న మర్షణల వాతావరణంలో ఇది అసాధ్యంగా కనిపించినా ఇది ఒక్కటే పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు. 1989లో జరిగిన పార్టీ ప్రత్యేక సమావేశంలో చీలికవాదం, విప్లవకారుల మధ్య జరుగుతున్న మర్షణలగురించి చర్చించి ఒక విధానాన్ని రూపొందించామని ఆయన అన్నారు.

విప్లవకారుల ఐక్యసంఘటన ఏర్పడడానికి ఆయన కొన్ని సూచనలు చేశారు. ప్రజాసమస్యలపై విప్లవకారులు నిత్యాయితీతో వ్యవహరించాలని, ప్రజాసంఘాలు ఆమోదించాలని, పాలకవర్గాలలో ఏదో ఒకదానిమీద ప్రజలు పెంచుకున్న తీవ్రతగా మారకుండా ఉండడం, ఇతర విప్లవసంస్థలను నిందించడం ద్రోహులుగా, అవమానకరంగా చిత్రించడం మానుకోవడం, భూస్వాములతో నేస్తం కట్టకుండా ఉండడం ... అమలుచేస్తూ, ప్రజల సమస్యలపై ఐక్యపోరాటాలు నిర్వహించడం చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల పీపుల్స్‌వార్, పశ్చిమబెంగాల్ వర్గాలు తమ పార్టీపై చేస్తున్న దుష్ప్రచారం, నిందారోపణలు, అమానవీయదాడులు దారుణమైనవని ఆయన విమర్శించారు. 1980దాకా పీపుల్స్‌వార్‌కు తమ పార్టీకి మధ్య భౌతికఘర్షణలులేవని, 1981 ... పరిస్థితులలో ఇనిత్యాల తాలూకా మల్లన్నపేటకు చెందిన రాజలింగమను ఇన్‌ఫార్మర్ అనుమానించి హత్యచేసి దాడులకు పాల్పడినట్లు ... తరువాతి మానాలలో శంకర్‌ను చంపారని ఆయన చెప్పారు. హత్యాకాండ 1989 చివరినుంచి తీవ్రరూపం దాల్చిందని ఆరుసంవత్సరాల కాలంలో 27 మంది తమపార్టీ కార్యకర్తలను పీపుల్స్‌వార్ పట్టుకు పెట్టుకున్నదని ఆయన చెప్పారు.

తమ పార్టీకి చెందిన ఇంతమంది కార్యకర్తలను పీపుల్స్

రైళ్ల రాకపోకలు

నగరంలో రైళ్ల రాకపోకలు వివరాలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

రైలువివరం	పోక	రాక
హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్	మ. 3.15	ఉ. 7.30
హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 5.30	ఉ. 9.50
హైదరాబాద్-తిరుపతి రాయలసీమఎక్స్‌ప్రెస్	సా. 5.00	ఉ. 8.00
హైదరాబాద్-మద్రాసు చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 8.30
హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరిఎక్స్‌ప్రెస్	సా. 5.15	ఉ. 6.45
హైదరాబాద్-గోరఖ్‌పూర్ దైవీక్లిఎక్స్‌ప్రెస్	ఉ. 7.40 (బుధ, ఆదివారాలు)	సా. 4.10 (మంగళ, శుక్రవారాలు)
హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.20	ఉ. 6.15
హైదరాబాద్-హైజత్ నిజాముద్దీన్ఎక్స్‌ప్రెస్	రా. 8.00	ఉ. 7.15
హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 7.35	ఉ. 6.30
హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా. 9.30	ఉ. 9.00
హైదరాబాద్-పూనే పాసెంజర్	మ. 2.40	మ. 12.00
హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 9.15
హైదరాబాద్-హౌరా కుష్టగోస్ట్‌ఎక్స్‌ప్రెస్	ఉ. 7.00	సా. 6.55
హైదరాబాద్-కొచ్చిన్ దైవీక్లిఎక్స్‌ప్రెస్	ఉ. 10.15 (సోమ, శుక్రవారాలు)	మ. 2.25 (బుధ, ఆదివారాలు)
హైదరాబాద్-వాడి పాసెంజర్	ఉ. 6.00	రా. 12.00

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

సికింద్రాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 6.35	సా. 4.50
సికింద్రాబాద్-తిరుపతి కృష్ణాఎక్స్‌ప్రెస్	ఉ. 5.45	రా. 9.05
సికింద్రాబాద్-భువనేశ్వర్ కోణార్క్‌ఎక్స్‌ప్రెస్	మ. 12.40	మ. 3.10
సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2.15	మ. 1.35
హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.45	ఉ. 6.40
సికింద్రాబాద్-బొంబాయి మనార్ ఎక్స్‌ప్రెస్	మ. 3.35	మ. 12.15
హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 6.00	ఉ. 9.05
హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 7.55
హైదరాబాద్-విశాఖపట్టణం [illegible]ఎక్స్‌ప్రెస్	సా. 5.45	ఉ. 6.00
[illegible]	రా. 8.[illegible]	ఉ. 7.00
[illegible]	[illegible]	ఉ. 5.25
[illegible]	[illegible]	ఉ. 6.15
[illegible]	[illegible]	రా. 9.15
సికింద్రాబాద్-గుంటూరు పాస్ట్‌పాసెంజర్	ఉ. [illegible]30	సా. 6.45
సికింద్రాబాద్-సిర్‌పూర్‌కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్	సా. 4.30	ఉ. 11.05
హైదరాబాద్-గోరఖ్‌పూర్ దైవీక్లిఎక్స్‌ప్రెస్	ఉ. 8.10 (బుధ, ఆదివారాలు)	మ. 3.30 (మంగళ, శుక్రవారాలు)
హైదరాబాద్-హౌరా కుష్టగోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	సా. 6.10
సికింద్రాబాద్-రాయ్‌కోట పిల్లి ఎక్స్‌ప్రెస్	మ. 2.20 (మంగళవారం)	ఉ.11.10 (శుక్రవారం)
హైదరాబాద్-కొచ్చిన్ దైవీక్లి ఎక్స్‌ప్రెస్	ఉ. 10.45 (సోమ, శుక్రవారాలు)	మ. 1.50 (బుధ, ఆదివారాలు)

సికింద్రాబాద్ (మీటర్‌గేజ్)

సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.30	ఉ. 9.25
కాచిగూడ-మన్మాడ్ అజంతాఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 10.30
కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.25	ఉ.6.30
సికింద్రాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.35	రా. 8.20
సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ. 5.50	రా. 10.15
సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.05	ఉ. 6.05
సికింద్రాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ. 12.20	ఉ. 9.55
కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 4.35	మ. 1.15
కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.55	ఉ. 4.00
సికింద్రాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 9.10	సా. 5.25

కాచిగూడ (మీటర్‌గేజ్)

సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.55	ఉ. 9.00
కాచిగూడా-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 11.10
కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.45	ఉ. 7.10
సికింద్రాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.52	రా. 7.55
సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 5.30
కాచిగూడా-భద్రాచలం పాసెంజర్	ఉ. 6.10	రా. 9.40
కాచిగూడా-మహబూబ్‌నగర్ పాసెంజర్	ఉ. 9.25	సా. 5.30
కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్	సా. 6.05	మ. 12.40
కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	మ. 3.50	మ. 2.00
కాచిగూడా-మన్మాడ్ పాసెంజర్	రా. 10.15	ఉ. 4.40

నగరంలో శనివారం జరిగిన 23 సామూహిక వివాహాలకు హాజరైన స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి, మంత్రి శ్రీ జానీ

రాష్ట్రంలో శాంతిభద్రతలు శూన్యం:

సురవరం విమర్శ

ఆదోని, జూలై 1:

రాష్ట్ర రాజకీయ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని, శాంతిభద్రతలు కాపాడటంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని రాష్ట్ర సి.పి.ఐ పార్టీ ఆందోళన వెలిబుచ్చిందని సి.పి.ఐ జాతీయ కౌన్సిల్ సెక్రటరీ శ్రీ సురవరం సుధాకరరెడ్డి 27వ తేదీన ఇక్కడ జరిగిన సత్రికా సమావేశంలో వెల్లడించారు. కిడ్నాప్‌లు, హత్యలు సర్వసాధారణమయ్యాయని, ప్రస్తుతం జాతీయ రహదార్లపై బస్సులను దోపిడీ చేయడం, ఇళ్ళపై దాడులు, ముఠా హత్యలు ఎక్కువయ్యాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన అన్నారు. తెలంగాణాలో నక్సలైట్ల ప్రాబల్యంవలన పరిపాలన విఫలమైందని, వారిని చర్చలకు రమ్మనడం మంచిదని, వారిపై దాడులు నిలుపుదల చేయడం మంచిదని అన్నారు. నక్సలైట్లు బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, ఇవ్వనివారిని వేధించడం జరుగుతోందన్నారు. నక్సలైట్లకు వచ్చితే అన్నీ సక్రమంగా నడుస్తాయని, వచ్చకపోతే ఏవీ నడువవని, అరాచకపరిస్థితి నెలకొన్నదని, ముఖ్యమంత్రి లేనందున పరిపాలనా వ్యవస్థ ఎవరూ నడుపుతున్నారో తెలియకుండా వుందని శ్రీ సుధాకరరెడ్డి అన్నారు.

కర్నూలు జిల్లాలో ముఠాతగవులు ఆందోళన కలిగిస్తున్నాయని కర్నూలు ఎస్.పి ముఠాతగవులను నిరోధించటకు రాజీ ఏర్పాటు చేయడం అందరికీ సంతోషం కలిగిస్తుందని అన్నారు. అందరితో చర్చించడం మంచిదేనన్నారు. తమ పార్టీ నాయకులు శ్రీ చదువుల రామయ్య, శ్రీ నీలకంఠరాయుడు, శ్రీ రామచంద్రారెడ్డి తదితరులపై హత్యా బెదిరింపులు ఇప్పటికే పాగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారానికి వచ్చాక మరింత హెచ్చుగా జరుగుతున్నాయని, వీటిని అణచివేయాలని సి.పి.ఐ కాంగ్రెస్ పార్టీకి అప్పీలు చేయడం జరిగిందని, జిల్లాలో భయానక వాతావరణం ఏర్పడిందని, దానిని సరిదిద్దడానికి అన్ని రాజకీయపార్టీలు కలసి రాజకీయ పరిష్కారం సాధించాలని, అందుకు తమ పార్టీ సం[illegible] సహకారాలను అందజేస్తుందని [illegible]యన ఏమీ ఇచ్చారు.

విలేఖరుల సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి శ్రీ చదువుల రామయ్య, పట్టణ కార్యదర్శి శ్రీ ఎ.బాలనాగన్న, రాష్ట్ర సి.పి.ఐ కౌన్సిల్ సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డి, మద్దికెర మండలార్థ్యక్షులు శ్రీ నీలకంఠరాయుడు పాల్గొన్నారు. (కం)

పసుపుతాడు కట్టినవాడే ఉరితాడు బిగించాడు

మిర్యాలగూడ, జూలై 1:

పురోహితుల వేదమంత్రాలమధ్య బంధువుల సమక్షంలో గత సంవత్సరం మే 26న ఇంద్రమ్మ అనే యువతి మెడలో పసుపు ముళ్ళు వేసిన ఉప్పల సత్యనారాయణ అదే మెడకు ఉరిబిగించి హత్యాప్రయత్నం చేసిన పైశాచిక ఉదంతం వెల్లడయింది. భర్తతో, అతని బంధువులతో కొంతకాలంగా మానసికంగా చిత్రహింసలకు, ఈసడింపులకు గురైన శ్రీమతి ఇంద్రమ్మ మిర్యాలగూడలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది.

శ్రీమతి ఇంద్రమ్మ సోదరుడైన శ్రీ యాదయ్య చెప్పిన సంఘటన పూర్వాపరాలు ఇలా వున్నాయి. 1989 మే 26న మిర్యాలగూడకు చెందిన ఇంద్రమ్మకు, పాల్యమండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ఉప్పల సత్యనారాయణకు సంప్రదాయబద్ధంగా వివాహం జరిగింది. కట్నంగా ఇరువై వేల రూపాయల నగదు, ఆరతులం బంగారం సమర్పించుకున్నారు. పెండ్లయి మూడ్నాళ్లయినా కాకముందే ఇంద్రమ్మను భర్త వేధించడం ప్రారంభించాడు. చిత్తుగా త్రాగి ఇంటికి వచ్చి భార్యను అసభ్యపదజాలంతో దూషించడం, ఇష్టం వచ్చినట్లుగా కొట్టి హింసించడం చేసేవాడు. భర్త సత్యనారాయణతోపాటు అత్త అయిన అంతమ్మ, తోడి కోడలైన కృష్ణమ్మ, బావ, అడబిడ్డ భర్త, మొదలయిన వారు శ్రీమతి ఇంద్రమ్మను ఈసడింపు మాటలతో అవమానించేవారు.

ఇంటిమండి వెళ్ళిపొమ్మని, మరొక అమ్మాయిని వివాహం చేసుకుంటానని భర్త శ్రీమతి ఇంద్రమ్మను పలుమార్లు హింసించి ఇంటిమండి వెళ్ళగొట్టాడు. వ్యవహారం రచ్చకెక్కి గ్రామపెద్దలు ఆ దంపతులమధ్య రెండుమూడుసార్లు సమోధ్యకుదిర్చారు. అదే గ్రామంలో సత్యనారాయణకు పురోయువతితో అక్రమసంబంధం ఉంది. తన అక్రమ సంబంధానికి భార్య అడ్డుగా వుందనుకొని చివరికామెను ఈ లోకం నుంచే పంపించాలనుకున్నాడు. అందులో భాగంగా ఐదువేల రూపాయలు కట్నం తెమ్మని వేధించసాగాడు. ఈ నెల 23న కూతురిని చూడ్డానికి ఇంద్రమ్మ తల్లి వచ్చింది. ఆ రోజు రాత్రి సత్యనారాయణ బాగా తాగి వచ్చి కట్నం తేలేదంటూ భార్యను కొట్టడం ప్రారంభించాడు. అక్కడితో ఆగకుండా తన తల్లి, తోడికోడలు కృష్ణమ్మ భర్త, అన్నలతో కలిసి ఇంద్రమ్మ గొంతుకు ఉరి బిగించి హత్యా ప్రయత్నానికి పాల్పడడంతో ప్రాణభయంతో ఇంద్రమ్మ కేకలు వేసింది. ఆ అరుపులు విన్న ఆమె తల్లి పైగదిలోనుంచి వచ్చేసరికి వాళ్ళంతా పారిపోయారు. చుట్టుప్రక్కల ఇంటివాళ్ళు పరుగునవచ్చి ఆమెను రక్షించారు. అపస్మారకస్థితిలో ఉన్న ఇంద్రమ్మను కొందరు యువకులు జీపులో మిర్యాలగూడలోని ప్రభుత్వ వైద్యశాలకు ఆదివారం ఉదయం తీసుకువచ్చి చేర్పించారు. మూసినకన్ను తెరవలేని దయనీయస్థితిలో వున్న శ్రీమతి ఇంద్రమ్మను స్థానిక విలేఖరులు చూశారు.

శ్రీమతి ఇంద్రమ్మ భర్త చేసిన అఘాయిత్యాన్ని హత్యాప్రయత్నాన్ని లిఖితపూర్వకంగా శ్రీ యాదయ్య అల్వాల్, మిర్యాలగూడ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై డి.ఎస్.పి శ్రీ పుల్లారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకొనగలమని అన్నారు.

ఆదోని ఆస్పత్రిలో ఇ.సి.జి. విభాగం

ఆదోని, జూలై 1:

ఆం. ప్ర. వైద్యవిధాన పరిషత్తు సమకూర్చిన ఈ.సి.జి. పరికరానికి ఆదోని యం. యల్.ఎ.శ్రీ రాయచోటి రామయ్య ప్రభుత్వమైన్ హాస్పిటల్‌లో ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా కో ఆర్డినేటరు డా. వై. రామసుబ్బయ్య పాల్గొన్నారు. ఇక పైన రోగులు కర్నూలు, హైదరాబాదు, బళ్ళారి వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరముండదని వక్తలు ప్రసంగించారు.



ఎల్.ఐ.సి సావనీర్ సంచికను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ మధుదండావతేకు అందజేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె.రోశయ్య.

నిరుద్యోగ విద్యావంతులకు "సెట్కూర్" సేవలు

ఆదోని, జూలై 1:

విద్యావంతులలో నిరుద్యోగం నిర్మూలించుటకుగాను స్వయం ఉపాధి పథకములు అమలుచేయడమేకాక చేపట్టు పరిశ్రమలు, వృత్తులకు తగిన ఆర్థికసహాయం, వృత్తులలో నిపుణతకుగాను శిక్షణా కార్యక్రమం, పరిశ్రమల స్థాపనకు అవసరమైన పంచాయితీ పురపాలక ఆరోగ్య ఫ్యాక్టరీ టౌన్ ప్లానింగ్ లైసెన్స్‌లు, విద్యుచ్ఛక్తి తదితరములలో జాప్యం లేకుండా చేస్తూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన స్థలాల ఏర్పాటు, తయారైన ఉత్పత్తులు మార్కెటింగ్‌నందు సహాయపడు నటువంటిది, నిరుద్యోగ విద్యావంతులకు వరప్రసాదమైనది "ఉపాధి కల్పన శిక్షణా సంస్థ", (సెట్కూరు) 1980-81లో స్వయం ఉపాధి కల్పనలు ప్రతి జిల్లాలోను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఏర్పాటుచేయడం జరిగింది.

1981-82 నుండి 1989-90 వరకు 491 మందికి సుమారు రూ. 30,86,000 ఋణ సౌకర్యం "సెట్కూరు" కలిగించింది. అందులో హరిజనులు 119, గిరిజనులు 27, బి.సిలు 167, ఆర్థికంగా వెనుకబడిన వారు 178, స్త్రీలు 99, అల్పసంఖ్యాకులు 72 మంది ఉన్నారు. వివిధ వృత్తులు, పరిశ్రమల స్థాపనకు తగిన శిక్షణ 1980-81 నుండి 1989 వరకు 1325 మందికి ఇవ్వడం జరిగింది.

గత 6 సంవత్సరాలలో (1984-85 నుండి 1989-90) 1052 శిక్షా కార్మికులకు ఋణసౌకర్యం (రూ.4,51,020) కల్పించి శిక్షాలు కొనివ్వడం జరిగింది.

పరిశ్రమలఅభివృద్ధికి అనువైనకేంద్రాలు గుర్తించి పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసింది. జేతంచెర్ల దగ్గర 15 ప్లాట్లు, డోన్‌లో 13 ప్లాట్లు, దిన్నెదేవరపాండులో 2 ప్లాట్లను అభివృద్ధి చేసింది. జేతంచెర్లలో 7, డోన్‌లో 5 పరిశ్రమలు స్థాపించడం జరిగింది. కర్నూలు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లు 18 పారిశ్రామిక షెడ్లు నిర్మించి, అందులో 12 "సెట్కూరు" తక్కువ అద్దెకు ఇవ్వడం జరిగింది. కర్నూలు పట్టణంలో కొత్త పేట యందు 22 సెంట్లు సేకరించి నిరుద్యోగులైన విద్యావంతులకు చిన్న కుటీరపరిశ్రమలు, వ్యాపారాలు చేయుటకు దుకాణసముదాయ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

సెట్కూరు ఆధ్వర్యంలో ఆటోమొబైల్ వర్క్‌షాపు ఏర్పాటుచేసి ప్రభుత్వ, ప్రభుత్వేతర వాహనాల సర్వీసింగ్ రిపేర్ చేయడం జరుగుతుంది. మోటారు మెకానిజం యందు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

నిరుద్యోగ విద్యావంతులతో ఇనుప గ్రిల్సు,ట్రస్సెస్,బయోగ్యాస్‌డూములు, సిమెంట్ పోల్సు, దూలములు తయారు చేయించి గృహనిర్మాణ పనులకు సరఫరా చేయడం జరుగుతుంది.

1989-90లో 105 మంది నిరుద్యోగ విద్యావంతులకు వృత్తులు, పరిశ్రమలలో నిపుణతకుగాను శిక్షణ ఇవ్వడం జరిగింది. టి.వి, రేడియో మెకానిజం, విద్యుత్ వైరింగ్, మోటారు రిపేర్, పైపింగ్, వెల్డింగ్ గ్రిల్ వర్క్స్ ఇతర చేతివృత్తులలో శిక్షణ ఇవ్వడం జరిగింది. 86 మంది నిరుద్యోగవంతులకు ఋణసౌకర్యం కల్పించి ఉపాధి ఏర్పాటు చేయడం జరిగింది. 208 మంది శిక్షా కార్మికులకు స్వంత శిక్షాలు సమకూర్చడం జరిగింది.

1990-91లో స్వయం ఉపాధి నిమిత్తం 350 మంది నిరుద్యోగులకు వివిధ వృత్తులందు నిపుణత సాధించుటకు శిక్షణా కార్యక్రమం, 1250 మంది నిరుద్యోగ విద్యావంతులకు ఋణసహాయం ద్వారా స్వయం ఉపాధి, స్వంత శిక్షా వధకంద్వారా 200 మంది శిక్షా కార్మికులకు స్వంత శిక్షాలను సమకూర్చడం లక్ష్యంగా వుంది.

నిరుద్యోగ విద్యావంతులకు కర్నూలు ఉపాధికల్పన శిక్షణసంస్థ(సెట్కూరు) (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, కర్నూలు) వరప్రసాదముగా వుంది.(కం)

రైతురుణాలు మాఫీచేయాలి

మిర్యాలగూడ, జూలై 1:

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రైతులకు పదివేల రూపాయల రుణాల మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందనీ, ఎటువంటి షరతులు విధించకుండా ప్రభుత్వం వెంటనే రుణాలు మాఫీ చేయాలని శాసనసభా కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు కోరారు. మిర్యాలగూడ మండల పరిధిలోని దొండవారిగూడెంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన పక్కాగృహాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ చెన్నారెడ్డి ప్రభుత్వం పేదలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంపై ఏమీ పట్టించుకోవడంలేదని విమర్శించారు.

తుఫాను ప్రాంతంలో సహాయకార్యక్రమాలలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని బాధితులకు సరైన సహాయం అందడంలేదని ఆయన ఆరోపించారు.

స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అతిథి మాట్లాడుతూ గతంలో జరిగిన గొడవల కారణంగా తగలబడిన ఇండ్ల స్థానంలో క్రొత్త పక్కా ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఆలస్యం చేస్తూ వచ్చారనీ, తాము చొరవ తీసుకొని అనేక ఇబ్బందులు ఎదుర్కొని పక్కా ఇండ్ల నిర్మాణం పూర్తి కావడానికి కృషి చేశామని ఆయన అన్నారు.

తడకమళ్ళ గ్రామపంచాయతీకి లోక్‌నాథ్ పథకంక్రింద లక్ష యాభైవేల రూపాయల నిధులు వచ్చాయని, వాటిని ఎలా ఖర్చు చేయాలో తమకు తెలియడంలేదని, తమ గ్రామంలో రోడ్లు, కరెంటు సౌకర్యాలు సరిగాలేవని ఆ గ్రామ సి.పి.ఐ నాయకుడు శ్రీ భిక్షం ఆరోపించారు.

తమ గ్రామానికి రోడ్లు మెరుగుపరచి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులను కోరారు. ఇంకా ఈ సభలో జిల్లా కార్యదర్శి శ్రీ వి.రామశర్మ తదితరులు ప్రసంగించారు.(కం)

అబలలు సబలలు కావాలి

హైదరాబాద్, జూన్ 28:

పిల్లలకు, భర్తకు సేవచేస్తూ తమకు తాము త్యాగం చేసుకుంటూ అన్నివిధాల స్త్రీలు బలహీనులు అవుతున్నారని మహిళలు సబలలుగా ముందుకురావాలని గవర్నర్ నరేమణి శ్రీమతి సుమన్ కృష్ణకాంత్ అన్నారు.

లిడ్‌కాప్ ఆధ్వర్యంలో బోడబండలోని వినాయక్‌నగర్‌లోని మైలీ సంఘంవారు నిర్వహించిన సమావేశంలో గవర్నర్ నరేమణి ప్రసంగించారు.

ఈ సమావేశానికి విచ్చేసిన హైద్రాబాద్‌జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.ఎస్.మహంతా మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలించాలని కోరారు.



ముఖ్యమంత్రి సహాయనిధికిగాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావుకు 30 వేల రూపాయల చెక్ అందిస్తున్న డి.ఎం.ఆర్. ఎల్. డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎల్. భాటియా

దినఫలం

సోమవారం 2-7-1990

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. ఆషాఢ మాసం, శు. దశమి : [illegible]. 1990 సంవత్సరం జూలై 2 సోమవారం. సోమ: శు. దశమి రా. 8-37, స్వాతి: రా. 3-11, ఉ. వర్జ్యం : 6-35 మొదలు 8-23 వరకు.

1990 సంవత్సరం జూలై 3, మంగళవారం. మంగళ: శు. ఏకాదశి: రా. 11-00, విశాఖ: పూర్తి, వర్జ్యం : ప. 9-29 మొదలు 11-17 వరకు.

మేషం : బంధువులు యింటికి రాగలరు. ఆదాయలోపం లేదు. సభామర్యాద యున్నది. ఒకానొక వ్యవహారాన అనుకూలత, ధనాగమనం, రాజకీయంగా మేలు.

వృషభం : ధనలోపం లేదు. శుభదాయకదినం. బహుదూరాన్నుండి బంధుమిత్రులు యింటికి రాగలరు. ప్రయాణంలో జాగరూకత ఎంతైనా కావాలి.

మిధునం : ఆరోగ్యవృద్ధి, సభారంగాన ప్రసిద్ధి, కార్యసిద్ధి, బాయింటు వ్యాపారానుకూలత, విద్యావేత్తలసహాయం సుఖశాంతులున్నాయి. పత్రికాధిపతులకు పాత్రికేయులకు అనుకూలమే.

కర్కాటకం : బంధువులసంబంధం నిశ్చయం కానున్నది. శుభకార్యాలోచనలున్నాయి. నూతన మిత్ర సమాగమమున్నది. సాధుసజ్జన సాంగత్యం.

సింహం : ఆదాయమున్నది. క్రితం కన్న వ్యాపారాన అనుకూలత యున్నది. రాజకీయంగా అనుకూలత యున్నది. సజ్జన సాంగత్యమున్నది.

కన్య : యత్న కార్యసిద్ధి, ఆదాయ [illegible], రాజకీయ రంగానుకూలత, విద్యారంగాన ప్రసిద్ధి. సభారంగాన ప్రసిద్ధి, మిత్రరంగాను కూలత.

తుల : 'శని' వలు విధముల లాభదాయకుడు కాగలడు, వ్యాపారరంగాన ప్రసిద్ధి యున్నది. నూతనమిత్ర సమాగమం. ప్రయాణానుకూలం.

వృశ్చికం : శ్రమకరమైనా ఒకానొక విషయాన మేలు చేకూరుతుంది. ఆదాయవృద్ధి, ఆరోగ్యమందు పెంపు. అయినవారి సంబంధం నిశ్చయంకావటం గమనింపదగిన అంశం, శ్రమించండి.

ధనుస్సు : 'శని'గ్రహం చేసే యిబ్బందిని దాటుకోవాలి. 'కోర్టు' వ్యవహారాలుంటే సానుకూలం కాగలదని గ్రహిస్తారు. ఉత్తములస్నేహం ఈ దినాన లాభదాయకం.

మకరం : పత్రికాధిపతులకు, పత్రికారంగాన శ్రమించు వారికి అనుకూలం. శుభ వ్యవహారాలను గూర్చిన చర్చలు, ఆరోగ్యవృద్ధి.

కుంభం : చాలకాలం క్రితం యిల్లు వదిలినవారు, దినాంతాన యిల్లు చేరగలరు. వ్యాపారం సాఫీగా గ్రహింపగలరు, అపూర్వ వస్తుసేకరణకు ఆస్కారం శుభదినంగానే గ్రహించాలి.

మీనం : మిత్ర సమాగమం, రాజకీయంగా అనుకూలం. ప్రభుత్వపరంగా అందవలసిన ద్రవ్యం అందటం గ్రహింపగలరు. పత్రికాధిపతులకు, పాత్రికేయులకు, పంపిణీ దారులకు అనుకూలం.

-విద్వాన్ కోటపత్యరంగయ్యశాస్త్రి

జంటనగరాలలో [illegible]

తెలుగు

పురుషోత్తముడు - వెంకటేశ, విజయలక్ష్మి, షెహనాజ్, స్వామి (నవజ్‌నగర్)
కర్తవ్యం - శాంతి, రాజేశ్వర్, మీరాడీలక్స్, మేనక, నవరంగ్, రామవేంద్ర, శ్రీరమణ, సత్యం, విమల్, లక్ష్మీకళ, శ్రీనివాస (రామచంద్రాపురం)
ప్రజలమనిషి - సంధ్య 70, రాజధాని,అమరావతి,ద్వారకామాయి
ఆడది - దీపక్,సురేష్,గంగ
నేటిరాక్షసులు - సప్తగిరి, మనోహర్, రామచంద్ర, అప్సర, వెంకటాద్రి, శీష్‌మహల్
మనసుమమత - శ్రీనివాస, శోభన, కోణార్క్, అంజలి, మీరా,శ్రీదేవి,శ్రీనివాస(ఉప్పల్), జ్యోతి(రామచంద్రాపురం)
రౌడీయిజంనశించాలి- దేవి70, ప్రశాంత్, అంబ
నాగపొర్లమి - సుదర్శన్70,సంపూర్ణ, షాదియేటర్
సిద్ధార్థ - సంధ్య35
ప్రేమప్రతిఘటన - శ్రీకృష్ణ చిత్రమందిర్(ఉప్పల్)
20వ శతాబ్దం - తారకరామ
మౌనపోరాటం - సుభాష్
కోకిల - వల్లవీడీలక్స్
అగ్గిరాముడు - శారద
జగదేకవీరుడుఅతిలోకసుందరి- ఓడియన్
మామఅల్లుడు - సుదర్శన్35
శివ - బాలాజీ
శిలాశాసనం - రామ్
నారీనారీనడుమమురారి - వెంకటేశ్వర(సలామ్‌చెరు)
ఘటన - రాధిక

హిందీ

పార్‌జీత్ - మహేశ్వరి, మంజు, శ్యామ్, తిరుమల
కసమ్‌ధందేకీ- వెంకటరమణ, రామా
ఘాయల్ - సంతోష్,అజంతా, అల్కా, సుష్మ
దిల్ - సప్న,నటరాజ్, రాజాడీలక్స్,సుమ, గీత(రామచంద్రాపురం)
ముకద్దర్‌కాబాద్‌షా - పరమేశ్వరి
తుమ్‌మేరేహో - రామకృష్ణ35
మేరాజవాబ్ - ప్యాలెస్
పోలీస్‌పబ్లిక్- ప్రతాప్, యాదగిరి
హామ్‌రాజ్ - జమ్మద్
స్వర్గ్ - ఆరాధన
ఆగ్రిదోస్త్ - లత
మైనేప్యార్‌కియా - రామకృష్ణ70, మిలన్, గోకుల్
అప్పరాజా - శ్రీ
కిషన్‌కన్హయ్యా - సూర్యజీ

ఇంగ్లీషు

హోట్‌పీపర్ - షాలిమార్, లాంబా, కమల్, రాజ్యలక్ష్మి (ఉప్పల్)
మాగ్నిఫిసెంట్ బాడీగార్డ్స్- కుమార్70, ఆనంద్
ఎమరాల్డ్‌ఫారెస్ట్ - స్టెర్లింగ్
లైసెన్స్‌టుకిల్ - సంగీత్70
[illegible] - సూర్య70
దిహిల్స్ హేవ్ "ఐ"స్ - పద్మావతి
స్పీంక్స్ - స్కైలైన్
వెల్‌కంటు 18 - సూర్య35
సీడెవిల్స్ - లైట్‌హౌస్

ఉదయంఆటలు

తెలుగు

పురుషోత్తముడు - సుదర్శన్70, రామకృష్ణ35,అమరావతి,అంబ
కర్తవ్యం - సంధ్య35,సురేష్
ఆడది - ప్రశాంత్,ఓడియన్
ప్రజలమనిషి - అజంతా,శాంతి
నాగపొర్లమి - దీపక్,లత, రాజేశ్వర్,శివ,గంగ
మనసుమమత - సుభాష్
సిద్ధార్థ - తారకరామ,శీష్‌మహల్
జగదేకవీరుడుఅతిలోకసుందరి - మహేశ్వరి,నటరాజ్, మేనక,సుష్మ
చిలిపిపెళ్లాం - సుదర్శన్35
ఘటన - విమల్
మామఅల్లుడు - కోణార్క
నారీనారీనడుమమురారి - వెంకటాద్రి,లక్ష్మీకళ,ద్వారకామాయి
నేటిరాక్షసులు - వెంకటేశ, మీరాడీలక్స్,నవరంగ్
20వశతాబ్దం - సంధ్య70,మనోహర్
మౌనపోరాటం - సత్యం
ఒకరాధఇద్దరుకృష్ణులు - సంపూర్ణ
భారతంలోబాలచంద్రుడు - వెంకటరమణ

హిందీ

ఘర్‌హోతోఐసా - జమ్మద్
కసమ్‌ధందేకీ - రాజాడీలక్స్, మిలన్, తిరుమల
అప్పరాజా - ప్యాలెస్
ప్యాసీనిగాహే - శ్యామ్
దిల్ - కుమార్70
నచ్ - పరమేశ్వరి
కహాహైతూమాన్ - ఆరాధన
చాందినీ - సప్న
స్వర్గ్ - సుష్మ
పోలీస్ పబ్లిక్ - సంతోష్

ఇంగ్లీషు

మెకన్నాస్

దిగజారుతున్న చైనా ఆర్థికవ్యవస్థ

వాషింగ్టన్, జూలై 1: [illegible] విర్పడిన తీవ్రమైన ఆర్థిక [illegible]ళం వలన కమ్యూనిస్టు సమాజం [illegible]తనే పరిస్థితికి చేరుకుందని సి.ఐ.ఎ. [illegible]న్నది.

[illegible]నా ఆర్థిక పరిస్థితిమీద సి.ఐ.ఎ. వార్షిక నివేదికను విడుదల చేస్తూ, మూడింట రెండువంతులు పట్టణ కర్మాగారాలు మూతబడటం లేదా తక్కువ ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయటం జరుగుతున్నదని సి.ఐ.ఎ. పేర్కొన్నది. ఇంకా అక్కడ పదిలక్షల మంది వ్యాపారాలు దిగజారిపోయాయని కూడా సి.ఐ.ఎ. పెర్కొడి చేసింది.

గత దశాబ్దకాలంగా పట్టణ నిరుద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. 60 నుంచి 80 మిలియన్ల శ్రామికులు దేశదిమ్మరులై తిరుగుతున్నారు.

చైనా ఆర్థికవ్యవస్థ నానాటికీ తీవ్రంగా దిగజారిపోతున్నదనీ దీనితో కఠినమైన విధానాల నుంచి తప్పుకుంటోందని సి.ఐ.ఎ. పెర్కొడించింది.

1989 జూన్‌లో జరిగిన తియాన్మన్ స్క్వేర్ హింసాకాండ వలన పర్యాటకులు తగ్గిపోవటంతో బిలియన్ డాలర్లు కంటే ఎక్కువ చైనా నష్టపోయిందని సి.ఐ.ఎ. తెలిపింది. ఈ సంఘటన వలన అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ బ్యాంకు అందించే తక్కువ వడ్డీ రుణాల్ని రద్దు చేసాయని సి.ఐ.ఎ. పేర్కొన్నది.

హాంగ్‌కాంగ్ పత్రికా నివేదికను సి.ఐ.ఎ. ప్రస్తావిస్తూ అక్కడ 600 కార్మిక అసంతృప్తి దృష్టాంతాలు జరిగాయని పేర్కొన్నది. కార్మికులు ఊహించిన వేతనాలలో 70 శాతం మాత్రమే లభిస్తున్నాయనీ, ఇంకా బోనస్‌లు లేవనీ, ఇందువలన కార్మికులకు మూడవవంతు మాత్రమే ఆదాయం లభిస్తోందని సి.ఐ.ఎ. తెలిపింది.

విదేశీ పెట్టుబడులు తగ్గిపోయాయి. గత ఏడాదికంటే నూతన పెట్టుబడుల ఒప్పందాలు 8 శాతం మాత్రమే పెరిగాయి. 8 సంవత్సరాల తరువాత సగటున 30 శాతం పెరిగాయి. అయితే ఈ పరిస్థితి నుంచి చైనా త్వరగానే కోలుకుంటుందని నివేదిక తెలిపింది.

తక్కువనీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు

ఈజిప్టు దేశంలో అంతా ఎడారి ప్రదేశం కావడంతో పాటు దాదాపు వర్షాలు లేని కారణంగా కేవలం నైలునది నీటిమీదనే ఆ దేశ వ్యవసాయ రంగం ఆధారపడి ఉండడం

ఈజిప్టు పద్ధతులు
రాఘవులు వివరణ

వలన ఆ దేశస్తులు నీటిని ఎంతో పొదుపుగా ఉపయోగించడంలో పాటు నీటిని నిమాత్రం వృధా కాకుండా కాపాడుకోవటం అక్కడి ప్రత్యేకత అని స్థానిక వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పాలూరి రాఘవులు స్థానిక "నవ వార్త" విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వాటర్ మేనేజ్‌మెంట్ అన్న అంశంపై పరిశోధన కోసం భారత ప్రభుత్వం పంపించిన ఇద్దరు శాస్త్రవేత్తలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ పి. రాఘవులుఒకరు. ఈయనతో పర్యటించిన రెండవవారు హర్యానా రాష్ట్రం నుండి ప్రొఫెసర్ ఓ.పి. దవాకర్ కూడా ఈజిప్ట్ వచ్చారని ఆయన చెప్పారు.

శ్రీ రాఘవులు ఈజిప్టుదేశంలో పక్షం రోజులు పర్యటించి ఆ దేశ వ్యవసాయ రంగంపై జరిపిన పరిశీలనలో గ్రహించిన విషయాలను ఈ ఇంటర్వ్యూలో ముచ్చటించారు. ముఖ్యంగా ఆ దేశంలో డ్రిప్, స్ప్రింక్లర్లద్వారా తమ వ్యవసాయానికి నీటిని అందజేసుకొంటారని ఆయన చెప్పారు. మనదేశంలో భూవిస్తీర్ణంలో 46 శాతం వ్యవసాయం క్రింద సాగులో ఉంటే అక్కడ 3 శాతం మాత్రమే సాగులోనున్నదని, అలాగే ఆదేశం మొత్తం విస్తీర్ణం 9,97,677 కిలో మీటర్లు ఉండగా, దీని కంతటికీ ఒక్కటైనదని పిరేనని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అలాగే భూగర్భ జలాలు లేని ప్రాంతాలన్ని ఎడారిగా ఉన్నాయన్నారు.

వీరు అవలంభిస్తున్న రెండు పద్ధతులు నీటి వినియోగ సామర్థ్యాన్ని అధికం చేసి తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించుటకు తోడ్పడతాయని ఆయన అన్నారు.

డ్రిప్పు అనే పద్ధతి, పండ్లచెట్లకు దూర దూరంగా చాళ్లలో పండించేప్రతి, చెరకు లాంటి పైర్లలో ఉపయోగపడుతుంది. ఈ పద్ధతిలో ప్లాస్టిక్ ట్యూబ్‌లు ద్వారా నీటిని పారించి మొక్కల మొదళ్ల దగ్గర చుక్కలు చుక్కలుగా నీరు పడేట్లు అమరిక ఉంటుంది. అలాగే స్ప్రింక్లర్ పద్ధతిలో నాజిల్స్ ద్వారా పైరుపై నన్నని తుంపర వర్షం (కృత్రిమ వర్షం) లాగా పడునట్లు ఏర్పరుస్తారని, ఆయన చెప్పారు. ఈ పద్ధతులు ఒత్తుగా పేసే పైర్లకు అనువుగా ఉంటుందన్నారు.

ఈజిప్టులో లభ్యమయ్యే నీరు పరిమితంగా ఉంటుందిగాబట్టి పట్టణాల్లో మురుగునీటిని పంటపొలాల్లో మురుగునీటిని వృధా చేయకుండా వ్యవసాయానికి ఉపయోగిస్తారని ఆయన చెప్పారు.

మామూలుగా పొలాల్లో మురుగు నీరు కాల్వలు త్రవ్వినందువలన 15శాతం సాగుభూమి వాటిక్రింద వృధా అవుతుంది కాబట్టి "టైల్ డ్రైన్స్" పద్ధతి కూడా కొన్నిచోట్ల వుందని చెప్పారు. ఈ పద్ధతిలో పొలాలలో ఒక మీటరు లోతులో మట్టితో చేసి కాల్చిన గొట్టాలను అమరుస్తూ వాటిని భూమిలో కప్పివుంచుతూవుంటుందని, దీనివలన భూమి అంతా మామూలుగా పైర్లు వేయుటకు వీలవుతుందని శ్రీ రాఘవులు వివరించారు.

ఈజిప్టుదేశంలో వరి, గోధుమ, మొక్కజొన్న, ప్రత్తి, చెరకు, నిమ్మ, బీన్స్‌మ్ ముఖ్యమైన పంటలని, ఆ దేశంలో పంట దిగుబడులు మనదేశం కంటె ఎక్కువగానే వుంటుందని ఆయన చెప్పారు.

మనదేశంకంటే అధిక దిగుబడికి కారణం ఏమిటని "నవవార్త" విలేకరి ప్రశ్నించగా అక్కడి వాతావరణం ఎల్లవ్పుడు చల్లగా వుంటుందని, అలాగే పంటలన్ని సర్వాధారంతో కాక పీటిపారుదల వలన పండించుటవలన ప్రకృతి బీభత్సంనుండి పంటలకు రక్షణ కలుగుతుందని, అలాగే ఎరువులను ఎక్కువగా వాడడంవల్ల పంట అమరుకున్న దిగుబడి నిస్తుందని శాస్త్రవేత్త శ్రీ రాఘవులు చెప్పారు.

విశ్వదర్శనం

పాకిస్తాన్‌లో రహస్యంగా "మహాభారత్" వీక్షణ!!

కడచిన 20 మాసాలుగా దాదాపు 70 కోట్ల మంది వీక్షకులను మైమరపింపజేస్తున్న బి.ఆర్. చోప్రాగారి "మహాభారతం" టి.వి. సీరియల్ జూలై 8వ తేదీతో ముగియబోతోంది. దేశంలోనే కాకుండా పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక వంటి ఇరుగుపొరుగు దేశాలలో కూడా ఈ సీరియల్‌కు అపారమయిన ఆదరణ లభిస్తోంది. 'షో'లే వంటి బాక్సాఫీస్ హిట్ చిత్రాలకు కూడా ఈ దేశాలలో ముఖ్యంగా ముస్లిం దేశాలలో యింత ఆదరణ లభించలేదు.

పాకిస్తాన్‌లో 'మహాభారతం' సీరియల్‌ని చూస్తున్నామని బాహాటంగా చెప్పకూడదు. మత గురువులు వొప్పుకోరు. అంతే కాకుండా పని ఎగకొట్టి టి.వి. చూస్తున్నావా అని కోప్పడతారు. ఎందుచేతనంటే పాకిస్తాన్‌లో ఆదివారం పనిరోజు. పైకి చెప్పకోలేకపోయినప్పటికీ పాకిస్తాన్‌లో ప్రతి ఆదివారం "మహాభారతం" సీరియల్‌ని చాలా ఎక్కువ సంఖ్యలోనే జనం చూస్తున్నారు. రావల్పిండి వరకు పాకిస్తాన్ టి.వి.లలో దూరదర్శన్ ప్రసారం చక్కగా వస్తుంది.

బ్రిటన్‌లోని భారతీయులు కూడా శని, ఆదివారాలలో బి.బి.సి ద్వారా "మహాభారతం" సీరియల్‌ని వీక్షిస్తున్నారు. బ్రహ్మాండమయిన సెట్టింగులు, కనులకు మిరుమిట్లు గొలిపే కాస్ట్యూమ్స్, భారీ ఇంగ్లీషు చిత్రాల స్థాయిలో వుంటున్న యుద్ధ సన్నివేశాలు పాకిస్తానీలను ఎంతగానో ఆకట్టుకొంటున్నాయి. లండన్‌లోని యువ భారతీయులకు ఈ సీరియల్‌లోని కాస్ట్యూమ్స్ గాడీగా వుంటున్నారుట! సన్నివేశాలలో గాని, సెట్‌అప్‌లో గాని కళాత్మకత లోపించినదని ప్రఫుల్లమహంతి అనే రచయిత, చిత్రకారుడు లండన్‌లో వ్యాఖ్యానించారు.

హిందూ ఇతిహాసానికి ఒక ముస్లిం సంభాషణలు వ్రాశారన్న సంగతి తెలిసి పాకిస్తానీయులు విస్మరపోయారుట! కాగా సీరియల్‌లో స్క్రిప్టు చాలా ఉత్తమ స్థాయిలో వుందని బ్రిటన్‌లో వీక్షకులు అంటున్నారు. వీరు నైతిక విలువల గురించి, యుద్ధం గురించి పట్టించుకోవడం లేదు. అయినా ఏదో ఒక విధంగా సీరియల్‌ని చూస్తున్నారు. చాలామంది వి.సి.ఆర్.తో రికార్డు చేసుకుని వీలు చిక్కినప్పుడు వీక్షిస్తున్నారు. "మహాభారతం" వచ్చినప్పుడు నేను టీ త్రాగుతూ వుంటాను, మా ఆవిడ వంట యింట్లో వుంటుంది. అందుచేత వి.సి. ఆర్.తో రికార్డు చేసి ఆ తరువాత చూస్తుంటాము. ఒక భారతీయ పుస్తక ప్రచురణకర్త పేర్కొన్నారు.

బ్రిటన్‌లోని వీక్షకులకు ఈ సీరియల్‌లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదు. "ది టెన్ కమాండ్‌మెంట్స్" వంటి బైబిల్ కథలు యింత కన్నా గొప్పగా వచ్చాయని వారు అంటున్నారు. అదికాకుండా పీటర్ బ్రూక్స్ తీసిన "మహాభారతం" బ్రిటిష్ టి.వి.లో ముందుగా ప్రసారం కావడంతో చోప్రా గారి సీరియల్‌మీద అక్కడ ఆసక్తి తగ్గిపోయింది. లాహోర్‌లో స్థిరపడిన మాజీ నవాబు ఒకరు "మహాభారతం" సీరియల్‌ని క్రమం తప్పకుండా చూస్తున్నారు. రామాయణం సీరియల్‌ని కూడా ఆయన అంత వీక్షణగానే చూశారుట. రావల్పిండిలోని ఒక యువ మెకానిక్ ప్రతి ఆదివారం మహాభారతం చూసి గాని షాపును తెరవడం లేదు. "మరో ఇతిహాసాన్ని దూరదర్శన్ వారు ఎప్పుడు ప్రసారం చేయబోతున్నారు?" అని అతడు అడుగుతున్నాడు!

అన్నిటికంటే ఆశ్చర్యం ఏమిటంటే పాకిస్తాన్‌లోని ఒక సి.ఐ.డి. అధికారి ఒక భారతీయ విలేకరి దగ్గరకు వెళ్లి "మహాభారతం ప్రతి ఒకటి ఉంటే యివ్వమని అడిగారుట!" ఎందుకంటే అది చదివిన తరువాత సీరియల్‌ని తేలికగా అర్థం చేసుకోవచ్చునని ఆయన సమాధానమిచ్చాడుట!

సముద్రం మింగిన ఊరు!

పసిఫిక్ మహాసముద్రం ఒక గ్రామానికి గ్రామాన్నే కబళించి వేసింది. మెక్సికో దక్షిణ కోస్తాలో 300 మంది మత్స్యకారులు నివశిస్తున్న క్వాజిని క్యూలపా అనే గ్రామం పసిఫిక్ సముద్రం పొంగడంతో సముద్ర గర్భంలో కలిసిపోయింది. అయితే మత్స్యకారులు అలల దూకుడును బట్టి రానున్న ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవడంతో ప్రాణనష్టం తప్పిపోయింది.

నేపాల్‌లో మతమార్పిడులు: ఆర్.ఎస్.ఎస్. ఆందోళన

నాగపూర్, జూలై 1: ప్రపంచంలోని ఒకేఒక హిందూ రాజ్యమైన నేపాల్‌లో మతమార్పిడులకు అవకాశాలు సుగమం కావడంపట్ల రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.వి.శేషాద్రి ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ప్రజాస్వామ్యం వెలకొనడంవల్ల హర్షం వ్యక్తం చేస్తూ రాగల పరిణామాలపట్ల శ్రద్ధ వహించవలసిందిగా ఆయన నేపాల్‌ను హెచ్చరించారు.

మత మార్పిడులు చేసినందుకు ప్రస్తుతం జైలు జీవనం గడిపి విడుదలైన 62 మంది క్రైస్తవ ఖైదీల విడుదలకు అంతర్జాతీయ క్రైస్తవ సంఘం చేసిన ప్రయత్నాలను శ్రీ శేషాద్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రస్తుతం అక్కడ మత మార్పిడులు చట్టరీత్యా నిషిద్ధం. క్రైస్తవులు కేవలం తమ మతాన్ని పాటిస్తున్నారని అంతర్జాతీయ సంఘం చేసిన అభ్యర్థనను నేపాల్ ప్రజాస్వామ్య ప్రభుత్వం మన్నించింది.

"పాశ్చాత్య సామ్రాజ్యవాదుల చేతిలో నాలుగురకాల సైనిక విభాగాలున్నాయి. షదాతి, నావిక, వాయుదళాలతోపాటు 'చర్చి' వాళ్లవదిగా వ్యవహరిస్తుంది. ఇది మిగిలినవి ముందుకు పోవడానికి అడ్డంకులు తొలగించి మార్గం సుగమం చేస్తుంది" అని ప్రముఖ గాంధేయవాది జోసెఫ్ కోర్నెలియస్ కుమారప్ప చెప్పిన పలుకులు ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. భారత సరిహద్దు రాష్ట్రాలలో పెచ్చుపెరిగిన మతమార్పిడులను కూడా ఆయన ప్రస్తావించారు. బర్మాలో కరేన్ గెరిల్లాలను క్రిస్టియన్లు ఇస్తున్న సాయుధ, ఆర్థిక 'మూర్తి' ఎటువంటిదని ఆయన ప్రస్తావించారు.

ఖాట్మాండు జమామసీదుఇమామ్ నాయకత్వంలో ముస్లిం ప్రతినిధి బృందం ఒకటి నేపాల్ ప్రభుత్వానికి 14 సూత్రాల డిమాండ్ పత్రాన్ని ఒక దాన్ని సమర్పించింది. ఇది పాకిస్తాన్ నిర్మాత జిన్నా గతంలో సమర్పించిన దానికి నకలు వంటిదని శ్రీ శేషాద్రి పేర్కొన్నారు. గోహత్యనుండి ఆనేకం వారు మతపరమైన హక్కులుగా చెప్పుకుంటారని ఆయన అన్నారు.

వీటివల్ల దేశంలో 'మైనారిటీ-మెజారిటీ' వర్గాలన్న వీలికలు రాగలవని ఆయన నేపాల్‌ను హెచ్చరించారు. పొరుగుదేశాల అనుభవం నుండి నేపాల్ గుణపాఠం నేర్చుకోగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఫుట్‌బాల్ కోచ్ కారు అపహరణ

మిలన్, జూలై 1: వశ్చిమ జర్మనీ ఫుట్‌బాల్ కోచ్ ఫ్రాంజ్ బెకెన్‌బార్‌కి చెందిన ఒక మెర్సిడెస్ కారును గతవారం ఎవరో అపహరించుకుపోయారని అధికారులు నేడు తెలిపారు.

శ్రీ బెకెన్‌బార్ భార్య శ్రీమతి సిబిల్ మరొక మహిళతో కలిసి బజారులో వస్తువులు ఖరీదు చేస్తూ ఉండగా మిలన్‌లో ఈ దొంగతనం జరిగిందని, దీనికి సంబంధించి ఇంత వరకు ఎటువంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు.

ఓజోన్ ఒప్పందానికి భారత్ తిరస్కారం

లండన్, జూన్ 30: నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి పారిశ్రామిక దేశాలు ఖచ్చితమైన హామీని ఇవ్వనట్లయితే "ఓజోన్ రక్షణ ఒప్పందం"పై సంతకం పెట్టేది లేదని భారతదేశం స్పష్టం చేసింది. ఓజోన్ అంతర్జాతీయ సదస్సులో అభివృద్ధి చెందని దేశాలకు భారతదేశం నాయకత్వం వహిస్తున్నది.

ఓజోన్ పొరకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవటానికి ఉపయోగపడే విధంగా అంతర్జాతీయ నిధి ఏర్పాటు గురించి శుక్రవారం ఒక ప్రకటన వెలువడగలదని సదస్సు ప్రతినిధులు భావిస్తున్నారు.

ఓజోన్ పొరకు నష్టం కలిగించే క్లోరో ఫ్లూరోకార్బన్స్ (సి.ఎఫ్.సి) ప్రత్యామ్నాయాలను కొనుగోలు చేయటానికి భారతదేశం ఇష్టపడటంలేదు. స్వయంగా తయారు చేసుకోవాలనేది భారత్ ఆకాంక్ష.

తమకు నగదు సాయంతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ఇచ్చినట్లయితే దాని ద్వారా ముందుకు పోతామని, కానీ డబ్బు మాత్రమే ఇస్తే రుణగ్రస్త దేశంగా మిగిలిపోతామని భారత పర్యావరణశాఖ మంత్రి శ్రీమతి మేనకాగాంధీ పేర్కొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం ప్రైవేట్ పరిశ్రమ అని, అది కొన్ని చట్టాలకు లోబడి వుంటుందని పశ్చిమ దేశాలు పేర్కొంటున్నాయి.

కానీ చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ వివరణతో సంతృప్తి చెందలేదు. ఈ ఒప్పందం "పర్యావరణ వలసవాదం"గా మిగిలిపోగలదని వారు భావిస్తున్నారు.

సి.ఎఫ్.సి ఉత్పత్తులు రాబోయే 25 సంవత్సరాలలో 10 వేల టన్నులమండి 1 లక్ష టన్నులకు విస్తరించగలదని భారతదేశం భావిస్తున్నది.

ఈ సదస్సుకు హాజరైన 56 దేశాలలో భారతదేశం, చైనా ఒక అవగాహనకు వచ్చాయి.

ఇరుదేశాల అత్యధిక జనాభాను కలిగి వేలటన్నుల రసాయనాలను ఉత్పత్తి చేస్తున్నాయి. సి.ఎఫ్.సి ఉత్పత్తిని, వినియోగాన్ని అరికట్టేయడానికి ఇరుదేశాలు సహకరించుకుంటాయి. శుక్రవారంతో ముగిసే ఈ సదస్సులో పాల్గొన్న దేశాలు కూడ సి.ఎఫ్.సి ఉత్పత్తి విషయంలో ఒక ఒప్పందానికి రాగలవు.

వాణిజ్యవీధి

చిన్నపెట్టుబడిదార్లపట్ల యూనిట్ ట్రస్టుశ్రద్ధ

బొంబాయి, జూలై 1: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (యు.టి.ఐ.) చిన్నపెట్టుబడిదారులపట్ల శ్రద్ధ వహిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులను విరుత్సాహపరుస్తోంది. కార్పొరేట్ పెట్టుబడిదారులకు విక్రయించే యూనిట్లపై యిచ్చే కమిషన్‌ను 0.5 శాతం నుండి 0.25 శాతానికి తగ్గించింది. కార్పొరేట్‌రంగం నుండి యూనిట్ ట్రస్ట్ యూనిట్లకు పెద్దగా డిమాండ్ వుంది. అయినప్పటికీ కమిషన్ శాతం తగ్గించారు.

నగలదుకాణాలు బంద్

బంగారం, వెండిలపై అమ్మకం పన్ను పెంపుదలకు నిరసనగా మహారాష్ట్రలో బంగారు, నగలవర్తకులు మూడురోజుల బంద్ పాటిస్తున్నారు.

బంగారం, వెండిపై అమ్మకం పన్నును 1 శాతం నుండి 2 శాతానికి పెంచారు. సర్‌ఛార్జి, టర్నోవర్ టాక్స్‌లతో మొత్తం పన్నులు 3.5 శాతానికి పెరిగాయి. అమ్మకం పన్ను పెంపుదలకు నిరసనలో వ్యాపారులతో పాటు స్వర్ణకారులు కూడా గొంతుకలిపారు. అయితే మహారాష్ట్ర ప్రదేశ్ సువర్ణకార్ సంఘ్, ముంబయి సువర్ణకార్ సంఘ్ బంద్ పిలుపు యివ్వలేదు.

టీ ఎగుమతుల పెరుగుదల

1989 ఉత్తరార్థంలోనూ, 1990 పూర్వార్థంలోనూ తేయాకు ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తేయాకు ఎగుమతులు పెరుగుతాయని భావిస్తున్నారు.

1988-89 లో 157.9 మిలియన్ టన్నుల తేయాకు ఉత్పత్తి కాగా 1989-90 లో యీ ఉత్పత్తి 160.4 మిలియన్ టన్నులకు పెరిగింది.

లార్సన్ అండ్ ట్యూబ్రో డిబెంచర్ల ఇష్యూ 640 కోట్లకు తగ్గింపు

బొంబాయి, జూలై 1: భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు (ఐ.డి.బి.ఐ.) తో సంప్రతించి, వివాదాస్పదమైన మెగా డిబెంచర్ ఇష్యూను రు.820 కోట్ల నుండి రు.640 కోట్లకు తగ్గించడానికి లార్సన్ అండ్ ట్యూబ్రో డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌వారి గ్యాస్‌క్రాకర్ ప్రాజెక్టుకు యివ్వదలచిన సబ్సిడీల నిరసితి (రు.600 కోట్లకు పైగా) రద్దు చేసేందుకు డైరెక్టర్ల బోర్డు నిర్ణయించడంతో మెగా డిబెంచర్ల ఇష్యూ మొత్తమును తగ్గించడం జరిగింది. రు.85లు డిబెంచర్లు తీసుకోదలచిన వారికి యింకొకసారి పిలుపునిస్తారు. దరిమిలా డిబెంచర్ల ఇష్యూను మూసివేస్తారు.

ఇంతవరకు కంపెనీ రు.410 కోట్లు సేకరించింది. పబ్లిక్ సబ్‌స్క్రైబర్లకు యిచ్చే డిబెంచరు విలువ రు.300 బదులు రు.235లు వుంటుంది. ఈ డిబెంచరును తుదకు 4 ఈక్విటీషేర్ల క్రింద మార్చుకోవచ్చు.

మెగా డిబెంచర్ ఇష్యూ మొత్తమును రు.640 కోట్లకు తగ్గించడాన్ని సుప్రీం కోర్టు, మద్రాసు హైకోర్టు ఆమోదించవలసివుంది. రెండు కోర్టులలో రెండు దరఖాస్తులు అపరిష్కృతంగా వున్నాయి.

న్యూఢిల్లీ, జూలై 1: కేంద్ర ప్రభుత్వం వాణిజ్య, పారిశ్రామిక, ద్రవ్య విధానాలను సమీక్షిస్తోంది. ఆర్థిక వ్యవస్థలోని అసమానతలను తొలగించడం ఈ సమీక్ష లక్ష్యం.

యూనిట్ రేట్లు

బొంబాయి, జూలై 1: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వివిధ పథకాల క్రింద యూనిట్ల అమ్మకం, తిరిగి కొనుగోలు రేట్లు నేడు, రేపు క్రింది విధంగా వున్నాయి.

స్కీము	అమ్మకం ధర	తిరిగి కొనుగోలు ధర
యూనిట్ స్కీం 1964 (ఎక్స్‌ట్రా స్పెషల్ అవర్)	13.75	13.00
యూనిట్ స్కీము 1971 (యుఎల్ ఐఎ)	12.00	11.60
సిఆర్‌టిఎస్1981	109.00	105.00
సిఐఎస్1983	10.90	10.60
సిజిఎస్1986	10.00	---
పిజిఎస్1987	100.00	---
జిఐయుఎస్1986	----	101.00
జిఐయుఎస్1987(1)	----	10.10
జిఐయుఎస్1987(2)	----	101.00

జూన్ 28 నాటికి మాస్టర్ షేర్ నికర విలువ రు. 28.75లు.

లక్ష్యాలను సాధించిన రాయలసీమ బ్యాంక్

యర్రగొండపాలెం, జూలై 1: (నవవార్త): ఎర్రగొండపాలెం మండల అమాని గుడిపాడుకు చెందిన రాయలసీమ గ్రామీణ బ్యాంకు 1989-90కి రు. 33.55 లక్షల డిపాజిట్ సేకరించి, రు. 60.6 లక్షల ఋణాలను పంపిణీ చేసి తన లక్ష్యాలను సాధించిందని, 1990-91కి గాను రు. 40 లక్షల డిపాజిట్‌ను సేకరించాలని, రు. 30 లక్షల ఋణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు బ్రాంచ్ మేనేజర్ శ్రీ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. పుల్లల చెరువు శాఖ

రాయలసీమ గ్రామీణ బ్యాంక్ పుల్లల చెరువు శాఖ 1989-90కి నిర్దేశించిన ఆర్థిక పరమైన లక్ష్యాలను అధిగమించిందని, ఇందులో 32 లక్షల డిపాజిట్ సేకరణకు 35 లక్షలు, రు. 43 లక్షల ఋణ సౌకర్యానికి 52 లక్షల మేర అప్పులు యిచ్చామని బ్రాంచి మేనేజర్ శ్రీ ఎన్.కె. లక్ష్మీ తెలిపారు.

1990-91లో 53.47 లక్షల మేర వివిధ రంగాలలో అప్పు లివ్వనున్నట్లు, 41 లక్షల మేర డిపాజిట్స్ సేకరించాలని, లక్ష్యముగా నిర్ణయించారని; శ్రీ లక్ష్మీ తెలిపారు.

పి.ఎన్.బి కాపిటల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఎం.కె. మీనన్ రు. నెల 6న బాధ్యతలు స్వీకరించారు.

ట్రాన్స్‌వరల్డ్ లీజింగ్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు 107 కోఠీ
ఎపార్ట్‌మెంట్స్ లేగంపేట, హైదరాబాద్
ట్రాన్స్‌వరల్డ్ లీజింగ్ లిమిటెడ్ సభ్యులకు

కంపెనీ నోటీసు

1-6-1990 తేది నుండి 5(ఎబి) సంవత్సరాలకు బోర్డు వైస్-డైరెక్టరుగా శ్రీ ఎం.రామా పరెడ్డి నియామకం మరియు వారికి చెల్లించవలసిన జీతం ఆమోదించుటకు కంపెనీ 1956 చట్టం 198 మరియు 269 సెక్షన్ ప్రకారం మరియు ఇతర వర్తించే నిబంధనల ప్రకారం కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తుచేయవలసియున్నారని కంపెనీ 1956 చట్టం 640-బి సెక్షన్‌ననుసరించి ట్రాన్స్‌వరల్డ్ లీజింగ్ లిమిటెడ్ సభ్యులకు ఇందు మూలమున తెలియజేయడమైనది.

(బోర్డుఉత్తర్వుప్రకారం)
(ట్రాన్స్‌వరల్డ్ లీజింగ్ లిమిటెడ్)
హైదరాబాద్. వై.పి.ఆర్.రెడ్డి,
తేది 6-6-90. మేనేజింగ్ డైరెక్టర్.

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నం.CW/148/WV/4431 తేదీ:27-6-90

ఈ క్రింద గల పనులకుగాను సీలువేసిన కవర్లలో రేటు పద్ధతిమీద ఓపెన్ టెండర్లు 25-7-90వాడు మ.1 గంటవరకు ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ	ధరావత్తు సొమ్ము డిపాజిట్
1.	Supplying and stacking on Railway ground hand or machine broken hard stone ballast 40mm gauge at the locations as mentioned below on KZJ-PTKP-Section and leading the ballast into track by head loads with Royalty seignorage etc.		
	1. at Uppal Yard-OTY-600m3	1,24,200/-	3,105
	2. at Jammikunta Yard QTY-530m3	1,09,710/-	2,7[illegible]

1. ప్రతి పనికీడానికీడ ఒక విడివని.
2. టెండరు డాక్యుమెంట్లలోని 14వ పేజీలో 11(6) అంశం ప్రకారం మరియు కాంట్రాక్టుల నిబంధనల క్రింద అవసరమైన విధంగా కంట్రాక్టులను మూడు డాడీలోవుంచి, సీలువేసి టెండరుదారులు దాఖలుచేసిన లేదిక్షణంలో అవర్లు తిరస్కరించబడును.

ప్రతిటెండరు ఫారమువకు 106.05 (ఒకవందా ఆరు రూపాయలు పైసలు మాత్రం)లను దక్షిణమధ్యరైల్వేపైగల ఏ రైల్వేస్టేషన్ వద్దనైనా లేదా చీఫ్ క్యాషియర్(పే), సికింద్రాబాద్ వారికిగాని చెల్లించి పొందిన నగదురసీదు కార్యాలయంనందు పొందుపర్చవలెను. సరావరి చెల్లింపులు ఈ కార్యాలయంలో అంగీకరించబడవు మరియు ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

3. ధరావత్తు జతపరచని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
4. టెండరుఫారములు 23-7-90 వాడు సా.5-00 గం. వరకు పొందవచ్చును. టెండర్లు ఈ క్రింది సంతకందారు కార్యాలయంనందు 25-7-90 వాడు మ.3 గంటలకు తెరువబడును. టెండర్లు తెరుచునపుడు హాజరుకాదలచిన పక్షంలో వోడరుకావచ్చును.

(సం)డివిజినల్ రైల్వేమేనేజర్/వర్క్స్
దక్షిణమధ్యరైల్వే, సికిం

PUB 201/90-91

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నం.CW/148/WV/4446 తేది:26-6-90

వాడి-సికింద్రాబాద్ సెక్షన్‌మీద ఈ క్రింది పనులుచేయుటకు 8-8-90 వాడు మ. 1-00 గంట వరకు ఓపెన్ సీల్డు టెండర్లు ఐటంరేటు పద్ధతిమీద ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	రైల్వేస్పెసిఫికేషన్లకు సరిసమానంగా 50 ఎం.ఎం.(2") గేజ్ (రాయల్టీఛార్జులు మరియు పన్నులతోచేరి)గల చేతితోగాని, యంత్రంనపయోగించిగాని వసులగొట్టబడిన గట్టిరాతికంకరను సరఫరాచేసి రైల్వే స్థలం మీద పేర్చుట, ఇంజనీరు ఇన్‌చార్జ్‌చే సూచించిన ప్రకారం పట్టాలపొడువునా, పట్టాలమధ్యలో వేయుట, ప్రోగుపెట్టుట తోసహా		
I)	మాళ్ళవల్లి మరియు విట్టాపూర్ స్టేషన్ యార్డులో సరిమాణం4,000M3	4,40,000/-	10,000/-
II)	మాల్‌కేడ్‌రాజా మరియు సీరంస్టేషన్‌యార్డులో సరిమాణం 3500M3	4,20,000/-	10,000/-

గమనిక:
1. పైనచెప్పిన పనులు దేనికదే ఒక విడి టెండరు.
2. టెండర్లతోపాటు పైనగల పనులకు ఒక్కొక్కదానికి గట్టిరాతికంకర నమూనాలను 3 నాజాబాడీలో అందజేయవలెను. లేదిక్షణంలో టెండర్లు తిరస్కరించబడును.
3. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. ప్రతి టెండరుఫారం ఖరీదు రూ. 266-15 (రెండువందల అరువది ఐదు రూపాయలు పదిహేను పైసలు)లను దక్షిణమధ్య రైల్వేపైగల ఏదేని స్టేషన్‌మాస్టర్‌కుగాని

సైన్స్-సైన్స్

తల వెంట్రుకలు నెరిసిపోకుండా ఉసరిక కాయలు!

జుట్టు తెల్లబడిపోవడం వయసు ప్రభావమే. ముసలితనం వచ్చేకొద్దీ తలవెంట్రుకలు నెరవడం మామూలే. అయితే అతిచిన్న వయస్సులో కూడా చాలమందికి తెల్లవెంట్రుకలు వచ్చేస్తాయి. ఈ అకాలపలితరోమాల గురించి లెంగపడేవారు చాలమందే ఉన్నారు.

జుట్టు నల్లగా నిగనిగా మెరియడానికి తైలగ్రంధులు కారణం. వీటినే సీబేసియస్ గ్రంధులని శాస్త్ర పరిభాషలో పిలుస్తున్నారు. వీటినుంచి వెలువడే సీబమ్ కారణంగా వెంట్రుకలు నునుపుగా, మృదువుగా మిలమిలమని మెరుస్తూ ఉంటాయి. నల్లగా వెంట్రుకలు ఉండడానికి కూడా [illegible] సీబమ్ కారణమని చెప్పుకోవాలి. కారణాంతరాల చేత సీబమ్ [illegible] స్రవించకపోతే జుట్టు రిరుసుకుపోయి తెల్లబడవచ్చు. సరియైన [illegible]లు లభ్యం కాకపోతే సాధారణంగా ఇలా జరుగుతుంది. వెంట్రుకలు [illegible]నికి ఇది ఒక కారణం మాత్రమే. ఇంకా ఎన్నో ఉన్నాయి. [illegible] ముఖ్యమైనవి...

[illegible]నసిక వ్యధ: రకరకాల కారణాల వల్ల మానసికంగా ఆందోళనకు, [illegible]కానికి గురైతే వెంట్రుకలు నెరిసిపోవచ్చు.

[illegible]షణం : సరైన పోషణ లేక తరుచూ ఆకలి బాధలకు [illegible]తూ ఉంటే కూడా తెల్ల వెంట్రుకలు రావచ్చు.

[illegible]లోపం : బి-విటమిన్‌ల కాంప్లెక్స్ లోపిస్తే జుట్టు త్వరగా [illegible]ందని వైద్యులు అంగీకరిస్తున్నారు.

[illegible]షకాలు. [illegible]లావం : ఐరన్, కాపర్, అయోడిన్ అయాన్‌లు [illegible] బడిపోవడం ఖాయం.

[illegible] ఎప్పుడూ ఉండే జలుబు, విషజ్వరాలు, రక్త [illegible]టి వ్యాధులు కూడా వలితశేశాలకు మూల [illegible]

[illegible]ర్ల వాడకం : ఈ వాడకం మితిమీరితే [illegible]

[illegible]లోపాలు : అనువంశ[illegible] వ్యాధుల వల్ల కూ[illegible] 5.2 [illegible]ంట్రుకలు రావచ్చు. అ[illegible] మొత్తం రాలిపోయి [illegible] కూడా రావచ్చు.

ఇవి వెంట్రుకలు తెల్లబడడానికి గల కొన్ని కారణాలు. ఈ కారణాలలో ఒక్క దానివల్ల కాని, అంతకు మించిన వాటివల్ల కాని జుట్టు నెరిసిపోవచ్చు. వృద్ధాప్యం దీనికి మరింతగా వంతపాడుతుంది.

జుట్టు నెరవకుండా ఉండాలంటే సంతులితాహారం అవసరం. రోజుకు 10 మి.గ్రా. పాంటోథీనిక్ ఆమ్లము, 100 మి.గ్రా. పారా-అమైనో బెంజాయిక్ ఆమ్లము, 2000 మి.గ్రా. ఇనోసిటాల్ అవసరము. ఈస్ట్ కణాలను సేవించడం అత్యుత్తమం. తాజా కూరగాయలు, ఆకుపచ్చని ఆకు కూరలు, క్యారట్‌లు వక్కానికి వచ్చిన వెంట్రు తెల్లవెంట్రుకలు రాకుండా నిరోధిస్తాయి.

ఇండియన్ గ్రాస్ చెర్రీ అంటే మన ఉసరిక కాయ వెంట్రుకలను నల్లబరచడంలో నెంబర్ ఒన్ అనిపిస్తుంది. ఈ కాయను ముక్కలుగా కోసి నీడలోనే ఎండబెట్టి కొబ్బరినూనెతో కలిపి మరిగించి నల్లటి చూర్ణాన్ని తయారుచేసి తెల్ల వెంట్రుకలకు రాసుకుంటే అతిత్వరలోనే వెంట్రుకలు నల్లబడతాయి. నిగనిగా మెరుస్తాయి కూడా. ఉసరికను తరచూ సేవించడం చాల మంచిది. ఇందులో కావలసినంత సి-విటమిన్ ఉంటుంది.

గోరింట పొడిని కొబ్బరినూనెలో మరిగించి నల్లటి చూర్ణం చేసి తెల్ల వెంట్రుకలకు పట్టించుకుంటే కూడా నల్లబడుతుంది. గోరింట ప్రభావం కన్నా ఉసరిక ప్రభావం ఎక్కువని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి.

ఉసరికలో విలువైన పోషకాలు ఉండడం వల్ల దీనిద్వారా కేశ సంపదను కాపాడుకోగలగడం చాల తేలిక అవుతుంది.

డాక్టర్ బాబు

మెర్సీ సేవలు భారత్‌కు అవసరం- భక్తచరణ్

న్యూఢిల్లీ, జూలై 1:

క్రీడారంగంలోని కేంద్రప్రభుత్వం అందించే క్రీడా అత్యుత్తమ అవార్డు 'అర్జున'ను తనకు ఇవ్వనందుకుగాను అథ్లెటిక్స్‌నుండి 'రిటైర్' అవుతున్నట్లుగా ప్రకటించిన మెర్సీకుట్టన్‌కు తన నిర్ణయాన్ని మరోసారి పునర్విచారించమని మార్చుకోవలసిందిగా కేంద్ర క్రీడలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భక్తచరణ్‌దాస్ కోరారు.

భారత అథ్లెట్లలో మంచిపేరున్న మెర్సీకి ముందు ముందు ఎంతో భవిష్యత్తు వుందని, బంగారం వంటి తన క్రీడాప్రతిభకు స్వస్తిపలకడం అంత మంచిది కాదని ఆయన మెర్సీకుట్టన్‌కి విజ్ఞప్తి చేశారు.

త్వరలో జరుగనున్న బీజింగ్ ఆసియా క్రీడలలో మెర్సీ భారత్‌కు ఎదురాలు సాధిస్తుందని భారత్ అథ్లెటిక్ అధికారులు అంచనా ఎంతో ఆసలు పెట్టుకున్నారని, అలాంటి తరుణంలో అసమ అథ్లె[illegible]స్‌కు గుడ్‌బై చెప్పడం సవ్యమైనదా కాదు, భారత క్రీడారంగానికి అసమ[illegible] ఇలా ఎంతో అవసరమున్నా[illegible], అందువల్ల ఏమైనా నిర్ణయం మార్చుకోవాలని ఆయన మెర్సీకుట్టన్‌కి సూచిస్తూ ఒక లేఖలో పేర్కొన్నారు.

అయితే ఎన్నో ఘనవిజయాలు సాధించిన మెర్సీకి 'అర్జున్' అవార్డు ఎందుకియ్యలేదో అన్న విషయాన్ని మాత్రం ఆయన ప్రస్తావించలేదు.

ఆగ్రా అల్లర్లు 'రాజకీయకుట్ర'

న్యూఢిల్లీ, జూలై 1:30:

ఆగ్రాలో జరిగిన అల్లర్లు కేంద్రప్రభుత్వం ప్రత్యేక ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికి జరిగిన "రాజకీయకుట్ర" పతితేనని ఆగ్రా పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రైల్వే సహమంత్రి శ్రీ అజయ్‌సింగ్ ఆరోపించారు.

ఆగ్రాలో సంభవించిన అల్లర్లకు జనతాదళ్‌లోని అసంతృప్తివర్గాలు, కాంగ్రెస్ (ఐ), భారతీయ జనతాపార్టీ కారణమని ఆయన శనివారంనాడు విలేకరుల సమావేశంలో విమర్శించారు.

జాట్ కులస్థుడైన, ఆగ్రా పార్లమెంటు సభ్యుడైన తనను, తద్వారా కేంద్రప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికి కుట్ర జరిగిందని శ్రీ అజయ్‌సింగ్ విమర్శించారు. అయితే ఈ 'కుట్ర' వివరాలు ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని శ్రీ సింగ్ అన్నారు.

పర్యావరణ పోరాటం రౌత్రాయ్‌తో కాదు...పి.పి.తోనే!

పరిసర వాతావరణ పరిరక్షణకు పదేళ్ళ క్రితం కేంద్ర ప్రభుత్వంలో ఒక పర్యావరణ శాఖను ఏర్పాటు చేసినా నిన్న మొన్నటివరకూ అది ఎందుకూ పనికి రాని శాఖగానే వుంటూ వచ్చింది. పాలకపక్షం అంగీకరించిన ప్రాజెక్ట్‌లకు రబ్బరు స్టాంపులు వేయటం, అనుమతించని వాటికి కుంటిసాకులు చెప్పటం ఆశాఖ చేస్తూవచ్చిన పని.

పనికిమాలిన శాఖ అనే వుద్దేశంతోనే ప్రధాన మంత్రి ఆ శాఖను సహాయ మంత్రి శ్రీమతి మేనకా గాంధీకి స్వతంత్రంగా నిర్వహించమని అప్పగించి వుండవచ్చు. అయితే మేనకా గాంధీ ప్రధాని అంచనాలకు మించి పోయారు. పరిసరవాతావరణ పరిరక్షణకు సంబంధించిన చట్టాలన్నిటినీ కచ్చితంగా అమలు జరుపటానికి పూనుకున్నారు. పర్యావరణ సంరక్షణ, జలకాలుష్య నివారణ చట్టాలలోని లోపాలను సవరించటానికీ, పర్యావరణ కేసుల సత్వర విచారణకు ప్రత్యేక కోర్టులు స్థాపించటానికీ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మోటారు శకటాలు సృష్టించే కాలుష్యాన్ని నివారించటానికి 1989 మోటారు శకటాల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయటానికి చర్యలు తీసుకున్నారు. ఈ విషయంలో ఆమె ఉపరితల రవాణా మంత్రి శ్రీ ఉన్ని కృష్ణన్ అడ్డుపడ్డా లెక్కచేయలేదు.

ఉపరితల రవాణా మంత్రిగా ఈ చట్టం అమలును సవరించాలని అభిప్రాయపడిన ఉన్నికృష్ణన్ చివరికి ప్రధానికి ఫిర్యాదు చేశారు. ఆ తరువాత ప్రధాని సమక్షంలో జరిగిన సమావేశంలో శ్రీ ఉన్నికృష్ణన్ శ్రీమతి మేనకా గాంధీ దాటికి తోకముడుచకతప్పలేదు. మోటారు శకటాలను ఫాక్టరీ వదలకముందే తనిఖీ చేయటం జరుగుతుందనీ, ఆశకటాలు పరిమితికి మించి పొగవదలితే చర్య తీసుకోవటం జరుగుతుందని శ్రీమతి గాంధీ ఉత్పత్తిదార్లను హెచ్చరించారు.

ట్రక్, లింకా, డ్యూక్స్ లెమనేడ్ వంటి బ్రామినేటెడ్ వెజిటబుల్ ఆయిల్ లను వినియోగించే కూల్ డ్రింక్‌లపై ఆంక్ష విధించే సందర్భంగా ఆమె అప్పట్లో ఆరోగ్య శాఖ మంత్రిగా వున్న ప్రస్తుత పర్యావరణ మంత్రి శ్రీ నీలమణి రౌత్రాయ్‌తో ఘర్షణ పడవలసివచ్చింది. ఈ రకం కూల్ డ్రింక్‌లను ఈ సంవత్సరం మార్చి నుంచి నిషేధించటం జరుగుతుందని ప్రభుత్వం క్రిందటి సంవత్సరమే ఉత్పత్తిదారులకు తెలియచేసింది. అయితే నాటి ఆరోగ్య మంత్రి శ్రీ రౌత్రాయ్ ఈ గడువును పొడిగించాలన్నారు. శ్రీమతి మేనక సహించలేదు. నిషేధ పుటుత్తర్వులు జారీ చేశారు.

ఆహార పదార్థాలద్వారా మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీసి చివరికి కాన్సర్ వ్యాధిని కలిగించే డి. డి.టి., బి.హెచ్.సి, మలాథియాన్, ఆల్డ్రిన్ వంటి క్రిమిసంహారక ఔషధాలను నిషేధించి జీవసంబంధమైన క్రిమి సంహారకాలను పాశ్చాత్య దేశాల పద్ధతిలో ప్రవేశపెట్టాలని సంకల్పించారు శ్రీమతి మేనక.

పర్యావరణంతో మైత్రిగల వస్తువులను నిర్ణయించి ఆ వస్తువులపై పర్యావరణ మైత్రి చిహ్నాన్ని ఐ.ఎస్. ఐ. మార్కు పద్ధతిలో ముద్రించాలని శ్రీమతి మేనక సంకల్పించారు. ఇందువల్ల ఆ ముద్ర పొందే ఉత్పత్తిదారుల అమ్మకాలు మరింత పెరిగే అవకాశం వుంటుంది.

పర్యావరణ శాఖ అనుమతి ముందుగా పొందనిదే ఎలాంటి ప్రాజెక్ట్‌ను ప్రారంభించటానికి వీలులేకుండా చట్టాన్ని సవరించాలని కూడా శ్రీమతి మేనక సంకల్పించారు. ఎందుకూ పనికిరాదనుకున్న శాఖకు ఇన్ని అధికారాలు వుంటాయని గానీ, ఆ అధికారాలను శ్రీమతి మేనకా గాంధీ ఈ విధంగా వినియోగించుకుంటారని గానీ ఎవరూ అనుకోలేదు. ఇన్నాళ్ళూ నిద్రాణంగా పడివున్న శాఖ శ్రీమతి మేనక నాయకత్వాన ఒక్కసారిగా లేచివళ్లు విదిలించి కళ్ళు తెరిచే సరికి ఇంతకాలంగా తమ కుళ్ళునంతా జనంపై కుమ్మరించి, వారిని విపరీతంగా దోచుకుంటున్న బడా పారిశ్రామికులకు, వారిని ఆశ్రయించుకొని బ్రతికే రాజకీయ దళారులకూ వళ్లు కంపరం ఎత్తిపోవటంలో ఆశ్చర్యం లేదు. పర్యావరణ పరిరక్షణకు పూనుకున్న మేనకా గాంధీకి జనతాదల్ అధికారంలోవున్న రాష్ట్రప్రభుత్వాలతో కూడ వేదిలు వచ్చాయి. ఉత్తర ప్రదేశ్‌లో వృక్ష సంరక్షణ చట్టం అంటూ ఒక చట్టం వుంది. ఆచట్టాన్ని సవరించి అడవులను టింబర్ కాంట్రాక్టర్లకు అప్పగించాలని సంకల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. శ్రీమతి మేనక సహించలేదా అన్నారు. చివరికి ఈ వివాదం ప్రధాన మంత్రి దగ్గరకు వెళ్లింది. పాపం ప్రధానమంత్రి ఏమంటారు. ఇష్టంవున్నా లేకపోయినా శ్రీమతి గాంధీని ఆయన సమర్థించక తప్పలేదు. గోవా సముద్ర తీర సౌందర్య పరిరక్షణ విషయంలో ఇరవైరాగాంధీ పాయాం నుంచి ఒకనిబంధన అమలులోవుంది. పోటుసమయంలో సముద్రతీరం నుంచి 500 మీటర్లలోపున ఎలాంటి కట్టడాలూ నిర్మించరాదని ఆ నిబంధన. అయినా స్టైవ్‌స్టార్ హోటళ్ళవాళ్ళు 200 మీటర్ల దూరంలో తమ హోటళ్ళు నిర్మించి పరిమితిని 200 మీటర్లకు తగ్గించాలని రాజకీయ లాబీలద్వారా వత్తిడి తెచ్చారు. ఇందుకు శ్రీమతి మేనక అంగీకరించలేదు సరికదా నిబంధనలు ఉల్లంఘించిన హోటళ్ళపై చర్యకు పూనుకున్నారు. ఈ విషయంలో ఆమె టూరిజం మంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూతో వేదే పడక తప్పలేదు.

శ్రీమతి మేనకా గాంధీ తీసుకున్న ఏచర్యలోనూ తప్పు ఏమీ కనిపించదు. అధికారవల్ల నైతికరాజకీయాలు వల్లించే ప్రధాన మంత్రి ఎదురుగా ఆమెను ఏమీ అనలేరు. పైపెచ్చు ఆమెను సమర్థించకపోతే ఆయన నైతిక విలువలకే విలువ వుండదు. అలా అని ఆమెను ఆమె పని చేసుకోనిద్దామా అంటే ఇటు ప్రక్క రాజకీయ, పారిశ్రామిక లాబీల ఒత్తిడి. ఏది ఏమైనా నానాటికీ పైపైకి ఎగసిపోతున్న మేనక రెక్కలు కత్తిరించకతప్పదు. ఆపని నేరుగా తన చేతిమీదుగా చేయటం యిష్టంలేదు. అందుకే కూల్‌డ్రింక్స్ విషయంలో శ్రీమతి మేనకతో ఇదివరకే వేదిపడ్డ ఆరోగ్యమంత్రి శ్రీ రౌత్రాయ్‌ని పర్యావరణ శాఖకు బదిలీచేసి చేతులు దులుపుకున్నారు.

శ్రీ రౌత్రాయ్ పర్యావరణ శాఖను చేపట్టిన అతికాలానికే సహాయమంత్రి మేనకకు గల అనేక అధికారాలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె అనుమతి నిరాకరించిన స్టైవ్‌స్టార్ హోటళ్ళకు అనుమతి ఇచ్చారు. అంటే తీరం నుంచి హోటళ్ళు, కట్టడాలు కట్టరాని పరిమితిని 500 మీటర్లనుంచి 200 మీటర్లకు తగ్గించారు. ఒరిస్సాలోని కోణార్క్ సమీపానగల అభయారణ్యాలలో కొంత భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా ఈస్టిండియా హోటళ్ళకు లీజుకిచ్చారు.

అస్సాంలో ఖడ్గమృగాల రక్షణకు ఏర్పాటు చేసిన కజిరంగా జాతీయ అభయారణ్యంమధ్యగా జాతీయ రహదారిని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తిరస్కరిస్తూ శ్రీమతి మేనక జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేశారు. శ్రీమతి మేనక చేసిన మంచి పనులను ఒక్కొక్క దాన్నే రద్దుచేస్తూ శ్రీ రౌత్రాయ్ అనేక ఉత్తర్వులు జారీచేశారు.

శ్రీ రౌత్రాయ్ పనితీరు సహజంగానే శ్రీమతి మేనకకు కష్టంకలిగించింది. ఆమె ప్రధానికి ఫిర్యాదు చేశారు. ఎదురుగా ఏదీ అనలేని ప్రధాని, విషయాన్ని చాలాకాలం నాన్చినాన్చి చివరికి పాతపద్ధతిలోనే పని జరిగేట్లు ఆదేశిస్తానని చెప్పి ఆ వెంటనే మాలేకు వెళ్ళాడు. ఆయన తిరిగి వచ్చేసరికి పర్యావరణం అయోమయంగా తయారైంది. మళ్ళీ ఒత్తిడి. ఆ ఒత్తిడికి తట్టుకోలేని ప్రధానమంత్రి ఎక్కడివారు అక్కడే, అంటే పర్యావరణపై శ్రీ రౌత్రాయ్‌దే పెత్తనం అన్నారు.

పైకి చూస్తే పర్యావరణ శాఖతో కొత్తగా ప్రవేశించిన విలన్ శ్రీ రౌత్రాయ్ అనిపిస్తుంది. నిజానికి ఆయన అరమరికలులేని, అన్నింటినీ తెలియని పాతకాలపు కాంగ్రెస్‌వాడు. వయస్సు 70. ముదిమదితప్పిందంటారు గిట్టనివాళ్ళు. ఆమాట వింటే ఆయనకు వళ్ళు మండుకొస్తుంది.

ఇటీవల తనను కలిసిన ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ సంపాదకుడు శ్రీ ప్రీతిష్ నందితో తనగోడు వెళ్లబోసుకుంటూ శ్రీ రౌత్రాయ్ "నాకు మీసహాయం అవసరం. గిట్టనివాళ్ళు నన్ను మతిలేని ముసలాడంటారు. మీరూ అలా అనకండి. ఇంతకూ నాకు 70 ఏళ్ళే. 70 ఏళ్ళకు ఎవరికైనా మతిపోతుందా? నా వయస్సును గురించి వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలు" అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకుల్లో ఇంతకన్నా మనసువిప్పిమాట్లాడేవాళ్ళు కనిపించరు.

ఇలాంటి శ్రీ రౌత్రాయ్ చెప్పేదేమిటంటే పర్యావరణ పేత్తలు బలం వుంజుకోకుండా అరికట్టటానికే ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఈశాఖను తమకు అప్పగించారని, ప్రధాని ఏమి చేయాలని కోరుతున్నారో తాను అదే చేస్తానని.

ఈ మాటలే నిజమైతే పర్యావరణ శాఖలో ఇప్పుడు జరుగుతున్న పోరాటం శ్రీ రౌత్రాయ్‌కీ, శ్రీమతి మేనకా గాంధీకీ మధ్యకాదు. శ్రీ వి.పి. సింగ్‌కూ శ్రీమతి మేనకా గాంధీకీ మధ్యనే అనుకోవటం తప్పుకాదు.

అర్థబలంతో రాజకీయ ప్రాబల్యం సంపాయించిన పారిశ్రామిక పేత్తల ఒత్తిడికి లొంగిపోయిన ప్రధాన మంత్రి, ప్రతిపనికీ అడ్డువస్తున్న పర్యావరణ శాఖను రద్దు చేయటమే సముచితంగా వుంటుంది.

విశాలభారతం

అస్సాం సరిహద్దుల్లో అగ్గి

గౌహతి, జూలై 1:

అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో గిరిజన తెగల మధ్యవైరం రగులుకుంటోంది.

ఈ రెండు రాష్ట్రాల సరిహద్దులలో వున్న అమరావతి వద్ద అస్సాంకు చెందిన మిషింగ్ తెగవారి 175 యిళ్లను అరుణాచల్‌వాసులు తగులబెట్టారు. ఈ గృహదహనాలు జూన్ మొదటి వక్షంలో సంభవించాయి. అప్పటి నుండి ఆప్రాంతంలో ఉద్రిక్తత నెలకొన్నది. అస్సాం గణపరిషత్ రాజ్యసభ సభ్యురాలు, షెడ్యూల్ ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి బిజాయ్ చక్రవర్తి యిటీవల యీ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ ప్రాంత ప్రజలలో భీతావహం నెలకొనివున్నదని, వెంటనే పోలీసుదళాలను అక్కడికి పంపించవలసిన అవసరం ఎంతైనా వుందని ఆమె అన్నారు.

రెండు రాష్ట్రాల మధ్యవున్న సరిహద్దు తగాదాలే యీ గృహదహనాలకు కారణమని ఆమె అభిప్రాయపడ్డారు. అమరావతివద్దవున్న భుతంగ్‌నది ఈ రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దుగా వుందని ఆమె తెలిపారు. అయితే కొద్ది సంవత్సరాల క్రితం యీ నది ప్రవాహదిశను మార్చుకొని అస్సాంలో 7.5 కి.మీ లోపలికి పోయిందని ఆమె వివరించారు.

రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దులకు సంబంధించిన చిన్నచిన్నతగాదాలు వస్తూనేవున్నా జూన్ 1 న రెండువైపుల సంగ్రామ్ కమిటీ బంద్ పిలుపు యిచ్చేవరకూ పరిస్థితి తీవ్రంకాలేదని ఆమె తెలిపారు. ఈ బంద్ సందర్భంగా అస్సాంకు చెందిన ఆరుగురు వ్యక్తులను అరుణాచల్ పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత పెరిగింది. ఇరువైపుల స్థానిక అధికారులు తోక్యం చేసుకోవడంతో వారిలో యిద్దరు విడుదలయ్యారు.

అయితే అరుణాచల్‌కు చెందిన పోలీసులు కొందరు యిద్దరు అస్సాం మహిళలను మానభంగం చేశారనే వార్తలు వ్యాపించడంతో పరిస్థితి మరింత దిగజారింది. అంతకు ముందు బంద్‌ను విరమించడానికి అంగీకరించిన సంగ్రామ్ కమిటీ యీ సంఘటనతో బంద్ నిర్వహించాలని నిర్ణయించింది. సరిహద్దులకు రెండువైపులా వున్న ప్రజలు నిల్లంబులతో సిద్ధమయ్యారు. అరుణాచల్ ప్రదేశ్ వాసులు తుపాకులు కూడా తెచ్చారని తెలిసింది.

అయితే అస్సాంకు చెందిన యిద్దరు మేజిస్ట్రేట్లు హర్షణవర్ధని ప్రజలకు వచ్చి చెప్పారు. దానితో ఏభజన రేఖ నుండి తిరిగి వస్తుండగా కొందరు దుండగులు అస్సాంలో నివసిస్తున్న మిషింగ్ గిరిజన తెగ ప్రజలకు చెందిన 150 గృహాలకు నిప్పు పెట్టారు. తరువాత జూన్ 15 న మరో 25 యిళ్లను తగులబెట్టారు.

అరుణాచల్ నుండి మరిన్నిదాడులు జరుగుతాయానే భయంతో యిక్కడి ప్రజలు తాత్కాలిక శిబిరాలలో తలదాచుకుంటున్నారు.

యు.పి.లో సంఘర్షణలు అదుపుకు సామూహికపన్ను

లక్నో, జూలై 1:

కుల, మత, వర్గ సంఘర్షణలు అణచివేయడానికి వీలుగా శిక్షాత్మకంగా సామూహికపన్ను విధించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్ 26న శాసనసభలో ప్రకటించారు. ఆగ్రా అల్లర్లపై చర్చకు సమాధానమిస్తూ రాజకీయపార్టీల నాయకులు ముందుండి అల్లర్ల నివారణకు అవసరమైతే తాజా చట్టాలు చేయడానికి ప్రతిపాదనలు చేయవలసిందిగా కోరారు.

ఆగ్రాలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నది. అయినా చేయిదాటిపోలేదు. ఈ మర్షణలు దురదృష్టకరము, సిగ్గుచేటు కూడా. ఆరుగురు మరణించారు. ఆస్తినష్టం మదింపు జరుగుతున్నది. మృతుల కుటుంబాలకు రూ.1 లక్ష చొప్పున సహాయం అందిస్తున్నాము. తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 వేలు చొప్పున ఇస్తున్నాము. స్వల్పంగా గాయపడినవారికి రూ.2 వేలు లభిస్తుంది. అస్తులు కోల్పోయిన వారికి కూడా ద్రవ్య సహాయం వుంటుంది.

ఈ అల్లర్ల అదుపుకు జిల్లా అధికారులు చేసిన కృషి ప్రశంసనీయం. ఓర్పు, నేర్పు చూపిస్తూనే అణచివేశారు. స్థానిక రాజకీయనాయకులకు మనం కృతజ్ఞతలు చెప్పాలి. వారు పార్టీలకు అతీతులై ముందుకు వచ్చి పరిస్థితి అదుపుకు సహకరించారు.

కల్లోల ప్రాంతంలో మామూలు పరిస్థితులు నెలకొనడానికి వీలుగా ఒక కమిటీ ఏర్పాటుచేశాం. ఒక కులంవారే మరణించారని లేదా అరెస్టయ్యారని తెలుపడిన వార్తలలో నిజంలేదు. చట్టం ఉల్లంఘించిన వారినందిరినీ నిర్బంధంలోకి తీసుకున్నాం.

షెడ్యూల్డు కులాలను వారి పొక్కులను కాపాడేందుకు దీక్షవహించిన ప్రభుత్వం ఉద్దేశ్యాలను అనుమానించడం పొరపాటు.

చట్టబద్ధ పాలనదే పైచేయికావాలి. అరాచకాన్ని సహించబోము. షెడ్యూల్డు కులాలవారికి అవసరమైతే ఆయుధాల లైసెన్సులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

చర్చను బి.జె.పి. సభ్యుడు సత్యప్రకాష్ వికల్ ప్రారంభించారు. శ్రీ అరుణ్‌కుమార్‌సింగ్‌మున్నా, శ్రీ కల్యాణ్‌సింగ్, శ్రీ రఘువీర్ దయాల్‌వర్మ చర్చలో పాల్గొన్నారు.

శ్రీలంకపోరు 'ఇరోస్' రాయబారం

కొలంబో, జూలై 1 : ఉత్తర, తూర్పు శ్రీలంకలో ఉద్రిక్తతను సడలించడానికి ఎల్.టి.టి.ఇ.తో మరోసారి చర్చలు జరపాలని ఈలమ్ విప్లవకారి విద్యార్థుల సంఘం (ఇ.ఆర్.ఓ.ఎస్.) శనివారం శ్రీలంక అధ్యక్షుడు శ్రీ రణసింగె ప్రేమదాసను కోరింది.

"ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. తమిళ ప్రజల పట్ల కనికారం చూపండి" అని ఇ.ఆర్.ఓ.ఎస్. నాయకుడు శ్రీ వి. బాలకుమార్ శ్రీ ప్రేమదాసకు రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

ఈనెల 28న రాసిన ఈ లేఖను ఇ.ఆర్.ఓ.ఎస్. పార్లమెంటు సభ్యుడు ఎడ్వర్డ్ సబాస్టియన్ పిళ్లయ్ శ్రీలంక అధ్యక్షునికి అదే రోజు అందజేశారని ఆ సంఘం తెలియజేసింది.

ఎల్.టి.టి.ఇ. అగ్రనాయకుడు శ్రీ వి. ప్రభాకరన్ చిన్ననాటి స్నేహితుడైన శ్రీ బాలకుమార్ ఎల్.టి.టి.ఇ. తరపున ఈ ఉత్తరం రాస్తున్నట్లు చెప్పినప్పటికీ చాలా సందర్భాల్లో ఇ.ఆర్.ఓ.ఎస్., ఎల్.టి.టి.ఇ. 'గళం'గా వ్యవహరించిందని రాజకీయ, దౌత్య పరిశీలకులు ఇక్కడ తెలియజేశారు.

తమ గ్రూపు ఎల్.టి.టి.ఇ.తో పొత్తు కుదుర్చుకోడం గురించి కానీ దానిలో విలీనం అవడం గురించి కానీ పరిశీలిస్తోందని శ్రీ బాలకుమార్ జాఫ్నాలో ఈ నెలారంభంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

తూర్పు బట్టికలోవా, ట్రింకోమాలీ, అంపారా జిల్లాల్లో భద్రతా దళాలు క్షత్రసాధింపు చర్యలను, ఉత్తర జాఫ్నాలో వైమానిక దళ బాంబుదాడులను శ్రీ ప్రేమదాస వెంటనే ఆపెయ్యాలని శ్రీ బాలకుమార్ విజ్ఞప్తి చేశారు.

బాంబు దాడులు కొనసాగితే అందుకు తామే బాధ్యులవుతారని శ్రీ బాలకుమార్ శ్రీలంక అధ్యక్షుణ్ణి హెచ్చరించారు.

వడదెబ్బకుజమ్ములో మృతులు10మందే!

జమ్ము, జూలై 1:

జమ్ములో వడదెబ్బకు గురై 32 మంది చనిపోయారన్న వార్తను జమ్ము కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఖండించారు.

వడదెబ్బ ప్రభావంవల్ల 10 మంది శరదార్థులు మరణించినట్లు ఆయన తెల్పారు.

ఇదిలావుండగా అమృతసర్‌లో చిస్తున్న వడగాల్పులకు తట్టుకోలేక ఈ వారం రోజులలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఒక్క గురువారం రోజునే 13 మంది మరణించినట్లు ఆసుపత్రివర్గాలు పేర్కొన్నాయి.

లక్నోలో ప్రశాంతత

లక్నో, జూలై 1:

ఇక్కడ సాదత్‌గంజ్ ప్రాంతాలలో శనివారం రెండవ రోజుకూడా నిరవధిక కర్ఫ్యూ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎక్కడా జరుగలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులో వుందని, మామూలు స్థితికి వస్తోందని ఐ.జి.పి శ్రీ సిన్హా చెప్పారు.

లైసెన్సులున్న తుపాకులను సమీపంలోని పోలీసు స్టేషన్‌లలో ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఇంతవరకు 250 మందిని అరెస్టు చేశారని, గస్తీ ఉధృతం చేశారని ఐ.జి.పి. తెల్పారు.

ఫ్రంట్‌కు బి.జె.పి. మద్దతు వుండదు

అమృతసర్, జూలై 1:

పంజాబ్‌లో ఎన్నికల నిర్వహణ విషయంలో తమ పార్టీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు యివ్వబోదని బి.జె.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ కిషన్‌లాల్ శర్మ ప్రకటించారు.

తుపాకుల నీడలో ప్రజలు భయభీతులై వున్నంతకాలమూ ఎన్నికలు జరపరాదని ఆయన శనివారంనాడు విలేకరులతో అన్నారు. "అయితే యీ విషయంలో మాతో సంప్రదించకుండా వి.పి. సింగ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మేము భావించడం లేదు" అని శ్రీ శర్మ చెప్పారు.

పంజాబ్‌లో రాజకీయ కార్యకలాపాల కోసం అకాలీదళాలు చేస్తున్న డిమాండ్‌కు ప్రతిస్పందిస్తూ ముందుగా శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఎన్నికలు జరిపితే అకాలీ నాయకులకు కనువిప్పు కలుగుతుందని ఆయన అన్నారు.

భారత్ భవన్‌కు భ్రష్టుపట్టిస్తే భరించేదిలేదు

భోపాల్, జూలై 1:

భారత్‌భవన్ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఇటీవల మధ్య ప్రదేశ్ ప్రభుత్వం చేసిన బెదిరింపు ప్రకటన, ట్రస్టు జీవిత సభ్యత్వానికి శ్రీ అర్జున్‌సింగ్ రాజీనామాచేస్తానని నిర్ణయించడంతో కొత్తమలుపు తిరిగింది.

"మీ ప్రభుత్వం చేసిన అప్రజాస్వామిక, అనర్థదాయకమైన నిర్ణయాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. స్వజాతీయ సాంస్కృతిక కార్యకలాపాలకు ఆలవాలమై, దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న కేంద్రాన్ని రక్షించుకోవడం కోసం నేను అంకితమవుతాను" అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సుందర్‌లాల్ పట్వాకు రాసిన లేఖలో శ్రీ అర్జున్ సింగ్ పేర్కొన్నారు.

గత కొంతకాలంగా వివాదానికి గురైన భారత్‌భవన్‌ను ఎవ్వరి స్వంత ఆస్తిగా కొనసాగనివ్వమని, ఆసంస్థలో దాని నిర్వహణలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేయనున్నదని జూన్ 21 న ఆర్థిక మంత్రి శ్రీ రామ్‌హిత్ గుప్

దేవరాజు సంక్షుభిత హృదయం 'గాయపడ్డ ఉదయం

ఆధునిక యుగంలో మహాకావ్యాలు నన్నగిల్లి, ఖండ కావ్యాలు వెలిశాయి. ఛందోబంధాలన్నీ తగ్గి వచన కవిత్వం పుట్టింది. మొదటిది వస్తువులో మార్పు, రెండోది నిర్మాణంలో మార్పు. మళ్లీ వచన కవిత్వంలో కథను ప్రవేశపెట్టాలని కుందుర్తిగారు చాలా తాపత్రయపడ్డారు. శిలా వీర్రాజు లాంటి ఆయన ప్రియశిష్యులు యథోచితంగా శ్రమపడ్డారు. కాని ఎందువల్లనో ఆ ప్రయత్నం ముందుకు వెళ్లలేదు. ఇప్పుడు ఆధునిక కవిత్వం అంటే భావాత్మకమైన ముక్తకాలవంటి విడిరచనలే. ఇవీ ఖండకావ్యాలే. డా. దేవరాజు మహారాజుగారి 'గాయపడ్డ ఉదయం' కూడా ఈ కోవలోదే.

ఆధునిక జీవితాన్ని వర్ణించే కవిత్వం మాత్రమే ఆధునిక కవిత్వం. ఆధునిక కాలంలో వ్రాయబడ్డ పురాణ కావ్యాలు, చారిత్రక కావ్యాలు, సమకాలీన కవిత్వం అవుతాయికాని ఆధునిక కవిత్వం కానేరవు. ఆధునిక చిత్రకళ, శిల్పకళల్లాగే ఆధునిక కవిత్వం కూడా ప్రతీకాత్మకంగా ఉంటుందికాని అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్టు ఉండదు. ఈ ఆధునిక లలిత కళల్ని అర్థం చేసుకుందుకు కొంత శిక్షణ, పరిశ్రమకావాలి, తప్పదు.

'గాయపడ్డ ఉదయం' చాలా అందమైన కవితా సంపుటి. ఇంత అందమైన కవితాసంపుటిని ఈ మధ్యకాలంలో నేను చూడలేదు. పదిపదిహేను సంవత్సరాల క్రిందట, ముద్రణే ఒక కళగా శేషేంద్ర శర్మగారు కావ్యాలు ప్రచురించారు. కవితలేకాదు, శర్మగారు కూడా అందమైన వారు కావడంతో, ఆయన ఫొటోయే ముఖచిత్రంగా ఉన్న ఆ కావ్యాలు చేతిలోకి తీసికొని చదువుతూవుంటే, పురివిప్పిన నెమలిని చూస్తున్నంత ఆనందం, మృదువైన నెమలికన్నును స్పృశిస్తున్న ఫీలింగ్ కలిగేది. ఆ తర్వాత రామాచంద్రమౌళిగారు 'స్మృతిధార' అనే కావ్యం అందంగా ముద్రించారు. (కె. శివారెడ్డి సౌభాగ్యము కూడా తమ కవితా సంపుటాలను ఆర్టిస్టిక్‌గా ముద్రించడానికి ప్రయత్నాలు చేశారు.) ఇన్నేళ్ళ తర్వాత మళ్లీ ఇంత అందమైన కవితా సంపుటిని చూడగానే తొలకరిమెరుపును చూసినంత సంతోషం కలిగింది. అయినా దీని అందం ప్రయోజన రహితమైన అందం కాదు. (ప్రయోజన రహితమైన ఏ కళా ఈ కవికి పనికిరాదు). ఇది గాయపడిన ఆధునిక మానవుని ఆశల్ని గురించి వర్ణించే కావ్యం కాబట్టి, దీని శీర్షిక, కవిపేరు ఎర్రటి అక్షరాల్లో ఉన్నాయి. (కవి పేరులోని అక్షరాలు ముద్రణాలయంలోని అక్షరాలు కావు. ఆర్టిస్టు వ్రాసిన అక్షరాలూ కావు. కవిగారి సంతకం యథాతథంగా ముద్రించబడింది. అందువల్ల ఈ కవితా సంపుటికీ దీనికవికీ ఉన్న ఆత్మీయసంబంధం స్పష్టమవుతుంది. ఇది కవి స్వీయకవితాగానాన్ని వింటున్నప్పటి అనుభూతినిస్తుంది). ఉజ్జ్వల భవిష్యత్తంతా అంటుకుపోయిన వర్తమాన మానవుని నిరాశను మూటించే విధంగా బూడిదరంగు అట్ట, దారి తెలియని చీకటిని తెలిపే బైడింగులోపలి నల్లటి కాగితం, ముఖపత్రంగా రాయినరేంద్రగారి ఆధునిక చిత్రం- ఈ కావ్యం యొక్క గుండెను పట్టి ఇస్తున్నాయి. నరేంద్రగారి చిత్రంలో వరదల్లో చనిపోయిన స్త్రీపురుషుల మొండాలు, ముఖాలు, కాళ్లూ చేతులూ, చేనకాల ఎండిపోయిన చెట్టూ ఉన్నాయి. ఇవి కవి ఈ కావ్యంలో చెప్పదలచిన శవప్రాయమైన ఆధునిక జీవితాన్ని ధ్వనింపజేస్తున్నాయి. అట్ట వెనుక కవి ఫోటో కూడా ప్రతీకాత్మకంగా ఉంది. కవి తన గుండె కిటికీ లోంచి ఈ ప్రపంచాన్ని చూస్తాడు. (ఈ కవి 'క్యాంపస్ కిటికీలోంచి' చూసిన కవిత కూడా ఒకటి ఈ కావ్యంలో ఉంది). కాబట్టి కిటికీ ప్రక్కన కవిముఖం సాభిప్రాయంగా ఉంది. ఇంకో విశేషమేమంటే ఈ కవి కావ్యముద్రణను ఒక కళగా భావించాడని ఈ కవితా సంపుటి నిరూపిస్తోంది. 'పాదముద్రలు' అనే కవితలో 'నిచ్చెనమెట్లు' అనే సమాసాన్ని ముద్రించిన తీరు (పుట 65), 'శిక్ష' కవితలో 'క్షణం తిరగబడింది' అనే స్థానంలో 'తిరగ'



శబ్దాన్ని నిజంగా తిరగవేసి ముద్రించడం (పుట 50), ఈయన ముద్రణ శిల్పానికి మచ్చుతునకలు. ఇది బాహ్యపరిచయం. ఇక ఈ రమణీయ కవితాసౌధంలోకి ప్రవేశిద్దాం, రండి.

డా. దేవరాజు మహారాజుగారి 'గాయపడ్డ ఉదయం' నిజానికి ఉదయం కాదు; వర్తమాన సమాజాన్ని చూసి గాయపడ్డ ఆయన హృదయం! ఇందులో మొత్తం 63 కవితలున్నాయి. వీటిలో ఒక కవిత మరోకవితలోని చివరి చరణానికి పునరుక్తి కాబట్టి 62 కవితలే లెక్కలోకి వస్తాయి. వీటిలో 10 కవితలు మినీకవితలు. మిగిలినవన్నీ మాక్సీ కవితలని అర్థంకాదు. ఈ కావ్యంలో ఇంచుమించు ప్రతి కవితా ఒకటి రెండు పుటల్లోనే ముగిసిపోతుంది. (మూడు పుటలున్న కవితలు మూడు, అయిదు పుటలున్న కవిత ఒకే ఒక్కటి- కలం: గుండె- ఉన్నాయి). మహారాజుగారు వృత్తి రీత్యా సైంటిస్టు. సంక్షిప్తత ఆయన జీవం.

జానపదగేయాల విశ్లేషణలో భావాంశాల (Psychemes)నూ, జానపద కథల్లోనూ, కథాగేయాలలోనూ మూలాంశాల (motifs)నూ ఉపయోగిస్తారు. (మహారాజుగారు జానపద సాహిత్యంలో కూడా విశేషమైన కృషి చేసినవారు కాబట్టి ఈ ప్రసక్తి తెస్తున్నాను). ఈ కవితలన్నీ భావాత్మకమైన జానపదగేయాలవంటివే కాబట్టి (వీటిలో జానపదగేయాల్లో ఉండే లయమాత్రం ఉండదు. ఇవి వచనకవితలు కదా!) వీటి విశ్లేషణలో భావాంశాలను పరిశీలించవలసి వుంటుంది.

ప్రతి ఉదయం పగలంతటినీ ఆశతో వెలిగిస్తుంది. ఆ వెలుగుకోసమే మనం బ్రతుకుతున్నాం. కాని అటువంటి ఆశాపూరితమైన కాంతివంతమైన ఆ ఉదయం గాయపడిందని దేవరాజు మహారాజుగారు బాధతో ప్రకటిస్తున్నారు. ఆ గాయాన్ని మాపుకోవలసిన బాధ్యత మన మీద ఉన్నదని ఈ కవితా సంపుటిద్వారా హెచ్చరిస్తున్నారు.

మన ఆధునిక జీవితానికి రెండు ప్రధాన ముఖాలున్నాయి. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ. ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రజా ప్రభుత్వం అనే పేర్లతో రాజకీయాలు ప్రజల్ని మోసం చేస్తున్నాయి. వీటిని కూడా ఒక విధంగా ఆర్థిక వ్యవస్థే కంట్రోల్ చేస్తోంది. (లక్షలు ఖర్చు పెట్ట గలిగినవాడే ఎం.ఎల్.ఏ. కాని, ఎం.పి. కాని అవుతున్నాడు). కర్షకుల్ని, శ్రామికుల్ని దోచుకునే పెట్టుబడిదారీ వ్యవస్థ మన ఆర్థిక వ్యవస్థ. వీటికి తోడు, కులాల కుమ్ములాటలు, మతాల మారణహోమాలు, స్త్రీల అణచివేత నిరాఘాటంగా కొనసాగుతున్నాయి మన సమాజంలో. ఆధునిక జీవితంలోని ఈ రెండు ముఖాలనూ వర్ణించేది ఆధునిక సాహిత్యం. కేవలం వర్ణించి ఊరుకుంటే కుదరదు. ప్రస్తుత దుర్భర పరిస్థితినుండి ప్రజలకు విముక్తిని చూపాలి. నూతన వ్యవస్థానిర్మాణం కోసం పరిశ్రమించాలి. లేదా అలా పరిశ్రమించే శక్తులకు చేదోడు వాదోడుగా ఉండాలి. అణగద్రొక్కబడుతున్న ప్రజలలో భావ విప్లవాన్ని తీసుకురావాలి. ఈ పనులన్నీ త్రికరణ శుద్ధిగా చేశారు దేవరాజు మహారాజుగారు తమ 'గాయపడ్డ ఉదయం' కావ్యంలో.

ఈ కవితా సంపుటిలోని భావాంశాలను ఐదు రకాలుగా విడదీయవచ్చు.

సాహిత్యం శక్తిమంతమైన ఆయుధం:

ఈ ప్రధాన భావాంశంతోనూ దీని ఛాయలతోనూ 14 కవితలున్నాయి; దర్శన, స్పృహ, విశ్వశక్తి, మేఘం, లైట్‌హౌస్, గురువేనమః సంప్రదాయం, మొక్క, అంతర్వాహిని, నాలో ఒకరాత్రి, పుట్టుక, మట్టిమరకలు, కలం-గుండె, ప్రెస్ రిపోర్టు:

సమాధి వంటి పుస్తకంలోంచి "రచయిత తన ఆలోచనల్తో సజీవంగా బయటికొస్తాడు' '. కవిత్వంలో కల్పనకన్నా వాస్తవికత ఉండాలి, సామాజిక స్పృహ ఉండాలి. విశక్తి అంతా సాహిత్యంలోనే ఉంది. రచయిత మేఘంలాంటివాడు:

"జనం ఆలోచనల పంట పండించడానికి
ఎంతో తపనతో, వేదనతో బాధ్యతతో
పరిష్కారాల వర్షం కురిపిస్తున్నవాడు
రచయిత-
భూమిమీద సిటిచుక్కవలె
ప్రతిమెదడులోనూ యింకిపోతున్నవాడు".

'లైట్‌హౌస్' లాంటి ఉత్తమ ఉపాధ్యాయుణ్ణీ, పార్ట్‌టైమ్ టీచర్ల దుస్థితిని వర్ణించారు దేవరాజు. ప్రజల్ని మరిచిపోయిన సంగీతం, నృత్యం మొదలైన కళల్ని దూషించారు. కవి మనస్సులో కవిత ఎలా పుడుతుందో 'మొక్క' అనే కవితలో అద్భుతంగా చెప్పారు. సమాజపు చీకటిలో త్యాగం వెలుగుతో మండుతూ మెలకువగా ఉండే దీపం కవి. సూర్య బీజం రాత్రంతా చీకటి మట్టి పొరల్ని చీల్చుకుని ఉదయం వెలుతురు మొక్కగా మొలవడమే కవిత్వం. ఈ కవిత శ్రీశ్రీ 'కవితా ఓ కవితా' గేయాన్ని, తిలక్ "నేనుకాని నేను"ను జ్ఞాపకం చేస్తుంది.

సమాజ పరిస్థితిని గమనించకుండా, వైయక్తికమైన అనుభూతితో కవిత్వం వ్రాసుకుంటూ కూర్చోడం సరికాదనీ, కవిత జనంతో కలిసిపోవాలనీ చెపుతూ, దేవరాజుగారు, తాను కూడా అక్షరాలు పంచిపెడుతూ తన కలంలోంచి జనంలోకి పరుగెడతానని, విద్యుత్తులా ప్రవహిస్తాననీ అంటారు. (కానీ వచన కవిత విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలలోకి మాత్రమే ప్రవహిస్తుందనీ, పామరులలోకి ప్రవహించదనీ ఈ కవి గుర్తిస్తే బాగుంటుంది. జనపదాలలోకి ప్రవహించాలంటే 'వంగపండు' 'గద్దర్'ల మార్గమే శరణ్యం). 'మౌనాన్నుంచి దుముకుతున్న జలపాతమే కవిత్వం' అంటారు మరోచోట.

2. రాజకీయాలు ఆధునిక జీవితాన్ని కలుషితం చేస్తున్నాయి:

ఈ భావాంశంతో పది కవితలున్నాయి. మెలకువ, అంగవైకల్యం, హెలికాప్టర్ చూపు, కంగారూ, కడుపుకొట్టి, నిలువుదోడి, బాలచేష్ట, జీవకళ, ఒట్టు, గాయపడ్డ ఉదయం.

ఎన్నికల పేరుతో రాజకీయ పార్టీలు ప్రజల్ని మోసగిస్తాయి. కాబట్టి ప్రజలు 'మెలకువ'తో ఉండాలి. ఎందుకూ కొరగాని రాజకీయ వేత్తలు ఈ దేశాన్ని శాసిస్తున్నారు. వాళ్ల మెదళ్లు లేని తలలు ఉపన్యసిస్తున్నాయి. తలల్లేని మొండాలు కుర్చీలెక్కుతున్నాయి. వాళ్లు తమ మొండి చేతులతో మనకు దారి చూపుతున్నారు. వీళ్ళని నాశనం చేస్తే కాని కొత్త వ్యవస్థ పుట్టదు.

వరదల్లో చిక్కిన ప్రజలు శవాలుగా తేలే వరకూ ప్రభుత్వ సహాయం అందదు. రాజకీయవేత్తలు 'హెలికాప్టర్ చూపు'లతో చూస్తూ ఫుడ్ ప్యాకెట్లు దొర్లించమంటారు. అవి కాలుతున్న శవాల మంటల్లో పడతాయి.

(మిగతా జూలై 9 'సాహితి'లో)

-ఆచార్యతంగిరాలసుబ్బారావు

సాహితి

కవిత్వమొక తీరనిదాహం

"??.....!! ?"

పోగొట్టుకున్న భావాల్ని
సంధ్యా పొగల్లో వెతుక్కుంటూ
ఆసాంతం నిశ్శబ్దం నించి
ఒక శబ్దం కోసం
విజ్ఞానపు చీకటి కోణం లోంచి
శబ్దాలు రాగాలూ
ఈ సైబర్నటిక్ సినిక్‌ని తాకి
నా ట్రాన్స్ అట్లాంటిక్
ఓషన్‌లో తేలియాడుతూ
ఆత్మని అర్థరూపాయికి
అమ్ముకునేవేళ

బొదిలైర్ చీకటి అక్షరాలు
ఆత్మకు పులిమిన ఫేడింగ్ కలర్స్
చీకటి కత్తులు
ఈ మూగ అక్షరాలపై ఎగ్రెషన్
ఆత్మగౌరవం ఒలికించిన
చీకటి నేపథ్యంలో
జీవితం అసోపేరిపై
అనంతానంతంలోకి....

శివలెంక రాజేశ్వరీదేవి

దేశదేశాల కవితారహస్యం రష్యన్ కవిత

స్వేచ్ఛాపూరం

ఒక స్త్రీ స్నానిస్తోంది జలపాతంలో
ఆమె భుజాలపై నుండి తొంగిచూస్తున్న సూర్యుడు,
అతని కిరణాల వేళ్ళు ఆమె భుజస్కంధాలపై
జలతారు పరదాలేవో కప్పుతున్నాయి
ఎక్కడో దూరంగావున్న దేవదారువృక్షాల నీడలు
ఆ స్త్రీ ముఖాన్నీ, చేతుల్నీ స్పృశిస్తున్నాయి
వెదురుపొదలు నిశ్శబ్దపు హద్దుల్ని చూస్తున్నాయి
గులకరాళ్ళు కూడా సవ్వడి చేయడం లేదు
అక్కడ దుష్టమైనదేదీ లేదు
మరణంలేదు, విషాదంలేదు, నిరాశలేదు
వేడిగాడ్పులు లేవు, గడ్డకట్టించే చలిలేదు
జైలుగోడలు లేవు, అవసరాలు లేవు, యుద్ధాలులేవు
అక్కడ ప్రపంచం విశ్రాంతిగా వుంది
దానిని పాలిస్తున్న అధినేత శాంతి
ఒక స్త్రీ స్నానిస్తోంది జలపాతంలో.

మూలం: కైసన్ కులీవ్ అనువాదం: చందో

సాహితి స్పందన

"సతి" కాదు "జోహార్"

"సాహితి" (జూన్ 18)లో "సతిని నిరసించిన తొలి యుద్ధసాహిత్యం" చదివితి. వ్యాసం హృదయంగమంగా (హృదయ విదారకంగా ఐమీన్) ఉంది. దీని ప్రధాన విషయంలో అవగాహన అయోమయంగా వుంది.

లొట్టిబిట్టి వీరవనిత మల్లమ్మయో, అంతటివుత్తులూ చేసినది "సతి" కాదు. "జౌహర్", "జోహర్", "జహర్" అంటారు. "సతి" అంటే, భర్త మరణించినప్పుడు, భార్య భర్త చితిలోకి అతనితో కూడా దహింపబడుట. దీనినే "సతిసహగమనము" అని ముద్దుపేరు "సతి" కుంపిణీ ఇంగ్లీషు అధికారులు ఇంగ్లీషక్షరాలలో "సట్టి" అనే ఉచారణ వచ్చేటట్లు (వ్రాసేవారు) అంటారు. వ్యాసకర్త "సతిసహగమన ఆచారాన్ని పరిశీలిస్తే ఇది వేదాలలోనూ, ఉపనిషత్తులలోనూ, రామాయణ, మహాభారతాలలోనూ నిషేధించబడు" అన్నారు. ఇది సరికాదు. జన శ్రుతి ప్రకారం రామాయణంలో సమిత్ర భర్తతోపాటు సహగమనం చేస్తుంది (వాల్మీకి రామాయాణంలో కాదు). మహాభారతంలో పాండురాజు రెండవ భార్య మాద్రి, మహర్షులు ఎంత వద్దంటున్నానూ పాండురాజుతో చితినెక్కుతుంది. సతిసహగమనానికి ఋగ్వేద సమ్మతం లేదు కానీ, అథర్వవేదం ఈ (దుర్) ఆచారాన్ని "పురాణధర్మం" అంటుంది. అంటే ఇది వేదాలకంటే పూర్వం నుండి వస్తున్న ఆచారమని అర్థం. దీనిని ఆపడానికే అన్ని సంస్కరణలూ, చట్టాలూ, ఉద్యమాలున్నూ.

ఇక "జౌహర్" సంగతి. భారతదేశ చరిత్రలో ముస్లింయుగంలో రాజపుత్రస్త్రీలు, తమ భర్తలు తురుష్కులతో యుద్ధంలో ఓడిపోయిన సందర్భాలో, మూకుమ్మడిగా అగ్నిలో దూకి ప్రాణత్యాగం చేసికొనే సంప్రదాయాన్ని "జౌహర్" అంటారు. దీని ఉద్దేశం మానసంరక్షణ. చిత్తూరు పద్మినికథలో ఇది వస్తుంది. కామాంధుని బారినుండి తప్పించుకొనేందుకు శీలవతి అయిన ఒక అబల, నిప్పంటించుకొనో బావిలోనో నదిలోనో దూకియో, కొండల్లో దాగికొనో ప్రాణం వదలిన ఉదంతాలు "జౌహర్ క్రిందికే వస్తాయి. అందుకే మల్లమ్మ ఆహతి "జౌహర్" కాని "సతి"కాదు. "జౌహర్" ఆచారమూ అతి ప్రాచీనమైనదే. ఒక శీలవతి, ఒక కామాంధుడు ఉన్నప్పటినుండీ ఉన్నది రామాయణం (ఉత్తరకాండ)లో వేదవతి రావణుని బారినుండి తప్పించుకొనేందుకు యజ్ఞకుండంలో పడి హతమవుతుంది. "రెడ్డెమ్మ గుండు" ఐతిహ్యాము, "మాలపల్లి" నవలలోని జోతి, నదిలోపడి చనిపోవడమూ ఈ కోవలోనికి వచ్చే ఉదహరణాలు. "సతి" సాంఘికాచారం కాగా, "జౌహర్" వ్యక్తిగతాచారం. "సతి" సంస్కరణీయ దురాచారం అవుతుంది కానీ, స్త్రీల భద్రత కల్పించని ఈ చచ్చు గవర్నమెంటులుండే, ఈ క్రుళ్లు సంఘంలో శీలవతులకూ, అభిమానవతులకూ మార్గాంతరమేముంది? ఏముంది అంటాను. ఈ ప్రభుత్వాలను గొంతుపట్టి గెంటెయ్యడమంటాను.

సర్దేశాయి తిరుమలరావు,
అనంతపురం.

(జూన్ 25 'సాహితి' తరువాయి)

హిందీ సాహిత్య చరిత్ర

డాక్టర్ యూళ్లగడ్డ లక్ష్మీప్రసాద్

రామభక్తి కవులేకాకుండా కొందరు కృష్ణభక్త కవులుకూడా నందర్భానుసారంగా తమ తమ కావ్యాలలోను, విడిగాను శ్రీరాముని శ్రీమహావిష్ణువు అవతారంగా భావించి కీర్తించారు. మధ్వాచార్యుల, నింబార్కాచార్యులు శ్రీరామచంద్రుని గుణవిశేషాలను, మహిమలను తమ తమ సంప్రదాయ సిద్ధాంతాలలో వర్ణించారు. విద్యావతి కూడా శివుడు-శక్తి, రాధా కృష్ణులతోపాటు సీతారాములను కీర్తించారు. మీరాబాయి కూడా శ్రీరామచంద్రుని గుణవిశేషాలను వర్ణించేస్తూ చాలపదాలు వ్రాసింది. సూరదాస్ తన సాగర్‌సాగర్‌లోని ప్రథమ, నవమ స్కంధాలలో రామకథను సంబంధించిన పెక్కు పదాలు వ్రాసాడు. తమ స్కంధంలో సూరదాస్ మొత్తం రామకథను 58 పదాలలో వివరించాడు.

పుష్టిమార్గీయులైన నందదాస్, పరమానందదాస్, గోవిందస్వామి కూడా తమ తమ కావ్యాలలో అక్కడక్కడ రామకథకు సంబంధించిన పదాలు వ్రాసారు.

సింబార్క సంప్రదాయంలోని రసికశాఖ ప్రవర్తకుడైన పరశురామదాస్, రాధావల్లభ సంప్రదాయ ప్రస్థాపకుడైన హితహరివంశ, నికేసాంప్రాదాయ ప్రవర్తకుడైన హరిరామ వ్యాస్ తండ్రి, మాధవదాస్ ఇవ్వాదీ కూడా శ్రీ రామచంద్రుని తమ తమ పదాల ద్వారా కీర్తించారు.

విశేషతలు

శ్రీరామచంద్రుని సపాకార ఉపాసన:- రామానందుడు శ్రీరామచంద్రుని సాకార రూపాన్ని ఆరాధించాడు. ఆయన శ్రీరామచంద్రుని, విష్ణువు అవతారంగా భావించాడు. రామానందుని రామభక్తి రెండు రూపాలలో వ్యక్తమయింది. కబీర్, దాదూదయాల్ ప్రభృతులు శ్రీరామచంద్రుని నిరాకార భగవంతునిగా మన్నించగా, సాకార భక్తి సంప్రదాయాలవారు భగవంతుని అవతారాలలో సంపూర్ణావతారము కలిగిన వారై దశరథనందనుడైన శ్రీరామచంద్రుని సాకార రూపాన్ని ఆరాధించారు. వీరిలో తులసీదాస్ అగ్రగణ్యుడు.

మొట్టమొదటిగా శ్రీరామచంద్రుడు ఒక ఆదర్శవంతుడుగా వాల్మీకి రామాయణంలో చిత్రించబడ్డాడు. క్రీస్తుకు రెండువందల సంవత్సరాలకు పూర్వం వ్రాయబడిన 'వాయుపురాణం'లో కూడా శ్రీరామచంద్రుడు విష్ణువు అవతారంలో ఒకడుగా వర్ణించబడ్డాడు. గుప్తులకాలంలో వ్రాయబడిన విష్ణుపురాణంలో కూడా శ్రీరామచంద్రుని నమగ్రరూపం వివరించబడింది. తర్వాత రామపూర్వ తాపనీయ ఉపనిషద్ ఆధ్యాత్మ రామాయణం భాగవత పురాణం మొదలగు వాటి ద్వారా రామ-మహిమ విశేష ప్రచారం చెయ్యబడింది. ఆ తరువాత రామానుజాచార్యుడు తన శ్రీ సంప్రదాయంలో శ్రీరామచంద్రుని ఆరాధ్యంగా ప్రతిష్ఠించాడు. అయితే రామభక్తికి పరిపూర్ణతను చేకూర్చింది మాత్రం రామానందుడే. మహావిష్ణువు అవతారమయిన శ్రీరామచంద్రుని పట్ల భక్తిని, ఆరాధనను ప్రభోదించాడు రామానందుడు. ఆయన భక్తి క్షేత్రంలో కులమత భేదాలకు తావులేదని బోధించాడు. ఆయన నిర్వికారులు, ఉత్సాహవంతులైన వారిని కొందరిని సంఘటిత పరిచాడు. నేడు కూడా వారు బైరాగులని ప్రసిద్ధిచెందివున్నారు. ఈయన ఈ భక్తిభావనను సంస్కృతభాషలో కాకుండా, హిందీ భాషలో ప్రచారం చేసిన కారణంగా, అది ఎంతో లోకప్రియతను సంతరించుకొన్నది.

భగవత్ప్రాప్తికి సాధనంగా దాస్య-భక్తి స్వీకరించుట:- శరీరాలన్నిటిలోనూ మానవశరీరం ఉత్కృష్టమైనదని, దాని ద్వారా సర్వారిష్టాలను ఎదుర్కొనవచ్చునని తులసీదాస్ భావించాడు. అందుచేత ఈ శరీరాన్ని భోగాలాలసతకు కాకుండా పరమార్థసాధనకు వినియోగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి కర్మ, జ్ఞానము మరియు భక్తి, మూడు మార్గాలని శాస్త్రాలు చెల్లడించాయి. శుభ కర్మలు ఫలితం శుభమే అవుతుందన్న కారణంగా, కర్మవలన జీవుని మనశుద్ధి సాధ్యం కాదని తులసీదాస్ భావించాడు. ప్రాపంచిక క్లేశాలను దిగమింగుటలో జ్ఞానం ఉపయోగపడుతుందని, అయితే దాని స్వరూపనిరూపణ, సాధన మొదలగునవి కఠిన తరమైన కారణంగా అది సర్వజన సులభం కాదని ఆయన ఉద్దేశ్యం. అందుచేత భక్తి ఒక్కటే భగవత్ప్రాప్తికి సులభ సాధనమని రామోపాసక శాఖ కవులు భావించి రాముని యజమానిగానూ, తమను సేవకులుగానూ సంభావించుకుని దాస్య భావ భక్తిని స్వీకరించారు.

ఔచిత్యపోషణ:- రామోపాసకశాఖ కవులు సృష్టించిన రామకావ్యాలలో ఔచిత్యపోషణ, మర్యాద నిర్వహణ, చక్కగా పోషించబడ్డాయి. తులసీదాస్ సంయోగ, వియోగ శృంగారాలు రెంటికీ తన కావ్యంలో సముచిత స్థానమిచ్చినప్పటికీ, వాటి పోషణలో ఎప్పుడూ హద్దులు దాటలేదు. తులసీదాస్ రాముడు, మర్యాద- పురుషోత్తముడైన కారణంగా తులసీదాస్ పాత్రలన్నీ తమ తమ మర్యాదను చక్కగా పోషించాయి. గుహుడు వశిష్ఠమహర్షుని దూరంనుండే చూసి భూమిపైవాలి సాష్టాంగదండ ప్రమాణమాచరించగా, వశిష్ఠుడు గుహునికి శ్రీరామునికి ప్రియమైన వాడుగా భావించి తన కౌగిట చేర్చుకొనుటకు సిద్ధపడ్డాడు. దాస్య- భావనను స్వీకరించిన కారణంగా రామ కావ్యంలో విశృంఖలతకు స్థానం లేకుండాపోయింది.

సమన్వయభావన:- ఈ రామోపాసక శాఖ కావ్యాలలో సంకుచిత తత్వం మనకెక్కడా కనుపించదు. విష్ణ్వవతారమైన శ్రీరామచంద్రుని తన ఆరాధ్యదైవంగా భావించినా, తులసీదాస్ విఘ్నేశ్వర వందన చేసాడు. శివుని-రాముని పరస్పరం ఒక అభిన్నమైన ప్రేమికులుగా చిత్రీకరించాడు. భక్తికి ప్రాధాన్యత నిచ్చినప్పటికీ, జ్ఞాన, కర్మలను అలక్ష్యం చెయ్యలేదు. అందుచేత ఈ రామకావ్యాలలో ప్రతిచోట మనకు భావన దర్శనమిస్తుంది.

(మిగతా జూలై 9 'సాహితి'లో)

నాలుగు దశాబ్దాలనాటి పాలా

బొమ్మ, రమణల పేర్ల చుట్టూ ఇప్పటికే ఒక మాయ అల్లుకొని ఉన్నది. బాపు బొమ్మలు, సినిమాలు, రమణ రచనలు వాళ్ళిద్దరికీ అపారమైన ఖ్యాతిని ఆర్జించి పెట్టాయి. బాపులాగ అక్షరాలు రాయడానికీ, బొమ్మలు గీయడానికీ, రమణలాగ మాటల విరుపులో, కొత్తమాటల సృష్టిలో పోస్యం ఒలికించడానికీ ప్రయత్నించే వాళ్ళు కోకొల్లలుగా ఉన్నారు. ఈ స్థాయికి చేరుకోవడానికి వెనుక సత్తిరాజు ఇక్కీ నారాయణ, ముళ్ళపూడి వెంకట రమణలు బాపు రమణలుగా ఎదుగుతున్న క్రమంలో గీసిన గీతలూ రాసిన రాతలూ ఇవాళ చూడడమూ చదవడమూ ఆసక్తికరంగా ఉంటుంది.

"వలభై ఏళ్ళనాటి రాతలూ గీతలూ దులిపి బజార్లో ఆరేయ్యడం కత్తీలేని అపాంకారం" అని కొందరు అంటారనీ, "కాదులే పాపం! మమకారం" అని మరి కొందరు అంటారనీ, "అలా మాట సవరించడం అదోరకం చమత్కారం" అని ఇంకొందరు అంటారనీ తెలిసి కూడ "నిజానికిది ఏ కారమో నిర్ణయించే పాఠకులకి" ఒక నమస్కారంతో ఈ పుస్తకాన్ని అందించారు బాపు రమణలు. "వాళ్ళదియమలేస్టు లెండి" అని 'మస్కా'రమూ బ్రాకెట్లో తగిలించారు!

1950ల నాటి సినిమా రివ్యూలు, కార్టూన్లు, కార్టూన్లు, జోకులు, మకతికలు వగైరా అని సబ్‌టైటిలించుకున్న ఈ "బాపూ రమణీయం" రమణీయం అవునో కాదో ఒక్క మాటలో చెప్పలేం. 272 పేజీల నిండా బాపూరే అనిపించేవీ, రమణీయమైనవీ, విన్నవ్వు వెలిగించేవి, చిరుకోపం తెప్పించేవి, పగలబడి నవ్వించేవీ, పదపదరణాలా కోప్పడాలనిపించేవీ, ఏమీ అనిపించనివీ ఎన్నెన్నో ఉన్నాయి.

ఈ పుస్తకంలో ఎక్కువ భాగాన్ని ఆక్రమించినవి సినిమా రివ్యూలే గనుక ముందుగా వాటి గురించే చెప్పుకుందాం. ఈ రివ్యూలను చూడగానే మొట్టమొదట చాల రిఫ్రెషింగ్‌గా అనిపించింది. ఇప్పుడు ఎంత చెత్త చిత్ర రాజాన్నయినా "అద్భుతం, పరమాద్భుతం" అని కీర్తించి, అడ్జస్టుమెంటుల్లు దండుకోవాల్సిన రోజులు నడుస్తున్నప్పుడు, అడ్జస్టుమెంటు వారి ప్రమేయం లేకుండా సినిమా గురించి కుండబద్దలు కొట్టినట్టు రివ్యూ రాయడం చాల సంతోషంగా అనిపిస్తుంది. 1950 దశకం అటువంటి స్వర్ణయుగం అన్నమాట.

ఏ సినిమా గురించయినా ఉన్నది ఉన్నట్టుగా, తోచిది తోచినట్టుగా రివ్యూ రాయగలిగిన స్థితి ఉన్నప్పుడే సినిమా విలువలకు, సమీక్ష విలువలకు న్యాయం జరుగుతుంది. గుణదోష నిర్ధారణ ఎప్పుడైనా భవిష్యత్తులో గుణాల వృద్ధికే ఉపయోగపడుతుంది గాని, ఆ నిర్ధారణను నిందగా భావించడం తగదు. ఈ అర్థంలో జయభేరి, సిపాయి కూతురు, మనోరమ, పెద్దరికాలు, జయవిజయ, బట్టీ విక్రమార్క, భాగ్యదేవత, పెళ్ళిసందడి, ఆడపెత్తనం చిత్రాల సమీక్షలు చాల ఉపయోగకరమైనవి. ఆ సమీక్షలలో సాగిన గుణదోష నిర్ధారణ సరైనదయినా కాకపోయినా, పద్ధతి మాత్రం అనుసరించదగినది. "సాగు తోంది" అని దీర్ఘం తియడంలోను, "ఈ చిత్రంచూసి కథాప్రకారాన్ని పసిగట్టి సరిగ్గా చెప్పగలిగితే, బ్రహ్మలివారు అది ఆధారంగా మరో నవల వ్రాయగలరు" అని వ్యాఖ్యానించడం లోను, "చెప్పదలచుకున్న ముక్క తేల్చుకుని దాని చుట్టూరా కథ అల్లడం, సంఘటనలు కల్పించడం లోకం మీద కథకుల పద్ధతి, సినిలోకంమీద తీరు వేరు" అని సినిమా దర్శనూక్ష్మాన్ని చెప్పడంలోను, "...ఈ చిన్న కథను పదపారువేల అడుగుల పొడుగు సాగదియ్యడానికి బాక్సాఫీస్ పగ్గాలు కట్టి లాగవలసి వచ్చింది. తత్ఫలితంగా కథ తెగినదోట్ల అతుకులూ, అవి లేనిదోట్ల గతుకులూ ఏర్పడ్డాయి..." అని నిర్మొహమాటంగా చెప్పడంలోను, "...అప్పుడే కథకి ఏం చేయాలో తోచక సాగుదామా ఆగుదామా అనుకుంటూవుండగా మాయలఫకీరు ప్రత్యక్షమై కథకి ధైర్యం చెప్పి..." అని పరిహాసం లాంటి వాస్తవం చెప్పడంలోను, "సినీ అసందర్భాలన్నీ సమిష్టిగా ఒక చోట సందర్భపడ్డ ఈ చిత్రంలో" అని చేదునిజం ప్రకటించడంలోను, ఇదివరకే తెలిసిన రమణమార్కు



కనబడుతుంది గాని, మామూలు రమణ ప్రయోజనం ఆనందం మాత్రమే కాగా, ఇక్కడ కొంచెం ఆలోచన కూడ కలుస్తుంది.

ఇది మాత్రమే కాక పూర్తిగా ఆలోచన అవసరమైన అవగాహనలు కూడ ఉన్నాయి: "చలనచిత్ర నిర్మాణం కళ అనే రోజులు వెనకబడి వ్యాపారం అనే రోజులు ముందుకు వచ్చిన ఈ రోజుల్లో వెయ్యి వంకర డొంకలయినా తిప్పి కథని కంచికి చేర్చించు అనేది ఒక బాక్సాఫీసు సూత్రం". "ఆపాచాల మీద మనుషుల్ని మర బొమ్మల

దక్షిణమధ్య రైల్వే

రైలు ప్రయాణికులకు ఛార్జీలలో రాయితీలు

భారత రైల్వేలు దేశానికి జీవనాడిగా పరిగణింపబడుతోంది. రైలు ప్రయాణీకులకు ఉత్తమ సేవలు అందించే ప్రయత్నంలో భాగంగా, ఛార్జీలలో కొన్ని ప్రత్యేక-రాయితీలను రైల్వేలు కల్పిస్తున్నాయి. కొన్ని ముఖ్యమైన రాయితీలు దిగువనీయబడినవి.

వ. నెం.	ఛార్జీలలో రాయితీలకు అర్హులైన వ్యక్తులు	రాయితీ శాతం	అర్హతగల తరగతి	చూపవలసిన/దాఖలు చేయవలసిన సర్టిఫికేట్/ పత్రం	ప్రయాణీకులు వెంట తీసుకొని వెళ్లవలసిన పత్రాలు
1.	65సం.లకు మించిన వయోవృద్ధులు 500 కిమీ. మించిన ప్రయాణాలకు.	25	II	టిక్కెట్టు కొన్నప్పుడు వయో నిర్ధారణ పత్రాలు చూపనవసరం లేదు.	వయో వృద్ధులైన వారు తమ వెంట, వయసును నిర్ధారించే సర్టిఫికేట్‌ను పంచాయతీ/కలెక్టరేట్/స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్/రేషన్ కార్డు వయసు గుర్తించినది తీసుకొని రావలెను. దీని వలన టిక్కెటు చెకింగ్ సమయంలో ఎలాంటి యిబ్బంది వుండదు.
2.	విద్యారంగంలో విశేష కృషి చేసి, జాతీయ పురస్కారం లభించిన ఉపాధ్యాయులు.	50	II	జిల్లా విద్యాశాఖాధికారి జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డు, టిక్కెట్లు కొనుగోలు చేయునపుడు, గుర్తింపు కార్డుకు ఫొటోస్టాట్ కాపీని యివ్వవలసి వుంటుంది.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు గుర్తింపు కార్డు.
3.	ఉత్పత్తి, అన్వేషణ రంగాలలో ప్రధానమంత్రి నుంచి (శ్రమశక్తి బహుమతి/ శ్రమరత్న/శ్రమభూషణ/శ్రమవీర్/శ్రమశ్రీ/శ్రమదేవి అందుకున్న పారిశ్రామిక కార్మికులు.	75	II	కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన గుర్తింపు కార్డు. టికెట్ కొనునపుడు ఈ గుర్తింపు కార్డుకు ఫొటోస్టాట్ కాపీని యివ్వవలసి వుంటుంది.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు గుర్తింపు కార్డు.
4.	క్రీడాకారులు- అర్జున్ అవార్డు గ్రహీతలైన ఉత్తమ క్రీడాకారులు.	30	II	స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన గుర్తింపు కార్డు టిక్కెట్ కొనునపుడు పై గుర్తింపు కార్డుకు ఫొటోస్టాట్ కాపీని యివ్వవలసి వుంటుంది.	కన్సెషన్ టిక్కెట్‌తో పాటు గుర్తింపు కార్డు.
5.	ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు	50	II	స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన గుర్తింపుకార్డు టిక్కెట్ కొనునపుడు పై గుర్తింపు కార్డుకు జిరాక్స్ కాపీని యివ్వవలసి వుంటుంది.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు గుర్తింపుకార్డు.
	[illegible]ర్య సాహసాలు ప్రదర్శించినందుకు [illegible]ష్ట్రపతి పోలీస్ మెడల్ మరియు [illegible]ము పోలీస్ మెడల్ లభించిన [illegible]సిక	50	II	దేశీయాంగ శాఖచేజారీ చేయబడిన గుర్తింపు కార్డు. టిక్కెట్ కొనునపుడు పై గుర్తింపు కార్డుకు ఫొటో స్టాట్ కాపీని యివ్వవలసి వుంటుంది.	కన్సెషన్ టిక్కెట్‌తో పాటు గుర్తింపు కార్డు.
	[illegible]కానికి గ్యాలంట్రీ/మహా వీరచక్ర/కీర్తి-[illegible]పోషణం : శౌర్యచక్ర వంటి పతకాలు ఉంటే/స్వీకృతుల వితంతువులోపం :	50	II	రక్షణ మంత్రిత్వశాఖ జారీ చేసిన గుర్తింపు కార్డు. టిక్కెట్ కొనునపుడు, అట్టి గుర్తింపు కార్డుకు ఫొటోస్టాట్ కాపీని యివ్వవలసి వుంటుంది.	కన్సెషన్ టిక్కెట్‌తో పాటు గుర్తింపు కార్డు.
	[illegible]ందని వైద్యులచే అంగ వైకల్యతా పోషకాల. [illegible] నక్షత్రాతం [illegible]బడితోరు) లేనప్పుడు [illegible]గల స్థితిలో [illegible]	75 (ఒక్కొక్కరికి)	I లేదాII	ప్రభుత్వ డాక్టరు లేదా ఆర్థోపెడిక్ సర్జన్ జారీ చేసిన ఒరిజినల్ సర్టిఫికేట్. టిక్కెట్టు కొనునపుడు ఆ స్టేషన్‌లో పై సర్టిఫికేట్‌కు ఫొటో స్టాట్ కాపీని యివ్వవలెను. సర్టిఫికేట్ జారీ చేసిన తేదీ నుండి 3 సంవత్సరాలు మాత్రం చెల్లును.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్.
	[illegible]శేరు. [illegible]ర్ తో వ్యక్తి-[illegible]శేరు, మూగవారు ([illegible]మువును). [illegible]తో రెండు కూడా వుండ[illegible]మువుడు ఒంటరిగా ప్రయాణం చేయు[illegible]ము) (ఎస్కార్ట్ అనుమతించబడద[illegible]	50	I లేదాII	ప్రభుత్వ డాక్టరు జారీ చేసిన ఒరిజినల్ సర్టిఫికేట్. టికెట్ కొనునపుడు ఆ స్టేషన్ వద్ద పై సర్టిఫికేట్‌యొక్క ఫొటోస్టాట్ కాపీని యివ్వాలి. సర్టిఫికేట్ జారీ చేసిన తేది నుండి 3సం.లు చెల్లును.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్
0.	మానసికంగా దెబ్బ తిన్న, ఒక తోడు ప్రయాణం చేయులేని స్థితిలోని తప్పని సరి పరిస్థితులలో.	75 (ఒక్కొక్కరికి)	I లేదాII	ప్రభుత్వ డాక్టరు/హాస్పిటల్ జారీ చేసిన ఒరిజినల్ సర్టిఫికేట్. టికెట్ కొనునపుడు, పై సర్టిఫికేట్‌కు ఫొటోస్టాట్ కాపీని యివ్వాలి. సర్టిఫికేట్ జారీ చేసిన తేది నుండి 3సం.లు చెల్లును.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్.
11.	[illegible]ర్యా[illegible] యుద్ధంలో చనిపోయిన జవాన్ల, [illegible]లు.	75	II	జిల్లా సైనిక బోర్డు, రక్షణ మంత్రిత్వశాఖ జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డు. టికెట్టు కొనునపుడు స్టేషనువద్ద పై గుర్తింపు కార్డు, ఫొటోస్టాట్ కాపీని యివ్వవలెను.	కన్సెషన్ టిక్కెట్‌తోపాటు ఒరిజినల్ గుర్తింపు కార్డు.
12.	[illegible]చిన భారత శాంతి దళాలలో మరణించిన జవాన్ల భార్యలు శ్రీలంక పోరులో మరణించిన సిబ్బందియొక్క భార్యలు	75	II	జిల్లా సైనిక బోర్డు, రక్షణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డు. టిక్కెట్ కొనునపుడు స్టేషన్ కార్డు పై గుర్తింపుకార్డుకు ఫొటోస్టాట్ కాపీని యివ్వవలెను.	కన్సెషన్ టిక్కెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపుకార్డు.
13.	[illegible]దాదులలో [illegible] పోలీసుల భార్యలు.	75	II	సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్/డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ జారీ చేసిన గుర్తింపు కార్డు. టిక్కెట్టు కొనునపుడు పై గుర్తింపు కార్డుకు, ఫొటో స్టాట్ కాపీని యివ్వవలెను. ఈ గుర్తింపు కార్డు శాశ్వతము.	కన్సెషన్ టికెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డు.
14.	అంధులు ఎస్కార్ట్‌తోగాని, ఎస్కార్ట్ లేకుండా గాని (రెండు కళ్లుపూర్తి గ్రుడ్డి).	75 (ఒక్కొక్కరికి)	I లేదాII	రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్/ హెడ్ ఆఫ్ది ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ బ్లయిండ్/హాస్పిటల్స్ జారీ చేసిన ఒరిజినల్ సర్టిఫికేట్ స్టేషన్‌లో టిక్కెట్ కొనునపుడు పై సర్టిఫికేట్‌కు ఫొటోస్టాట్ కాపీని యివ్వవలెను. ఈ సర్టిఫికేట్ జారీ చేసిన తేది నుండి 3సం.లు చెల్లును.	జర్నీ టికెట్‌తోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్
15.	గుర్తింపబడిన సంస్థలలో చదువుతున్న అంధ విద్యార్థులు (ప్రతి ఇద్దరు పిల్లలు/విద్యార్థులకు ఒక ఎస్కార్ట్ ఉచితం).	75	I లేదాII	హెడ్ మాస్టర్/ప్రిన్సిపాల్ ఆఫ్ది ఇన్‌స్టిట్యూషన్ జారీ చేసిన సర్టిఫికేట్.	స్టూడెంట్స్ పాయిల్ కన్సెషన్ టికెట్.
16.	క్షయ రోగులు, అడ్మిషన్/డిస్‌చార్జి/పీరియాడికల్ చెక్ అప్/రీ అడ్మిషన్ కోసం తోడు మనిషితో/లేకుండా.	75 (ఒక్కొక్కసారి)	I లేదాII	గుర్తింపబడిన టి.బి. హాస్పిటల్/ గాని శాస్త్రోరియం ఆఫీసర్ యిన్‌ఛార్జి జారీ చేసిన సర్టిఫికేట్.	జర్నీ టికెట్ మరియు టి.బి. రోగులకు కన్సెషన్ రేటుపై ఎండార్స్‌మెంటు చేసిన ఫారం.
17.	కాన్సర్ రోగులు, అడ్మిషన్/డిస్‌చార్జి/పీరియాడికల్ చెక్ అప్/రీ అడ్మిషన్ కోసం తోడు మనిషితో/లేకుండా.	75 (ఒక్కొక్కరికి)	I లేదాII	గుర్తింపబడిన కాన్సర్ హాస్పిటల్/ఇన్‌స్టిట్యూషన్ ఆఫీసర్ యిన్‌ఛార్జి నుండి సర్టిఫికేట్.	జర్నీ టికెట్ (కాన్సర్ రోగిగా ఎండార్స్‌మెంటు చేసిన ఫారం)
18.	సెంట్రల్ బోర్డ్ ఆఫ్ వర్కర్స్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పొందటానికి వెళ్లు పారిశ్రామిక కార్మికులు (కనీసం 20-మంది).	50	II	గుర్తింపబడిన రైల్వే అధికారిచే రీజినల్ డైరెక్టర్ వారి ఉత్తర్వు ప్రకారం ధృవీకరించబడిన సర్టిఫికేట్.	కన్సెషన్ ఆర్డరుయొక్క పాసింజరు పాయిల్ మరియు రీజినల్ డైరెక్టర్ సంతకంతో గల వర్కర్ల జర్నీ టిక్కెటు
	సీజన్ టిక్కెట్లలో రాయితీలు				
19.	ఒంటరిగా ప్రయాణించే అంధులు లేదా ఎస్కార్ట్‌తో వెళ్లవలసినపుడు (150 కి.మీ. గరిష్ట పరిమితికి లోబడి)	50 (ఒక్కొక్కరికి)	I లేదాII	రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్స్/ హెడ్ ఆఫ్ది ఇన్‌స్టిట్యూషన్ ఫర్ బ్లయిండ్ జారీ చేసిన సర్టిఫికేట్	సీజన్ టికెట్ ఫొటోతో సహా.
20.	ఎముకలకు సంబంధించి అంగ వికలురకు/పారాప్లెజిక్ పర్సన్స్- వారి ఎస్కార్ట్‌తో (గరిష్ట ప్రయాణం 150 కి.మీ. వరకు).	50 (ఒక్కొక్కరికి)	I లేదాII	ప్రభుత్వ డాక్టర్/ఆర్థోపెడిక్ సర్జన్ జారీ చేసిన సర్టిఫికేట్.	సీజన్ టికెట్ ఫొటోతో.
	చెవుడు, మూగ వ్యక్తులు (రెండు	50	I/II	ప్రభుత్వ డాక్టర్ జారీ చేసిన సర్టిఫికేట్.	సీజన్ టికెట్ ఫొటోతో.

తుపానుబాధితులకు 'జింక్' గృహాలనీడ

విశాఖపట్నం, జూలై 1: (నవవార్త): వరదబాధితులకు అనేక సంస్థలు శాశ్వత గృహనిర్మాణం వంటి కార్యక్రమాలు చేయడానికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న తరుణంలో మునగపాక మండలం చూచికొండు గ్రామంలో 69 గృహాల నిర్మాణానికి శంకుస్థాపనచేసి తుపాను వరదబాధితుల కార్యక్రమంలో హిందుస్థాన్ జింక్ ఒక అడుగు ముందుకివేసింది. ఈ శంకుస్థాపన కార్యక్రమం చేస్తూ హిందూస్థాన్ జింక్ జనరల్ మేనేజర్ శ్రీ ఎ. పి. ముఖర్జీ ఈ గృహనిర్మాణ కార్యక్రమం రు.25 లక్షల వ్యయంతో చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ దయాచారి మాట్లాడుతూ తుపాను వరదబాధితుల సహాయ కార్యక్రమంలో ప్రభుత్వం, యాజమాన్య, పరిశ్రమలు, జాతీయబ్యాంకులు, స్వచ్ఛంద సంస్థల చేసిన సేవలను ఆయన కొనియాడారు. సేవాకార్యక్రమంలో గృహనిర్మాణానికి హిందూస్థాన్ జింక్ శ్రీకారం చుట్టుతున్నందుకు జిల్లాకలెక్టర్ అభినందించారు. హిందూస్థాన్ జింక్ సంస్థ చేస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొని గృహనిర్మాణ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. జింక్ జనరల్ మేనేజర్ శ్రీ ముఖర్జీ కృతజ్ఞతలు చెబుతూ ఈ గృహనిర్మాణ కార్యక్రమం మూడు నెలల్లో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం ఇచ్చిన సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిలీఫ్ కమీషనర్ శ్రీ సి. వి. ఎస్. వెంకటరమణ, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

శిక్షా విద్యార్థులబంద్‌ని ఎదుర్కొంటాం: వర్మ

అమృతసర్, జూలై 1: వచ్చే సోమవారం అఖిల భారత్ శిక్షా విద్యార్థి సంఘం తలపెట్టిన బంద్‌ను విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన చర్యలన్నిటిని ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటుందని పంజాబ్ గవర్నర్ శ్రీ వీరేంద్రవర్మ శుక్రవారం ఇక్కడ తెలిపారు.

ప్రజల సాధారణ జీవన విధానానికి ఎటువంటి విఘాతం ఏర్పడకుండా గట్టి చర్యలు తీసుకుంటామని, రైళ్లు, బస్సులు యధావిధిగా నడిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

ఈనెల 24న అరెస్టయిన విద్యార్థి సంఘ నాయకుడు శ్రీ మంజిత్‌సింగ్ విడుదలను డిమాండ్ చేస్తూ శిక్షావిద్యార్థి సంఘం బంద్‌కి పిలుపునిచ్చింది.

సరిహద్దు జిల్లా అయిన గురుదాస్‌పూర్ జిల్లా ప్రాంతంలోని గ్రామాలను సందర్శించిన తరువాత ఇక్కడికి వచ్చిన గవర్నర్ మాట్లాడుతూ ఆయా ప్రాంతాలలో తనకు ఏ విధమైన ఫిర్యాదులు అందలేదని అన్నారు. చట్టం తన పనిని నెరవేర్చలేక పోవడం గానీ, పోలీసులు పెచ్చుమీరడం గానీ తనకి ఎక్కడా కనిపించలేదని ఆయన అన్నారు.

సరిహద్దు రక్షక దళం నిర్వహిస్తున్న పనితీరుపట్ల శ్రీ వర్మ సంతృప్తి వ్యక్తం చేసారు. రాష్ట్రంలో సౌరజీవితాన్ని పునరుద్ధరించడం ముందుగా చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

హైదరాబాద్ మింట్ దొంగల అరెస్ట్

తిరువిరావల్లి, జూలై 1: క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులను రామ్‌జినగర్ బస్టాండ్ వద్ద అరెస్టు చేసి వారివద్దనుండి రు.1.5 లక్షలు స్వాధీనం చేసుకొన్నారు. ఈ నెల 2న హైదరాబాద్ మింట్ ఫ్యాక్టరీ కాషియర్‌నుండి దోపిడి అయిన మొత్తం కూడా ఉంది.

ఈ దోపిడీతో సంబంధమున్న మరో ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు సాగుతోంది. అరెస్టుచేసిన వారిని జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ 15 రోజులపాటు కస్టడికి పంపారు.

శంషాబాద్ మండలంలో అనుమతిలేని స్కూళ్లు

హైదరాబాద్, జూలై 1: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో ప్రభుత్వం గుర్తించిన ఆంగ్లీష్ మీడియం పాఠశాల "నేతాజీ ప్రాథమికోన్నత పాఠశాల" ఒక్కటేనని, కనుక అనుమతిలేని స్కూళ్లలో పిల్లలను చేర్పిస్తే అందుకు పెద్దలే బాధ్యులను మండల విద్యాశాఖాధికారి హెచ్చరించారు.

విలేకరిమీద విరుచుకుపడిన ఉప్పల్ వైస్‌ఛైర్మన్

ఉప్పల్, జూలై 1: ఉప్పల్ మున్సిపాల్టీలో జరిగిన భూ ఆక్రమణల మీద స్పందించి వార్త రాసినందుకు ఉదయం విలేకరి శ్రీ కె. బాలేశాన్ని ఉప్పల్ వైస్ ఛైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణ, అతని అనుచరుడు తీవ్రంగా దూషించారు.

వాస్తవాలను ప్రచురించినందుకు ఉదయం విలేకరిమీద ఆగ్రహపడిన ఉప్పల్ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, అతని అనుచరుడు బహిరంగ క్షమాపణలు చెప్పాలని అంబర్‌పేట యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ జి. సుదర్శన రెడ్డి, శ్రీ ఎస్. విశ్వనాథం డిమాండ్ చేశారు. క్షమాపణలు తెలుపని ఎడల వైస్ ఛైర్మన్ ఇంటిముందు ధర్నా నిర్వహించగలమని వారు హెచ్చరించారు.

రంగారెడ్డి బి.జె.పి. నాయకులు శ్రీ ప్రభాకర్ కూడా వైస్ ఛైర్మన్ విలేకరికి క్షమాపణ తెలపాలని డిమాండ్ చేశారు.

గృహవైద్య శిక్షణ

హైదరాబాద్, జూలై 1:: పౌరసంక్షేమ మండలి జూలై 1 నుంచి 15 వరకు గృహవైద్య శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది. ఆయుర్వేద వైద్య విధానం గురించి బోధిస్తారు. శ్రీ కె. సత్యనారాయణస్వామి శిక్షణనిస్తారు. ఆసక్తిగల మహిళలు కోర్సులో చేరవచ్చు. కోఠివద్ద ఆయుర్వేద హాల్త్ సెంటరులో ఈ తరగతులు నిర్వహిస్తారు.

టి.టి.ఐ.ఎంట్రన్స్ టెస్టు

హైదరాబాద్, జూలై 1: ప్రభుత్వ డిఐఇటి- టిటిఐ కామన్ ఎంట్రన్స్‌టెస్టు జూలై 14న జరుగుతుందని డి.ఇ.ఓ. హైదరాబాదు ప్రకటించారు.

లారీప్రమాదంలో స్కూటరిస్టుకి గాయాలు

సికింద్రాబాద్, జూలై 1: సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లి వాటర్ రిజర్వాయర్ ప్రక్కనున్న ప్రధాన రహదారిమీద లోడు తీసుకువెళుతున్న ఒకలారీ స్కూటరిస్టును బలంగా ఢీకొనటంతో, స్కూటర్ నడిపే వ్యక్తికి తీవ్రమైన గాయాలయ్యాయి.

మారేడ్‌పల్లి నుండి బేగంపేటవైపు వెళుతున్న ఆ లారీ ఆల్విన్ స్కూటర్‌పై వెళుతున్న వ్యక్తిమీదుగా దూసుకుపోయింది. ఆ వ్యక్తితోపాటు స్కూటర్ కూడా లారీ ముందుచక్రం క్రిందపడి నలిగిపోయింది. మనిషిమాత్రం కొన ఊపిరితో ఉండగా ఆసుపత్రిలో చేర్పించారు.

ఈ ప్రమాదం ఉదయం 8 గంటలకు జరిగింది. సికింద్రాబాద్ మార్కెట్‌స్ట్రీట్ ట్రాఫిక్ పోలీసులు లారీని అదుపులోకి తీసుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు. (కం)

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షల హాల్ టిక్కెట్లు పంపిణీ

అనంతపురం. జూలై 1: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8వ తేదీ ఆదివారంనాడు నిర్వహించనున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కామన్‌పరీక్షలలో అనంతపురంలో పరీక్షలు వ్రాయగోరు అభ్యర్థుల హాల్‌టిక్కెట్లు పోస్టు ద్వారా పంపించామని పరీక్షల కో ఆర్డినేటరు, అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ వై. ఆంజనేయులు ప్రకటించారు. ఈనెల 4వ తేదీలోగా హాల్‌టిక్కెట్లు లభించని అభ్యర్థులు ఈనెల 5, 6తేదీలలో ఒక పాస్‌పోర్టుసైజు ఫోటో రూ. 12 నగదు జమచేసి, తమ కార్యాలయంలో డూప్లికేట్ హాల్‌టిక్కెట్లు పొందవచ్చని ఆయన తెలిపారు. (వి)

ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ సంఘ నిరసన

అనంతపురం, జూలై 1: ఈ సంవత్సరం జనవరి నుండి మార్చివరకు మేనేజ్‌మెంట్ కార్మికులకు చెల్లించవలసిన కరువుభత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని యూనిఫారం వెంటనే సంపిణీచేయాలని ఎ.పి. ఎస్. ఆర్.టి.సి. ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె.వీరప్ప డిమాండ్ చేశారు. శనివిక్షణలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భోజన విరామసమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. (వి)

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నం.9/DL/1990 తేది:26-6-90

ఈ దిగువ పనులకు డివిజనల్ ఇంజనీర్, డల్లింగ్, ద.మ.రైల్వే విజయవాడవారిచే 27-7-90 నాడు మ.3-00 గం.వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనిపేరు	సుమారు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన దరావత్తు సొమ్ము రూ.
1.	విజయవాడ-వేగన్ డిపో ఆధునీకరణ-ఎఎ మ్ఇ కార్యాలయనిర్మాణం. (ఒక అంశం మాత్రం)	5,75,446/-	11,600/-

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీతపారంలందే వుండవలెను. ప్రతి టెండరు ఖరీదును చీఫ్ క్యాషియర్ ద.మ.రైల్వే, విజయవాడ, గుంతకల్ మరియు హుబ్లీ లేదా దక్షిణమధ్యరైల్వేకు చెందిన ఏ స్టేషన్‌మాస్టర్‌కైనా చెల్లించి వ్యక్తిగతంగా 25-7-90 నాడు 6-00 గం.లవరకు పోస్టుద్వారా 19-7-90 నాటికి పొందిన నగదురశీదును టెండరుఫారంతో అభ్యర్థించు ఉత్తరంతోపాటు జతచేసి సంపవలెను. టెండరుఫారంలు బదిలీ చేయబడవు.

1) వ్యక్తిగతంగా టెండరుఫారంల సెట్టుఒక్కింటికి రూ.106-05.
2) పోస్టుద్వారా టెండరుఫారం సెట్టుఒక్కింటికి రూ.131-05. (ఎస్.టి. మరియు సర్‌ఛార్జీలతో కలిపి)

ఈ కార్యాలయంనందు సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

1) టెండరుజారీతై అఖరుతేది(పోస్టుద్వారా) 19-7-90
2) టెండరుజారీతై అఖరుతేది(వ్యక్తిగతంగా) 25-7-90
3) ధరావత్తుసొమ్ము డిపాజిట్టుచేయడానికి అఖరితేది 27-7-90 నాడు మ.2-00 గం.వరకు.
4) టెండర్లు పొందువరచుటకు అఖరుతేది 27-7-90నాడు 3-00 గం.ల వరకు.
5) టెండర్లు తెరచునసమయం మరియు తేది 27-7-90 నాడు 3-30 గం.

(సం)డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం,
డల్లింగ్/విజయవాడ

PUB 204/90-91

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నం.CW/148/WV/4438

ఈ క్రిందగల పనులకుగాను ఓపెన్ టెండర్లు పిలువేసిన కవర్లలో రేటు/వర్షెంటేజ్ పద్ధతిమీద టెండర్లు 23-7-90నాడు మ.1 గంటవరకు ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ	ధరావత్తు సొమ్ము డిపాజిట్
1.	1.KZJ-BPQ Section. Improvements to Road surfaces at Manned level crossings gate Nos. 1,2,4,9,11,13, 19,23,26,&29onPWI/N/KZJ Section;	1,86,760/-	4,669/-
2.	SC-KZJ Sec. Improvements to Road surfaces at Manned level crossings gates Nos. 36,37,40,42,46,47,48,51,53, 54,55,57,&58 on PWI/Aler section.	2,10,003/-	5,251/-

గమనిక: ప్రతి పనిదేనికదే ఒక విడిపని.

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. ప్రతి టెండరునకు రూ.106-05 (నూట ఆరు రూపాయల ఐదు పైసలు మాత్రం) చీఫ్/డివిజన్‌ల్/కేషియర్(పే), దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికిగాని లేదా దక్షిణమధ్యరైల్వేపైగల ఏదైనా స్టేషన్‌మాస్టర్‌వకుగాని చెల్లించవలెను. ఈ కార్యాలయంనందు సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరస్కరించబడును.
2. దరావత్తుసొమ్ము జతపరచని టెండర్లు కాచితంగా తిరస్కరించబడును.
3. టెండరుఫారం జారీతై అభ్యర్థనలు 19-7-90 నాడు సా.5-00 గం.వరకు అందుకోబడును. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో 23-7-90నాడు మ. 3గం.లకు తెరువబడును. టెండర్లు తెరచునసమయంలో హాజరుకాదలచిన టెండరుదార్లు హాజరుకావచ్చును.

(సం)డివిజినల్ రైల్వేమేనేజర్/(బిజి)/(వర్క్స్),
దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్

PUB 202/90-91

1.	2.	3.	4.	5.	6.
	కూడ ఒక వ్యక్తికి వుండవచ్చును) గరిష్ట ప్రయాణం 150 కి.మీ దూరం వరకు)				
22.	మానసికంగా రుగ్మత గల వ్యక్తులు. వారి ఎస్కార్ట్‌తో (గరిష్ట ప్రయాణం 150 కి.మీ.లోపు)	50 (ఒక్కొక్కరికి)	I లేదాII	ప్రభుత్వ డాక్టర్/హాస్పిటల్ జారీ చేసిన సర్టిఫికేట్.	సీజన్ టికెట్‌తో పాటు ఫొటో.
23.	ఓష్టమీ రోగులు అనగా క్యాన్సరు వ్యాధికి ఆపరేషన్ చేయించుకొన్న వ్యక్తులు/అష్టమీ బ్యాగ్స్ ధరించిన వారు (బాడీ వేస్టేమ పేకరించు) గరిష్ట దూరం 150 కి.మీ. వరకు.	50	I లేదాII	గుర్తింపబడిన క్యాన్సర్ హాస్పిటల్/ఇన్‌స్టిట్యూషన్/ప్రభుత్వ హాస్పిటల్ జారీ చేసిన సర్టిఫికేట్. ఫొటోస్టాట్ కాపీ.	సీజన్ టికెట్ మరియు ఫొటో.

PUB 196/90-91

కాంగ్రెస్ పాలనా వైఫల్యాలే కారణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 1:

రాష్ట్రంలో సంభవించిన తుఫాన్ నష్టాలు అంచనా వేయటంలో ప్రభుత్వం తాలూకు వైఫల్యం వల్లనే తుఫాను రాజకీయ తుఫానుగా మారిందనీ, తద్వారా వరదలూ, ఘర్షణలూ, పోలీస్‌కాల్పులూ జరిగాయనీ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కిషన్‌రెడ్డి అన్నారు. విజయవాడలో జూలై 22, 23, 24 తేదీలలో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు కొన్ని తీర్మానాలు చేశామని ఆయన తెలిపారు. కోస్తా ప్రాంతపు డెల్టాలో వ్యవస్థను మెరుగుపరచాలనీ, యుద్ధప్రాతిపదికన చెరువులు, కుంటలు, పంటకాలువలు, నదికరకట్టలు, సముద్రపు గరకట్టలు మరమ్మత్తు చేయాలని బిజెపి ఆంధ్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ విధానాలను విమర్శించి నేడు అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం చేసిన తప్పులనే చేస్తున్నదని శ్రీ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి బంధువులపైనా, మంత్రులపైనా వచ్చిన అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని బి.జె.పి.ఎం డిమాండ్ చేస్తున్నదనీ, అలాగే కేంద్ర ప్రభుత్వ రైతుల అప్పుల మాఫీ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకుండా మొండి వైఖరి ప్రదర్శించడాన్ని బిజెపి ఎం ఖండిస్తున్నదని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో ఉద్యోగ విరమణలపై స్థాపించబడిన వల్లీక్ సర్వీస్‌కమిషన్, కాలేజ్‌సర్వీస్ కమిషన్లు నిరుద్యోగుల నుండి ఫీజులను వసూలుచేసి, పరీక్షా ఫలితాలను వాయిదా వేస్తూ వ్యాపారం చేస్తున్నాయని బిజెపి ఎం భావిస్తున్నదని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు. ఖాళీగా వున్న 75 శాతం పోటు కళాశాల ప్రిన్సిపాల్ పదవులనూ, రెండువేల పైచిలుకు లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయకుండా, ఇన్నేళ్ళూ ఆ సంస్థలు చేసిన నిర్వాకం ఏమిటో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత వరకూ ఈ సర్వీస్ కమిషన్లు జరిపిన కార్యకలాపాలను బహిర్గతం చేయాలనితై ఒక శ్వేతపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని యువమోర్చా రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసినట్లు శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

కాశ్మీర్‌కల్లోలంపై నిరసన

జూలై మొదటివారంలో కాశ్మీర్ సమస్యపై దేశవ్యాప్తంగా జరిపే నిరసన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రంలోని 106 కేంద్రాలలో సభలు, సమావేశాలూ, ధర్నాలు తదితర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను కాశ్మీర్ విషయంలో చైతన్యవంతులను చేయాలని బి.జె.పి.ఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

అందులో భాగంగా జూలై 5న రాజధానిలో రాజ్‌భవన్ ఎదురుగా, జూలై 7న ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్ ఎదురుగా ధర్నా చేయాలని బిజెపి ఎం నిర్ణయించిందని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

వారణాసిలో జాతీయరాజకీయశిబిరం

ఆగస్టు 9, 10, 11 తేదీలలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జరగనున్న "అఖిలభారత యువజన రాజకీయ శిబిరం"లో పాల్గొనటానికి రాష్ట్రంనుండి వందమంది యువ ప్రతినిధులను పంపుతున్నామనీ, ఈ శిబిరంలో ప్రధాన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చలు జరుగుతాయని శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు.

అంబేద్కర్ శతజయంతి

భారతరత్న డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలను రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహించాలనీ బిజెపి ఎం నిర్ణయించింది.

అసమ్మతివాదులకు సోవియట్ పౌరసత్వం

మాస్కో, జూలై 1:

సోవియట్ వ్యతిరేకవిధానాలు అవలంబించి 1970 దశకంలో పౌరసత్వాన్ని కోల్పోయిన ముగ్గురు అసమ్మతివాదులకు సోవియట్ యూనియన్ పౌరసత్వాన్ని పునరుద్ధరించారు.

జీవశాస్త్రవేత్త జారెస్‌లు, మెద్వెదెవ్, మానవహక్కుల కార్యకర్త వ్లాదిమిర్ బుకోవ్‌స్కీమోవ్, తర్కశాస్త్ర ఆచార్యుడు అలెగ్జాండర్ ఎ.జినోవిఎవ్‌లకు యివ్వబడు పౌరసత్వాన్ని పునరుద్ధరించారు.

సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ సంస్కరణల ఫలితంగా గతంలో పౌరసత్వాన్ని కోల్పోయిన అనేకమంది అసమ్మతివాదులకు తిరిగి పౌరసత్వం లభిస్తోంది.

సోవియట్ విమాన హైజాకర్ లొంగుబాటు

స్టాక్‌హోమ్, జూలై 1:

159 మంది ప్రయాణీకులతో వెళ్తున్న సోవియట్ విమానాన్ని దారి మళ్లించి యిక్కడదింపిన ఒకే ఒక హైజాకర్ లొంగిపోవడానికి అంగీకరించాడని పోలీసులు చెప్పారు.

తనను స్వీడిష్ పోలీసులకు అప్పగించమని హైజాకర్ కోరారు. అతని వయస్సు 19 ఏళ్లు.

జూన్ 9 నుండి యింతవరకు స్కాండినేవియాకు వెళ్లే సోవియట్ విమానాలను దారిమళ్లించడం యిది నాల్గవసారి.

ఆరు నెలల్లోనే చెన్నారెడ్డి అసలురంగు వెల్లడి

హైదరాబాద్, జూలై 1:

చెన్నారెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరునెలలు గడవకముందే ప్రజాస్వామిక ముసుగు దించేసుకుని ప్రజలమీద అణచివేత చర్యలు ప్రారంభించిందని సి.పి.ఐ. (ఎం.ఎల్.) జంటనగరాల కార్యదర్శి శ్రీ వి. ప్రభాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. చెన్నారెడ్డి పోలీసులకు విస్తృతమైన అధికారాలు కట్టబెట్టి ఎన్‌కౌంటర్లకు శ్రీకారం చుట్టాడని ఆయన విమర్శించారు. చట్టాలకు అతీతంగా ప్రజల్ని

తెలంగాణా బంద్ సందర్భంగా నగరంలోని అనేక పోస్టళ్లమీద టాస్క్‌ఫోర్స్ దళాలు దాడులు జరిపి, విద్యార్థుల్ని ఎత్తుకుపోయి, చిత్రహింసలకు గురిచేస్తున్నారని శ్రీ ప్రభాకర్ తెలిపారు.

జంటనగరాల్లో విప్లవోద్యమంలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరుల స్మారకార్థం తాము బొల్లారం బజార్‌లో నిర్మిస్తున్న స్తూపంపై సిఆర్‌పిఎఫ్ క్యాంపు పెట్టి స్తూపం నిర్మాణాన్ని ఆపుదల చేయించారని ఆయన విమర్శించారు. స్తూపాన్ని పట్టుకుని చంపివేసే, శవాల్ని మాయం చేసే టాస్క్‌ఫోర్స్ దళాల్ని రంగంలోకి దించాడని శ్రీ ప్రభాకర్ పేర్కొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దళాలు పోస్టళ్ళమీద, బస్తీలమీద దాడులు చేస్తూ విద్యార్థి యువజనుల్ని ఎత్తుకుపోతున్నారని శ్రీ ప్రభాకర్ తెలిపారు. జూన్ 20 తెలంగాణా బంద్ సందర్భంగా పోస్టర్లు అంటిస్తున్న రాడికల్ విద్యార్థులు రాజు, అంజయ్య, ఐలయ్యలను పట్టపగలు అరెస్టుచేసి ఇంటరాగేషన్ పేరిట తీవ్ర చిత్రహింసలకు గురిచేసి వివరకు టాడా చట్టం క్రింద జైల్లో నిర్బంధించారని శ్రీ ప్రసాద్ తెలిపారు. విజయ ఎలక్ట్రికల్ కంపెనీ కార్మికులు సోమయ్య, శేఖర్‌రెడ్డిలను పోలీసుస్టేషన్‌కు పిలిపించి అక్రమంగా అరెస్టుచేసి టాడా చట్టం క్రింద నిర్బంధించారని కూడా శ్రీ ప్రభాకర్ నిశితంగా విమర్శించారు.

నికి ఇటుకలు సప్లయి చేసిన కౌన్సిలర్‌ని అరెస్టు చేసారని, ఇటుకల లారీని తీసుకుపోయి స్టేషన్‌ముందు పెట్టుకున్నారని శ్రీ ప్రసాద్ తెలిపారు.

ప్రజాస్వామ్యంగా పనిచేస్తూ విస్తరింపచేసుకుంటున్న తమ ఉద్యమాన్ని చూసి బెంబేలెత్తిన చెన్నారెడ్డి ప్రభుత్వం అప్రకటితంగా ప్రజాసంఘాల కార్యకలాపాలను నిషేధిస్తున్నదని శ్రీ ప్రభాకర్ పేర్కొన్నారు.

చెన్నారెడ్డి ప్రభుత్వం, పోలీసులు ప్రజలమీద చేస్తున్న దాడులను, హింసను ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని, జరగబోయే పరిణామాలకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని శ్రీ ప్రభాకర్ హెచ్చరించారు.

పీపుల్స్‌వార్ ధ్వజం

"విప్లవవాదులారా! ఏకంకండి!"

(1వ పేజీ తరువాయి)

ఎప్పుడు ప్రయత్నిస్తాయని అటువంటి కుట్రపూరిత ప్రయత్నమే చెన్నారెడ్డి ప్రభుత్వం కూడా చేసిందని, చెన్నారెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హత్యాకాండ తీవ్రం కావడం దీనినే సూచిస్తుందని ఆయన తెలిపారు.

శ్రీ చెన్నారెడ్డి కల్పించిన "ప్రజాస్వామ్యం" పోరాడి సాధించుకున్నామని కొందరు వాదిస్తుంటే ప్రజలమీద ప్రేమతో ప్రజాస్వామ్యాన్ని చెన్నారెడ్డి ప్రసాదించాడని మరికొందరు ప్రచారం చేస్తున్నారని ఆయన చెప్పారు.

కానీ వాస్తవంగా శ్రీ చెన్నారెడ్డి కొన్ని సడలింపులు ప్రకటించడం తన ప్రభుత్వాన్ని కొంతకాలంపాటు సజావుగా నడుపుకోవటానికేనని ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వం శాంతిభద్రతల పేరుతో తన మీద కత్తికట్టకుండా చేయడానికి పార్టీలో ముఠా వైరుధ్యాలనుండి కొంత ఉపశమనం పొందటానికి శ్రీ ఎన్టీఆర్ పై వచ్చిన ప్రజావ్యతిరేకత తనమీద రాకుండా ఉండడానికి మాత్రమే శ్రీ చెన్నారెడ్డి కొన్ని చర్యలు తీసుకున్నారని, ఇది ప్రజాస్వామ్యమని భావించటం అవివేకమే అవుతుందని ఆయన చెప్పారు.

ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న భూస్వాములు, ఏజంట్లు కొందరు విప్లవోద్యమంలో విషం కలిపారని ఆ విధంగా ఈ మర్డరులు తీవ్రమయ్యాయని, ఇది కూడా చెన్నా వ్యూహంలో భాగమేనని ఆయన చెప్పారు.

సర్కారుకు, భూస్వాములకు సహకరించే ఈ మర్డరులను నివారించాల్సిన బాధ్యత అందరిమీద ఉన్నదని, ముఖ్యంగా పీపుల్స్‌వార్ దీని గురించి చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ మర్డరులు సమసిపోయి స్నేహపేరిత, సుహృద్భావ వాతావరణం నిర్మడడానికి రెండుపార్టీలతో కలిసి 'డాయిట్ కమిటీ'నొకదానిని ఏర్పాటుచేయాలని, పరస్పర విమర్శను మానుకోవాలని ఆయన కోరారు.

ఇప్పటివరకు జరిగిన ఘటనలపైన ఈ కమిటీ విచారణ జరపాలి, ఈ కమిటీలో కొందరు ప్రజాతంత్రవాదులను కూడా చేర్చుకోవాలని ఎవరిపక్షాన తప్పులు తేలినా బహిరంగంగా ఒప్పుకోవటానికి సిద్ధం కావాలని ఆయన కోరారు. విచారణలో దోషులుగా బయటపడిన ప్రజాశత్రువులను వదిలించుకోవటానికి సిద్ధంకావాలని ఆయన చెప్పారు. మావైపున కూడా కొన్ని తప్పులు జరిగాయని, వాటిని పరిశీలిస్తున్నామని త్వరలోనే బహిరంగ ప్రకటన కూడా చేస్తామని ఆయన పేర్కొన్నారు. బయట నుండి ఏ విమర్శలైనావస్తే వాటిని పరిగణనలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేసమయంలో పీపుల్స్‌వార్ కూడా భూస్వాములతో తమ సఖ్యత గురించి ఆత్మవిమర్శ చేసుకోవాలని, గ్రామాలలో భూస్వాములు, గూండాలదళాలు నిర్మాణమవుతున్నాయని, ఇలాగే ఈ పద్ధతి కొనసాగితే వీపార్‌లోలాగా భూమి సేన '(భూస్వాముల సైన్యం)' ఏర్పాటు కాగలదని ఆయన హెచ్చరించారు. భూస్వాములు, ప్రభుత్వం భావిస్తున్నట్టు తుపాకీయే సర్వస్వమని పీపుల్స్‌వార్ భావించటం సరికాదని, తుపాకీ, రాజకీయాలను అణమాయిషీ చేయకూడదని, ప్రజా ఉద్యమాలు, విప్లవరాజకీయాలు, తుపాకీని అదుపుచేయాలని ఇదే ప్రజాసంఘాలుడల సరియైన అవగాహన అవుతుందని ఆయన వివరించారు.

ఇటువంటి కొన్ని తప్పులను పీపుల్స్ కొనసాగిస్తున్నదని రాజకీయంగా ఊగిసలాటవైఖరిని అవలంభిస్తున్నదని, 1984లో "సెటిబూర్జువా ప్రజాస్వామ్యవాదియని" కీర్తించిన ఎన్టీఆర్‌ను, 1987కు వచ్చేసరికి నియంతగా పేర్కొన్నదని ఆయన చెప్పారు.

1989 చివరిలో అధికారంలోకి వచ్చిన శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోగానే శ్రీ చెన్నారెడ్డి చర్యలు ఆశాకిరణమని "ప్రజాస్వామ్యం" అని పొగిడిన పీపుల్స్‌వార్, మదనపల్లి ఎన్‌కౌంటర్ జరగగానే పోరాటం ప్రారంభమైందని పేర్కొనడం రాజకీయ గందరగోళాన్ని సూచించటం అని ఆయన ప్రశ్నించారు. రాజకీయంగా, సిద్ధాంతపరంగా ఎత్తుగడలరీత్యా కొన్ని విభేదాలున్నప్పటికీ భౌతికదాడులు జరగకూడదని భావిస్తున్నామని క్రమంలో మౌలికాంశాలపై అంగీకారమున్నందున పీపుల్స్‌వార్ పనిచేస్తే కూడా తాము ఐక్యసంఘటనకు ఆహ్వానిస్తున్నామని ఆయన విధంగా అంతిమంగా ఒకే వేదికగా నిర్మాణమవటానికి దోహదపడుతుందని చెప్పారు.

ఒకవైపు దోపిడీ, నిర్బంధాలను ప్రయోగిస్తూ, రెండోవైపున్న వర్గాలపై ప్రభుత్వద్వంద్వ వైఖరిని బహిర్గతపరచడానికి రాజకీయ పోరాటం జరపాలి. ఈ విప్లవసంస్థలన్నీ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

అధికారంలోలేని ప్రతిపక్షాలు ప్రజాఉద్యమాల పేరిట ఆందోళనలు చేపట్టి, ప్రజలను ప్రత్యక్షంగా పట్టిస్తున్నవారి కుట్రలను ఎండగట్టి ఉద్యమాన్ని నిర్మించకపోతే విప్లవసంస్థలు ప్రజలకు దూరమవుతాయని ఆయన హెచ్చరించారు.

రాజకీయ, ఆర్థిక డిమాండ్లపై, నిర్బంధానికి వ్యతిరేకంగా విప్లవ ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు.

ఉభయజర్మనీలకు ఇక ఒకే ఆర్థికవ్యవస్థ

తూర్పుబెర్లిన్, జూలై 1:

తూర్పు, పశ్చిమజర్మనీల ఆర్థికవ్యవస్థలు విలీనంకావడంతో ఐక్యజర్మనీ అవతరణలో ఒక మెట్టం పూర్తయింది.

శనివారం అర్ధరాత్రినుండి రెండు దేశాలు ఒకే ఆర్థికవ్యవస్థలో ప్రవేశించాయి. తూర్పుజర్మనీ స్వేచ్ఛా వాణిజ్యపథంలో అడుగుపెట్టింది.

దాదాపు 10 వేల మంది తూర్పు జర్మన్లు పశ్చిమజర్మనీ కరెన్సీకోసం బారులు తీరారు. బాణసంచా పేల్చి, మాజీకమ్యూనిస్టు కరెన్సీని గాలిలోకి విసిరికొట్టారు. ఇప్పుడు పశ్చిమజర్మనీ 'మార్క్' రెండు దేశాల అధికార కరెన్సీగా అమలులోకి వచ్చింది.

[illegible] వైపున [illegible] ఎత్తివేసి కమ్యూనిస్టుపాలన పతనానికి ప్రదర్శనలకు రంగస్థలమైన బ్రాండెన్‌బర్గ్ ప్లాజాలో అర్ధరాత్రి [illegible] బ్యాంకు తగ్గర అధికారి [illegible] 10 వేల మంది ప్రజలు అర్ధరాత్రి 12 గంటలు కొట్టి [illegible] బ్యాంకు తలుపులు తెరు[illegible] హర్షధ్వానాలు చెలరేగాయి.

[illegible]యాస్ వైల్డ్ బర్గ్ అనే 16 ఏళ్ల [illegible]డు తూర్పుజర్మనీ కరెన్సీనోట్లను [illegible] విసిరికొడుతూ "మరో రెండు [illegible]లలో ఇవి పనికిరానివై పోతాయి. [illegible] ఇప్పుడూ పనికిరానివే" అని [illegible]నించాడు.

[illegible]లావుండగా తూర్పుజర్మనీ సైనిక[illegible]ని సమానికి తగ్గించాలని ఐక్యజర్మనీ [illegible] నాలుగు లక్షల సైనికులకు [illegible]చరాదని పశ్చిమజర్మనీ రక్షణమంత్రిత్వశాఖ అభిప్రాయపడుతోంది.

తూర్పుజర్మనీకి ప్రస్తుతంవున్న లక్ష మంది సైనికులను 50 వేలకు తగ్గించాలని, వారిని ఐక్యజర్మనీ సైన్యంలో విలీనం చేయాలని పశ్చిమజర్మనీ రక్షణ మంత్రిత్వశాఖ అభిప్రాయపడినట్లు పశ్చిమజర్మనీలోని ప్రముఖవార్తాపత్రిక డెర్ స్పీగెల్ తెలిపింది. అలాగే తూర్పుజర్మనీ ట్యాంకులను, విమానాలనుకూడా పరిరక్షించుకోవాలని అధికారవర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ విషయం తమకేమీ తెలియదని పశ్చిమజర్మనీ రక్షణ మంత్రిత్వశాఖ అధికారప్రతినిధి అన్నారు. (కం)

ఫుట్‌బాల్‌లో 'శిక్షణ'కు బెంగాల్ బృందపయనం

కలకత్తా, జూలై 1:

ఇటలీలో జరుగుతున్న ప్రపంచకప్ ఫుట్‌బాల్ పోటీల నుండి విలువైన మెలకువలు, కీలకమైన పోటీల నిర్వహణ వంటి అనేక విషయాలపై ఒక అభిప్రాయం, అనుభవము కలుగుతాయనే ఉద్దేశ్యంతో భారతదేశం నుండి పశ్చిమబెంగాల్ తరపున పదహారుమంది సభ్యులుగల ఒక అధికారబృందం ఇటలీ బయలుదేరివెళ్ళింది. శనివారం నుండి జరిగే క్వార్టర్‌ఫైనల్ పోటీలనుండి ఈ బృందం అన్ని పోటీలను తిలకిస్తుంది.

16మంది సభ్యులుగల ఈ బృందంలో ప్రఖ్యాత మాజీ ఫుటబాల్ ఆటగాళ్లు, కోచ్‌లు, పశ్చిమబెంగాల్ అధికారులు, ఒక పశ్చిమబెంగాల్ శాసనసభ్యుడు కూడా వున్నారు.

ఫుట్‌బాల్ ఆటలో కొంగ్రొత్త మెలకువలు, వేగం, రకరకాలుగా వ్యూహరచన చేయడం వంటి అనేక విషయాలపై ఈ బృందం ఒక అవగాహన ఏర్పరుచుకుంటే భారతదేశంలో కూడా వాటిని అమలు పరచవచ్చునని, అలాంటి శిక్షణ మన ఆటగాళ్ళు కూడా పొందే అవకాశం వుంటుందని, అందువల్ల భారత బృందం ఇటలీ పయనమైందని ఒక అధికారి పేర్కొన్నారు.

కాగా పెద్ద పెద్ద పోటీలు నిర్వహించే సమయంలో ఏర్పాట్లు ఎలా వుండాలి? సెక్యూరిటీ, లా వంటి అంశాలపై కూడా వీరికి అవగాహన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ బృందంలో శైలన్ మన్నా, పి.కె. బెనర్జీ, మని గోస్వామి, అరుణ్ ఘోష్, అమల్‌దత్తా, శ్యామ్‌థాపా, పరిమళడే, అశోక్‌లాల్ బెనర్జీ, కాంస్టన్‌దత్తా, ఎ. లతీఫ్, ఎ. సత్తార్, అమల్ చౌదరి, అశోక్‌నాగ్, హైదర్ అజీజ్ సాఫి (డి.ఐ.జి.) ఎస్.కె. మగన్ (స్పెషల్ సెక్రటరీ), నట్‌బర్‌బాగ్డి (ఎం.ఎల్.ఎ.)లు సభ్యులుగా వున్నారు.

వింబుల్డన్ పోటీలకు అంతరాయం

వింబుల్డన్, జూలై 1:

వెలుతురు సరిగా లేని కారణంగా శనివారంనాడు జరిగిన కొన్ని వింబుల్డన్ మ్యాచ్‌లను ఆటమధ్యలో అర్ధాంతరంగా నిలిపివేశారు. ప్రపంచ నెంబర్‌వన్ ఇవాన్ లెండిల్ (చెకోస్లావేకియా), బ్రియాన్ షెల్టన్ (అమెరికా)ల మధ్య జరిగిన మూడవరౌండ్ పురుషుల సింగిల్స్ మ్యాచ్ రెండు సెట్లు ముగిసిన తరువాత నిలిపివేయబడింది. మొదటిసెట్‌ను 7-6 (7-2) స్కోరుతో ఇవాన్ లెండిల్ గెలుచుకోగా, రెండవసెట్‌ను బ్రియాన్ 7-6 (7-4) స్కోరుతో గెలుచుకొన్నాడు.

వెలుతురులేని కారణంగా రెండవ రౌండ్ పురుషుల డబుల్స్ మ్యాచ్. మూడవరౌండ్ పురుషుల డబుల్స్ మ్యాచ్, మొదటి రౌండ్ మిక్సెడ్ డబుల్స్ మ్యాచ్‌లు కూడా నిలిచిపోయాయి.

ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన సెక్యూరిటీ నిబంధనల వలన, వాతావరణం సవ్యంగా లేనందున ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. గత సంవత్సరం వింబుల్డన్ పోటీలలో ఆరవ రోజున పోటీలను తిలకించడానికి 32, 387 మంది రాగా ఈ సంవత్సరం ప్రేక్షకుల సంఖ్య 28,077కు తగ్గిపోయింది.

మహిళల సింగిల్స్ పోటీలో రెండవ సీడ్ క్రీడాకారిణి మార్టినా నవ్రతిలోవా వరుస సెట్లలో 6-1, 6-1 స్కోరుతో కెరిన్‌ను ఓడించింది. నాల్గవసీడ్ క్రీడాకారిణి గేబ్రియేలా సబటిని 6-4, 6-2 స్కోరుతో కేథరిన్ తన్వియర్‌ను ఓడించింది.

మహిళల సింగిల్స్ పోటీలలో కేథరిన్ నామలీనా, నటీలియాజ్వరేవా, జుడిత్ వెయిస్నర్‌లు కూడా తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు.

పురుషుల సింగిల్స్ పోటీలలో స్టెఫాన్ ఎడ్బర్గ్ 5 సెట్లలో అమోస్ మాన్స్ డ్రాప్‌ను ఓడించాడు. మైకేల్ చాంగ్ మొదటి రెండు సెట్లను పోగొట్టుకొన్నా చివరి మూడు సెట్లలో విజయం సాధించి, మార్క్కొ క్రాట్జ్‌మన్‌ను ఓడించాడు.

బాంబు భయంతో సెంటర్‌కోర్టు ఖాళీ

వింబుల్డన్ టెన్నిస్ పోటీలకు ముఖ్య కేంద్రమైన సెంటర్‌కోర్టులో డబుల్స్ మ్యాచ్ జరుగుతుండగా అనుమానాస్పదమైన వస్తువులలో కనిపించిన పార్సెల్‌లో బాంబు వుందన్న అనుమానంతో పోలీసులు ఆటను మధ్యలో నిలిపివేసి, వేలాది ప్రేక్షకులను స్టేడియం బయటకు పంపించారు. ఆ పార్సెల్‌ను పరిశీలించగా అందులో సూట్‌కేసు కనిపించింది గాని బాంబులేదు. ఆట నిలిపివేసిన 25 నిముషాల తరువాత ఆట కొనసాగించడానికి గ్రీన్‌సిగ్నల్ లభించినా, వెలుతురులేని కారణంగా మ్యాచ్‌ను సస్పెండ్ చేశారు.

అక్షరాస్యత పెంపునకు సరళమైనభాషే సరి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 1:

భాషలో సరళత, తేటతనం ఉంటే నిరక్షరాస్యులు, తక్కువ సమయంలో అక్షరాస్యులుగా మారే అవకాశం ఉందని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు.

భాష సరళంగా లేనప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు భాషపై ఆసక్తి చూపరని, అక్షరాస్యత తక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు వారికి అర్థమయ్యేవిధంగా వ్యావహారిక భాష పద్ధతుల్లో అక్షరజ్ఞానం అందించాలని ఆయన కోరారు. ఆయన ఆదివారం నాడిక్కడ భారతజ్ఞాన విజ్ఞానసమితి ఆధ్వర్యంలో ప్రారంభం అయిన అక్షరాస్యత రాష్ట్రస్థాయి రచయితల వర్క్‌షాపుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో అక్షరజ్ఞానం లేకపోయిన వారు మాట్లాడే వ్యవహారిక భాషలో కూడా సంస్కృత పదప్రయోగం ఉందని అంటూ "ఆస్మరం, ఆకాశం, భూమి" మొదలైన పదాలను ప్రస్తావించారు. తెలియని విషయాన్ని తెల్పినట్లుగా చెప్పడం ద్వారా తొందరగా అక్షరాభ్యాసంపై ఆసక్తి పెంపొందుతుందని ఆయన అన్నారు.

వర్క్‌షాపుకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఇ.పి.ఆర్. విఠల్ మాట్లాడుతూ ఏప్రాంతంలోనైతే పూరాలిజం ఎక్కువగా ఉంటుందో అక్కడ అక్షరాస్యత శాతం తక్కువగా ఉంటుందని అన్నారు. కొంత మంది చదువుకుంటేచాలు మరి కొంతమందికి ఇబ్బందికల్గుతుందనే భావనతో అక్షరాస్యత శాతం తగ్గడానికి కారణభూతమైందని శ్రీ విఠల్ అభిప్రాయపడ్డారు.

అక్షరాస్యతలో భారతదేశం వెనుకబడిఉందని మన రాష్ట్రం ఇలా వెనుకబడి ఉందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటకాలంలో సహకార, గ్రంథాలయ ఉద్యమాలు సాగినట్లుగా, అక్షరాస్యత ఉద్యమం కూడా అవసరమైందని శ్రీ విఠల్ అన్నారు.

వర్క్‌షాపులో భారతజ్ఞాన, విజ్ఞాన సమితి కన్వీనర్ శ్రీ శాంతారావు మాట్లాడుతూ అక్షరాస్యత పెంపొందించడానికి సమితి చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 15 వరకు భద్రాచలంలో సెంట్రల్ వర్క్‌షాపు నిర్వహిస్తామని 15 నుండి 30 వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్నిజిల్లా కేంద్రాలలో జిల్లాస్థాయి వర్క్‌షాపులు నిర్వహిస్తామని తెలిపారు.

నవంబర్ ఒకటోతేదీ నుండి 14 వరకు గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్ళి అక్షరాస్యతను పెంపొందించే కార్యక్రమం రూపొందించినట్లు ఆయన వివరించారు.

గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్ళి వివిధ కళారూపాలు, విధినాటికలు, పాటలు, నృత్యనాటికలు ప్రదర్శించి అక్షరాస్యతపైపు ప్రజల దృష్టి మళ్ళించడానికి ఒక సమగ్రమైన పథకం రూపొందించినట్లు శ్రీ శాంతారావు తెలిపారు. ప్రతి జిల్లా నుండి 14 వందల మంది గ్రామీణులకు అక్షరాభ్యాసం చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్క్‌షాపును రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ ఎస్.కె. భండార్కర్ ప్రారంభించారు. వర్క్‌షాపులో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన రచయితలు పాల్గొన్నారు.

గండంగడిచినఅర్జెంటీనా

ఫ్లోరెన్స్(ఇటలీ), జూలై 1:

ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం నుండి అదృష్టం పరంపరగా క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకొన్న ప్రపంచ చాంపియన్ అర్జెంటీనా జట్టు, క్వార్టర్ ఫైనల్స్‌లో పెనాల్టీ షూట్ అవుట్‌గోల్‌తో యుగోస్లావియా జట్టును ఓడించి సెమీఫైనల్‌కు చేరుకొంది. రెగ్యులర్ ఆట సమయంలోను, ఎక్స్‌ట్రా 90 నిముషాలలోను కూడా ఉభయ జట్లు గోల్ చేయలేకపోవడంతో పెనాల్టి గోల్‌లు చేయవలసివచ్చింది.

వరుసగా రెండు పెనాల్టీ గోల్‌లు సాధించిన అర్జెంటీనా జట్టు, మారడోనా మూడవ పెనాల్టీ గోల్‌ను సాధించలేకపోవడంతో 2-1 ఆధిక్యతను సంపాదించింది. తరువాత గోల్‌ను యుగోస్లావియా సాధించడంతో 2-2తో స్కోరు సమానమైంది. ఆ తరువాత మరో గోల్ సాధించిన అర్జెంటీనా జట్టు 3-2 గోలుల తేడాతో యుగోస్లావియాను ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకొన్నది.

రిటైర్డ్ ఇండస్ట్రీస్ ఆఫీసర్లసంఘం

హైదరాబాద్, జూలై 1:

ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఇండస్ట్రీస్ ఆఫీసర్లసంఘం హైదరాబాద్ కార్యవర్గం:-

అధ్యక్షుడు: కె.సి.ఆస్థాన, ఉపాధ్యక్షుడు: ఎన్.ఎ. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి: దత్తాత్రేయులు, కార్యదర్శి: టి.మనోహర్‌సింగ్, కోశాధికారి: ఎం.రాధాకృష్ణమూర్తి.

సెమీఫైనల్స్‌లో అర్జెంటీనా-ఇటలీ ఢీ

శనివారం జరిగిన రెండవ క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్‌లో ఇటలీ జట్టు 1-0 గోలుల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకొన్నది. ఇటలీ జట్టుకు లభించిన ఏకైక గోల్‌ను స్కాట్లాండ్ షెల్లాసి సాధించాడు.

అర్జెంటీనా- ఇటలీ జట్ల మధ్య సెమీఫైనల్స్ పోటీ మంగళవారంనాడు నేపుల్స్‌లో జరుగుతుంది.

నీటికొళాయి ప్రారంభం

ఆదోని, జూన్ 30:

ఆదోని మునిసిపాలిటీ 9వ వార్డులో ఎం.ఎల్.ఎ. శ్రీ రాయపాటి రామయ్య వర్లక్ కొళాయికి ప్రారంభోత్సవం చేశారు. నీటి ఎద్దడి నివారణకుగాను ఈ కొళాయి ఏర్పాటుచేయడం జరిగింది. మునిసిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీ ఐ. దేవరాజ్, మునిసిపల్ అధికారులు శ్రీ మద్దులేటి, శ

సినిమా సినిమా సినిమా

సుమన్ చిత్రాల జోరు !

సూపర్ హీరో సుమన్ నటించి, దర్శకరత్న దాసరి దర్శకత్వం వహిస్తున్న సంచలన చిత్రం "రాముడు కాదు రాక్షసుడు" విడుదలకు సిద్ధంగా ఉంది. ఎంతో ఉన్నత ప్రమాణాలతో భారీయెత్తున నిర్మించిన ఈ కుటుంబ గాథ సంచలన చిత్రంలోని పాటలు - ఇప్పటికే ఎంతో పాప్యులర్ అయ్యాయి. రాజ్ కోటి సంగీతం సూపర్బ్! ఆర్. రామారావు దర్శకత్వం వహిస్తున్న "బార్డర్", విజయన్ మాస్టర్ కొత్త చిత్రం - నిర్విరామంగా షూటింగ్స్ జరుపుకుంటున్నాయి. డి.వి.ఎస్. ప్రొడక్షన్స్ వారి "దోషి"ని హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు.

వైరైటీ హీరో వెంకటేష్ చిత్రాలు!

ఆల్‌రౌండర్ వెంకటేష్ నేటి యువతరం క్రేజీ హీరో! ఈ అందాల నటుని అపురూప చిత్రం "బొబ్బిలి రాజా!" యూనిక్ భారత్ పేరు ప్రఖ్యాతులార్జించిన డి. రామానాయుడు నిర్మిస్తున్న అత్యంత భారీ చిత్రం బొబ్బిలి రాజా కాగా ఈ చిత్రానికి దర్శకుడు వి. గోపాల్. శివ సాయి రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వంలో త్వరలో సెట్స్ మీదకు వెళ్లబోతున్న మరో వైరైటీ చిత్రంలో అందాల నటుడు వెంకటేష్ హీరో అయితే - ఆలిండియా అందాల నటి శ్రీదేవి హీరోయిన్. -సాధన

సినిమా సినిమా సినిమా

సినిమా ముచ్చట్లు



శ్రీదుర్గా ... ఫిల్మ్స్ ... చిత్రం ... శ్రీదేవితో తీశారు. ఆత్మ ... కార్యక్షేత్రంలో చిరంజీవి ఏక్సైజ్ ... డు. ఈ చిత్రం తొలిషెడ్యూల్ షూటింగ్ జూలై 5 వరకు జరుగుతుంది.

డైలాగ్స్-సత్యానంద్, కెమెరా-గోపాలరెడ్డి, కళ-జీజజన్‌దాస్, నిర్మాతలు-కె.ఎల్.నారాయణ, వైలక్ష్మణచౌదరి, సమర్పణ-ఎస్.గోపాలరెడ్డి, కథ, దర్శకత్వం- రాంగోపాల్‌వర్మ. వెంకటేష్, శ్రీదేవి, పరేష్‌రావెల్, ఓ.కృష్ణారావు, హేమ తదితరులు.

శ్రీదేవితో ఇది తమ తొలి చిత్రంగా వెంకటేష్ చెప్పారు. చిత్ర సమర్పకుడు గోపాలరెడ్డి మాట్లాడుతూ ఇదొక థ్రిల్లర్ సబ్జక్టు, కామెడీతోపాటు యాక్షన్‌పార్ట్ కూడా వుంది అన్నారు. వెంకటేష్ చిల్లర దొంగగా, శ్రీదేవి ఒక ఉద్యోగినిగా నటిస్తున్నట్లు చెప్పారు.

ప్రేమ పావురాలు

హిందీలో 25 వారాలుగా హైదరాబాద్‌నవ 12 నగరాలలో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న రాజశ్రీ ప్రొడక్షన్సు సంగీత ప్రధాన ప్రేమకథా చిత్రం మైనేప్యార్‌కియా తెలుగులోకి 'ప్రేమపావురాలు'గా డబ్ చేయబడింది. 14 ప్రింట్లతో జూలై 6న ఆంధ్రలో విడుదలవుతుంది. చిత్రానికి దర్శకుడు సూరజ్ ఆర్.బరజాత్య.

250కె బస్సును సిటీసర్వీసుగా మార్చాలి

నేరేడ్‌మెట్, జూలై 1: సికింద్రాబాద్ నుండి ఇ.సి.ఐ.ఎల్, కుషాయిగూడా ప్రాంతాలకు వెళ్ళే నెం. 250 కె బస్సుని సబర్బన్ నుండి సిటీ సర్వీసుగా మార్చాలని కార్పొ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ బి. సుబ్బారావు ఆర్టీసి అధికారులను కోరారు. సిటీకి దాదాపు 15 కి.మీ పైగా ఉండే పాయత్‌నగర్ నుండి సికింద్రాబాద్‌కు వచ్చే నెం.290డి బస్సులను కూడా సిటీసర్వీసుగా త్రిప్పుతున్నారని తెలిపారు.

అటువంటిది ఇ.సి.ఐ.ఎల్.కునడిసే సికింద్రాబాద్‌కు వెందిన సిటీసర్వీసుగా ప్రకటించకుండా సబర్బన్‌గానే నడిపించటం ప్రజలకు ఇబ్బందిగా వుందని శ్రీసుబ్బారావు తెలియజేశారు. (కం)

టి.వి. 2-7-1990 సోమవారం

ఉ. 6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
7.00	ఉదయంప్రసారాలు
9.00	టెలిస్కూల్
మ. 12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
1.00	మధ్యాహ్నప్రసారాలు
సా. 5.30	సుమలత-కూచిపూడినృత్యం
6.00	కరెంట్ ఎఫైర్స్
6.15	కళావాహిని
6.30	వయోజనవిద్యా కార్యక్రమం
6.45	వనసాయదారుల కార్యక్రమం
7.00	అగమనం-సీరియల్
7.30	వార్తలు
7.45	ఇహలోకం-వారిక
	జాతీయకార్యక్రమాలు
8.40	సమాచార్
9.00	బసేరా-సీరియల్
9.30	ది న్యూస్
9.50	ఆజ్ కల్-హిందీలో కరెంట్ ఎఫైర్స్ కార్యక్రమం
10.20	వరల్డ్ కప్ ఫుట్‌బాల్ హైలైట్స్
11.50	స్వామివివేకానంద వర్ధంతిసందర్భంగా ప్రత్యేకకార్యక్రమం

అకాశవాణి 2-7-90 సోమవారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తిగీతం
6.10	భక్తిరంజని
6.30	మహనీయుల మహితోక్తులు
7.15	ఉదయతరంగిణి
7.30	వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్ విశేషాలు
11.40	ఉన్నతపాఠశాలకు తెలుగుకార్యక్రమాలు
మ. 2.10	ఉన్నతపాఠశాలకు ఇంగ్లీషుకార్యక్రమాలు
2.30	ప్రాథమికపాఠశాలకు తెలుగుకార్యక్రమాలు
రా. 8.00	జానపదగేయాలు
10.30	చిత్రసీమ
11.10	వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ. 6.30	వందేమాతరం, మంగళధ్వని
7.15	ఆం.ప్ర.సార్వత్రిక విశ్వవిద్యాలయంపాఠాలు
మ. 2.30	మరాఠీకార్యక్రమం
సా. 5.30	ఫీల్ తెలైదాన్ సే
రా. 8.05	తెలుగువీథి
9.30	రైతేసమాచారం, సమాచారంగ్-ఉర్దూ కార్యక్రమాలు

మహాభారత్ నటులతో దర్శకుడు రవిచోప్రా.

దూరదర్శన్ కీర్తిపతాక మహాభారత్

న్యూఢిల్లీ, జూలై 1: : ప్రస్తుతం దూరదర్శన్‌లో ప్రసారం అవుతూ దేశ వ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణ పొందిన 'మహాభారత్' సీరియల్ కారణంగా దూరదర్శన్ కార్యక్రమాలను వీక్షించే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా దూరదర్శన్ వాణిజ్య పరమైన ఆదాయాన్ని ఈ సీరియల్ గణనీయంగా పెంచింది. దేశ వ్యాప్తంలో 3వ వంతు మంది ఈ సీరియల్ తిలకిస్తున్నారని అంచనా. గత 90 సంవత్సరాల్లో దూరదర్శన్ వాణిజ్య ప్రకటనల రూపంలో రు. 50 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

ఈ సీరియల్ ప్రతిభాగాన్ని 19 కోట్ల మంది వయోజనులు,

రూపాగంగూలి(ద్రౌపది)

రమారమి 15 కోట్ల మంది పిల్లలు తిలకిస్తున్నారు. అందువల్ల సహజంగానే ఈ సీరియల్ ముందు ప్రసారమయ్యే వాణిజ్య ప్రకటనలకు కూడా గిరాకీ పెరిగిపోయింది. దూరదర్శన్ మొత్తం ఆదాయంలో నాల్గవవంతు ఈ సీరియల్ కారణంగా దూరదర్శన్‌కు లభిస్తోంది. వాణిజ్య ప్రకటనల రూపంలో దూరదర్శన్‌కు ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్న సీరియల్స్, ఇతర కార్యక్రమాల్లో ఇది మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఈ సీరియల్ వల్ల లభించినంత ఆదాయం ఇంతకు ముందెన్నడూ ఒక కార్యక్రమం వల్ల దూరదర్శన్‌కు లభించలేదు. సాధారణంగా ప్రేక్షకులు ఎంతగానో ఆసక్తిగా ఎదురు చూసే ఆదివారం సాయంత్రం సమయంలో ప్రసారం అయ్యే హిందీ చలనచిత్రాలు, చిత్రహార్ కార్యక్రమాలు కూడా దూరదర్శన్‌కు ఆదాయం ఆర్జించి పెట్టడంలో 'మహాభారత్' సీరియల్‌తో పోల్చి చూసుకుంటే దిగతుడుపుగానే ఉన్నాయి.

1988 అక్టోబర్ మాసంలో దూరదర్శన్‌లో ఈ సీరియల్ ప్రసారం ప్రారంభమైంది. ఈ సీరియల్‌ను తిలకిస్తున్న ప్రేక్షకులు గురించి దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిర్వహించిన సర్వేలో పై విషయాలు వెల్లడయ్యాయి. ఈ సీరియల్ ప్రతిభాగం ప్రసారానికి ముందు సుమారు 37 వాణిజ్య ప్రకటనలు బోలువేసుకొంటున్నాయి. ఒక్కొక్క ప్రకటన 10 నుండి 30 సెకండ్ల వ్యవధి కలిగి ఉంటోంది. 10 నుండి 12 నిమిషాలసేపు ఈ సీరియల్ ప్రసారానికి ముందు వాణిజ్య ప్రకటనలను ప్రసారం చేస్తున్నారు.

ఇందులో మూడువ వంతు వాణిజ్య ప్రకటనలు వాషింగ్, టాయిలెట్ ఉత్పత్తులకు సంబంధించినవే కావడం గమనార్హం. 3వ వంతు ప్రకటనలు పానీయాలు, ఆహారపదార్థాలకు సంబంధించినవిగా ఉంటున్నాయి. ఇక మిగిలిన 3వ వంతు మోటారు వాహనాలు, టి.వి.లపై ప్రకటనలు ఉంటున్నాయి.

ఈ సీరియల్ ప్రసారం ఆరంభ సమయంలో ఈ సీరియల్ ప్రతిభాగం వల్ల దూరదర్శన్‌కు రు. 30 లక్షల ఆదాయం లభించేది. అది 1990 మే మాసానికి రు. 80 లక్షలకు పెరిగింది. 1989 అక్టోబర్‌లో దాదాపు కోటి రూపాయల ఆదాయం దూరదర్శన్ గడించింది. ఒక కార్యక్రమం వల్ల దూరదర్శన్‌కు ఇంత ఆదాయం లభించడం ప్రపంచంలోనే అత్యధికం. ఈ సీరియల్‌కు ముందు ప్రసారమైన మరో పౌరాణిక సీరియల్ 'రామాయణ్' వల్ల ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఏర్పడినప్పుడు కూడా దూరదర్శన్‌కు ఇంత ఆదాయం లభించలేదు. దూరదర్శన్ ఆదాయం ఎప్పుడూ రు. 54 లక్షల స్థాయిని మించలేదు.

ఈ సీరియల్ ముగుస్తూ ఉండటంతో హిందీచలనచిత్రానికి వాణిజ్య ప్రకటనల గిరాకీ తిరిగి పూర్వస్థాయికి చేరుకుంటోంది. 'చిత్రహార్' ముందు ప్రసారమయ్యే వాణిజ్య ప్రకటనల సంఖ్య లభించే ఆదాయం ఎప్పుడూ నిలకడగానే ఉంది.

దేశ వ్యాప్తంగా 'మహాభారత్' సీరియల్ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ భాగాలను చూసిన ప్రేక్షకుల సంఖ్య గురించి గత ఏడాది

అర్జున్

న్నరగా ఆపరేషన్స్ రీసర్చ్ గ్రూప్ (ఓ.ఆర్. జి.) సర్వే చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో 30 వేల ఇళ్ళతో సహా దేశ వ్యాప్తంగా మొత్తం 86 వేలను సర్వే చేసారు. 100 కోట్ల మందికి పైగా వయోజనులు, 15 సంవత్సరాలకు తక్కువ వయస్సుగల 5 కోట్ల మంది ఈ సీరియల్ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ భాగాలనూ వీక్షించారని ఈ సర్వేలో వెల్లడైంది. దూరదర్శన్ ప్రేక్షకులలో అధికులకు దూరదర్శన్‌కు మరోపేరు మహాభారత్‌గా భాసిల్లింది.

గ్రామీణ ప్రాంతాల్లో 28.5 శాతం మంది వయోజనులు మాత్రమే ఈ సీరియల్‌ను చూస్తుండగా పట్టణ ప్రాంతాలలో సుమారు 75 శాతం మంది చూస్తున్నారని ఈ సర్వేలో వెల్లడైంది. పట్టణ ప్రాంతాలలోని 10 కోట్లమంది, గ్రామీణ ప్రాంతాల్లో 9 కోట్ల మంది వయోజనులు ఈ సీరియల్‌ను వీక్షిస్తున్నారని ఈ సర్వే వెల్లడించింది.

అమెరికాతో సహా ప్రపంచంలోని ఏ ఇతర దేశాలలో కూడా టి.వి.లో ప్రసారం అయ్యే సీరియల్స్‌ను ప్రేక్షకులు ఇంత పెద్ద సంఖ్యలో చూడటంలేదు. ప్రజలు సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అవరోధాలను కూడా అధిగమించి ఈ సీరియల్‌ను తిలకిస్తున్నారు. ప్రజలు తమ మధ్యగల భాషాభేధాలను కూడా మరచి ఈ సీరియల్‌ను చూడటంలో పోటీ పడుతున్నారు. ఉత్తర పశ్చిమ మండలాల్లో 40 శాతం మంది దక్షిణ, తూర్పు మండలాల్లో 30 శాతం మంది వయోజనులు ఈ సీరియల్‌ను చూస్తున్నారని సర్వేలో వెల్లడైంది.

వయోజనులలో 41.5 శాతం మంది పురుషులు, 39.1 శాతం మంది మహిళలు ఈ సీరియల్‌ను చూస్తున్నారట. 'మహాభారత్' సీరియల్ చూసే ప్రేక్షకులలో 31.4 శాతానికి పైగా ప్రేక్షకులు సీరియల్ అన్ని భాగాలను ఆసక్తితో చూస్తున్నారు. దేశంలో ఒక ఏడాదిలో సినిమాలకు వెళ్లే ప్రేక్షకుల సంఖ్య కంటే కూడా వారం వారం ఈ సీరియల్‌ను తిలకించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం.

దేశంలో పనిచేస్తున్న ప్రతి టి.వి. సెట్‌లోనూ సుమారు 10 మంది చొప్పున ఈ సీరియల్‌ను చూస్తున్నారని ఈ సంఖ్య విషయంలో గ్రామీణ, పట్టణ మధ్య ఎటువంటి వ్యత్యాసం ఉండటం లేదు. ఈ సీరియల్ తిలకిస్తున్న ప్రేక్షకులలో మూడింట రెండువంతుల మంది నెలసరి ఆదాయం రు. 1500లోపే ఉంటోంది. ఈ సీరియల్ చూసే వారిలో 3వ వంతు మంది నిరక్షరాస్యులు కాగా వయోజనులలో నాల్గవవంతు మంది నిరక్షరాస్యులు ఇందులో ఉన్నారట.

15-24 సంవత్సరాల మధ్యగల వారిలో సుమారు సగం మంది ఈ సీరియల్‌ను చూస్తుండటం, 45 లేదా అంతకంటే ఎక్కువ వయస్సుగల వారిలో మూడవవంతు మంది మాత్రమే ఈ సీరియల్ చూసే వారు కావడం ఆసక్తి కలిగించే మరో విశేషం.

ఉయాసుఫాలీదర్గా ఉర్సు ఉత్సవ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఖైరతాబాద్ శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి.

3 కోట్ల వ్యయంతో హాస్టళ్ళు

లోగడ తాను మంత్రిగా వున్నప్పుడు తన నియోజకవర్గంలో ఆరేడు సబ్ స్టేషన్లను అదనంగా నెలకొల్పామని, విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులను కూడా పెండింగ్‌లో ఉంచకుండా క్లియర్ చేయించామని ఆలేరు నుంచి ఇండిపెండెంట్‌గా ఎన్నికైన శ్రీ మోత్కుపల్లి నర్సింహులు చెప్పారు. నియోజకవర్గంలో 99 శాతం గ్రామాలలో వీధి దీపాలను వేసే కార్యక్రమం పూర్తయిందని అన్నారు.

మేజర్ గ్రామాలలో రక్షిత నీటి సరఫరా పథకాల పని 70 శాతం పూర్తయిందని, మరికొన్ని అమలులో వున్నారని వివరించారు.

అయితే విద్యుత్ సరఫరా విషయంలో రైతులు ప్రధానమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని, నిర్లక్ష్యంచిన గంటలలోకూడా సరఫరా జరగడంలేదని అన్నారు. ఇటీవల వర్షాలవల్ల వడగళ్లు పడి పంటలు దెబ్బతిన్నాయని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి ఎంత మొర పెట్టుకున్నా వినడంలేదని తెలిపారు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తమ నియోజకవర్గంలో కొత్త పథకాలేవీ ఇప్పటివరకు ప్రారంభంకాలేదని ఆయన అన్నారు. తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత ప్రధానమైన రహదారుల మరమ్మత్తుకు నిధులు తీసుకున్నట్లు చెప్పడంచారు. యాదగిరిగుట్ట నుంచి రాజాపేట మండలంవరకు రోడ్డును తారు రోడ్డుగా మార్చే పని జరుగుతున్నదని, చికటిమామిడి నుంచి తుర్కపల్లి మండలం వరకు ఈ పని పూర్తయిందని చెప్పారు. తుర్కపల్లినుంచి యాదగుట్టవరకు రోడ్డును అర్ అండ్ బి తీసుకున్నదని దానిని కూడా తారురోడ్డుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారని అన్నారు. ఇటీవల వర్షాలవల్ల జిల్లాలోని కుంటలు, రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, జిల్లా పరిషత్తుకు అధికనిధులు మంజూరు చేస్తే వీటిని మరమ్మత్తు చేసే అవకాశం వుందని చెప్పారు. తమ నియోజకవర్గంలో మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో హాస్టళ్లు నిర్మాణంలో ఉన్నాయని, వాటిలో కొన్ని పూర్తయ్యాయని తెలిపారు. మరో మూడున్నరకోట్ల రూపాయల వ్యయంతో వీటి సరఫరా పథకాలు చేపట్టారని,

ఇందులో 50 లక్షల రూపాయల పథకాలు క్రాంతి పథంలోనే పూర్తయ్యాయని, ఇంత మొత్తం పని ఈ పథకం క్రింద రాష్ట్రంలో మరెక్కడా జరగలేదని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రెండు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటయ్యాయని చెప్పారు. బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమానికి ఎక్కువ డిమాండ్ ఉందని, ప్రభుత్వం వానిని కుదించకుండా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

దొంగనోటా? మీరే చెప్పండి!

చార్మినార్, జూలై 1: నిజమైన వింతలకూ, విచిత్రాలకూ జనం ఆశ్చర్యపోతారు. అయితే ఇది వింతకాని వింత. పాతనగరంలో సిరోజ్ ఇబ్రహీం అనే వ్యాపారస్తుని దగ్గర ఒక నోటు వుంది. అది 10 రూపాయల నోటు.

08B 065655 నెంబరు గల ఆ పది రూపాయల నోటు మీద కరెన్సీ ప్రింటింగ్ ప్రెస్‌లో ఏ లోపం జరిగిందో సింహం బొమ్మనైపు ఎడమవైపుక్కన 'తెల్ల త్రికోణం'లా దర్శనమిస్తోంది. ఆ వ్యాపారస్తుడు ఆ నోటును ఓ కస్టమర్‌కి ఇచ్చాడు. కానీ ఆ కస్టమర్ సహజంగానే "చెల్లదు ఖాయ్" అని వెనక్కి ఇచ్చాడు. అలా ఆ పది రూపాయల నోటు ఎక్కడకు వెళ్ళినా తక్కువ వెనక్కిలా వచ్చేసింది. అలా కొన్ని నెలలు గడిచాక కూడా ఆ నోటు చెల్లకపోవడంతో సిరాజ్ బ్యాంక్‌కెళ్లి ఈ నోటు మార్చమంటే బ్యాంకువాళ్ళు రిజర్వ్ బ్యాంక్‌కెళ్ళమన్నారు. "ఒక చోట మాత్రమే చెల్లగా వుంది కానీ మిగతా నోటు చక్కగా... ఉంది కదా... ఎందుకయ్యా చెల్లదు... ఇదేం ఇతర దేశం నోటుకాదు, దొంగనోటూ కాదు" అంటే "ఏదైనా మా కనవసరం కదా" అని బ్యాంకువారు అనడంలో ఆ వ్యాపారి దగ్గర ఆ నోటు ఇప్పటికీ అలాగే వుంది. నోటులో ఉన్న చిన్న చిన్న తప్పుల్ని ఒప్పుకోక ప్రతి దానికీ రిజర్వు బ్యాంకుకి వినియోగదారుల్ని పంపి శ్రమ పెట్టడం ఎందుకని ఆ వ్యాపారస్తుడు బ్యాంకుల్ని ప్రశ్నిస్తున్నారు. నిజమేకదా! పదరు నోటును చూస్తే మీకూ అలాగే అనిపిస్తుంది కదూ!

పెట్రోలుమీద ఆంక్ష పౌరుడికిఇబ్బంది

వార్మినార్, జూలై 1: అర్ధరాత్రి ఓ తల్లి ప్రసవవేదన పడుతోంది. నొప్పులతో విలవిల్లాడిపోతోంది. ఆమెను ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్ళడానికి ఆటోకోసం ఆమె భర్త పడాపడిగా యాకత్‌పురా కాలనీ బాస్టాండ్‌కి వచ్చాడు. రెండే ఆటోలున్నాయి. విషయం చెప్పి ఆ ఆటోడ్రైవర్‌ను ప్రాధేయపడ్డాడు ఆ భర్త. 'పెట్రోలు లేదు, ఆటో నడపదు' మొదటి ఆటో డ్రైవర్ సమాధానం.

"పాతిక రూపాయలు కావాలి" రెండో ఆటో డ్రైవర్ నిరంకుశంగా అడిగాడు యాకత్‌పురా నుంచి ఉస్మానియాకు పాతికరూపాయలా?

కానీ పాతిక రూపాయలకైనా వస్తానన్న ఆ ఆటో లేనప్పుడు అలాంటి బతుకు జీవులేమవుతారు.

పాతనగర వాసులేస్తున్న ప్రశ్న ఇది. పేనిక్కారణం పెట్రోలుమీద ఆంక్షలు విధించిన కేంద్ర ప్రభుత్వం.

అవసరమయాలలో పెట్రోలు కొరత వల్ల అంబులెన్స్ లేకపోతే, ఆటోలు రాకపోతే ఏమౌతుంది వారి పరిస్థితి? రాష్ట్రంలో ... పీడించడం ... వచ్చే ... ఈ ... ఆంక్ష ... కనుక ... కోవాలని ప్రజలు కోరుతు...

మోటారుసైకిల్ ఢీ: వ్యక్తి మృతి

రామగుండం, జూలై 1: స్థానిక ఎన్.టి.పి.సిలోని ఎఫ్.సి.ఐ క్రాస్‌రోడ్డువద్ద గత మంగళవారం రాత్రి పది గంటలకు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. సుల్తానాబాదు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీ జె.సత్యనారాయణ (40) రోడ్డుపై పడిన వెళుతుండగా ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ ఢీకొనడంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు.

సభలు సమావేశాలు

ప్రెస్‌క్లబ్

హోటల్ మజ్దార్ సంస్థానం సాయింత్రం 4 గంటలకు బి.శ్రీ టి.ఎన్. రామారావు, శ్రీ దత్తగిరి, శ్రీ ఎం.కె. బోసు నాయకులు పాల్గొంటారు.



కథలు:- ★ వెలుగు నింపిన సంక్రాంతి, ★ న్యాయం మీరే చెప్పాలి (పెద్దకథ) ★ ఫాస్ట్ బ్రేక్, ★ తనదాకావస్తే, ★ సాధించకే అమ్మా!

సీరియల్స్ :- - నన్ను వెళ్ళి పోనీరా (కె. రామలక్ష్మి), - ప్రగతి పథంలో (ఆచంట ఉమాదేవి), - బల్లకట్టు (రావినూతల సువర్నాకన్నన్)

ప్రత్యేక వ్యాసాలు: ● ముడి పిన్నులతో గోడలకి అందాలు, ● తపాలా చార్జీలు పెంచడం సమంజసమా?, ● కవితకు సౌధం కట్టిన కవయిత్రి సౌధామిని, ● ఆడవాళ్లకు ఎనలేని అనర్థం ధూమపానం, ● పనితలు-వివిధ ప్రవృత్తులు!, ● చిన్న పిల్లలకు డైనింగ్ టేబుల్

తాజాసంచికవెలువడింది.

కలువపూలు

Printed and Published for Nageswararao Estates Ltd; by Vamaraju Chakrapani; at the AndhraPatrika Press, 1-2-365/5, Gagunmahal, Domalguda, Hyderabad-500029. Editor: C. V. Rajagopalarao (Hyderabad) Phones: Business: 68092; Editorial: 68037.